చెలిమి
గత వారంలో ముఖ్యమైన విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు,

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 73 పేజీలు: 12 వెల: 6.50

**అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లే: ఖర్గే** 9లో

**నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు: హసీనా**

**వక్ఫ్ పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం: హర్యానాలో ప్రధాని మోడీ** 2లో

**గీత దాటిన మిల్లర్లపై వేటు** 2లో

పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు** 2లో

## నేడే కేబినెట్ భేటీ

అమరావతి, ఎస్ఐపిబిపై కీలక నిర్ణయాలు

మంత్రుల పేషీ సిబ్బందిపై చర్చ 2లో

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం


దళిత పోరాట యోధుడు అంబేద్కర్

మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు

అమరావతిని పునర్నిర్మిస్తున్నాం

దళితుల అభ్యున్నతికి కట్టుబడిన టిడిపి

అంబేద్కర్ జయంతి సభలో సిఎం చంద్రబాబు



సోమవారం పొన్నెకల్లులో ప్రజావేదికపై అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను దళిత, బహుజన వర్గాలకు ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ ఆశయమని ఉద్ఘాటించారు. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అలానే అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని తెలిపారు. గత వైకాంగ్రెస్ పార్టీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారని అన్నారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు. గత ఎన్నికలో >>2






15-4pg2exHMNWJQE.qxd:15-4pg2exHMNWJQE.qxd 15/04/25 12:10 AM Page 1





సోమవారం పొన్నెకల్లులోని మెకానిక్ షాపులో వివరాలు అడుగుతున్న చంద్రబాబు

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

>> 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. గుంటూరు జిల్లా, తాడికొండ నియోజకవర్గం, పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సామాజి కవర్గానికి చెందిన నవీన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు. బంగారు కుటుం బంతో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు అనంతరం రాష్ట్ర వ్యా ప్తంగా రూ.102.07కోట్లతో నిర్మించతలపెట్టిన సాంఘిక సంక్షేమ వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం గత టీడీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి ఎంపికై విదేశాల్లో చదువుకుని స్థిరపడిన రత్నలత, అనిల్ అనే ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.తాడికొండ సమీపంలోని పొన్నె కల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజావేదికపై ఆయన అంబేద్కర్ జయంతి సభలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.బహిరంగసభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అం దరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు.2019-24మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు.మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు.చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వివరించారు. 1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్రం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు.

'నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారని సీఎం పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీవీరాంజనేయులు,ఎంఎల్ఏ యరపతినేని తదితరులు మాట్లాడారు.

### విదేశాల్లో ఉన్న విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు

టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. కొరివి రత్నలత, నెట్‌వర్క్ ఇంజినీర్, ఆస్ట్రేలియా మాట్లాడుతూ తనకు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా నాకు ఆర్థిక సాయం చేసి నేను ఇంతటి ఉన్నతస్థానంలో ఉండేలా సహకరించిన సీఎం చంద్రబాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం. 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని నా తండ్రి అప్లయ్ చేయమన్నారు. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. విదేశీ విద్యతో నా జీవితం మారిపోయింని ఆమె బావోద్వేగానికి గురయింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పై చదువులు చదివి ఇంజినీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి. అనిల్, ఇంజినీర్, కెనడా కు చెందిన యువకుడు మాట్లాడుతూ మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగుమీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు చంద్రబాబే కారణమని గర్వంగా చెబుతున్నా అన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు.



సోమవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్యపరిరక్షణ:మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సంస్కర్త విద్యావేత్త న్యాయవేత్త భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య,ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రాతిపదికన రూపొందించిన రాజ్యాంగం నేడు ప్రజాస్వా మం పరిఢవిల్లడానికి దోహదపడిరదని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో కలిసి సోమవారం తుమ్మ లపల్లి కళాక్షేత్రం వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతి గర్వించతగ్గ మహనీయుడు డా. బాబా సాహేబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ అభ్యక్షులు డా. జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళిత నాయుకులు జి. కిశోర్ కుమార్, యం. క్రాంతి కుమార్, ఎన్. బాలజీ, బి. దేవదాస్, సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌పేరుతో కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయం

**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 14:** కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. వక్ఫ్ పేరుతో భారత్‌లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది. కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లిం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లిం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లింలు,పస్మాండ ముస్లింలు, ముస్లిం మహిళలు, ముస్లిం వితంతు మహిళలు, ముస్లిం పిల్లలు వారి హక్కులను పొందుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం అని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్‌ధన్‌ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్ బ్రతికి న్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు అని మోదీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ పార్టీ దాన్ని బుజ్జగింపు రాజకీయాలకు వాడుకుందన్నారు. ఇటీవల కర్నాటకలోని కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ టెండర్ల కోసం మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించిందని విమర్శించారు. రాజ్యాంగంలో అలాంటి వెసలుబాట్లు లేకున్నా అక్కడి ప్రభుత్వం అలా చేసిందని విమర్శించారు. బుజ్జగింపు విధానాల వల్ల ముస్లిం వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో వక్ఫ్ చట్టాలను అమలు చేయలేదన్నారు. 2013లో, ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముస్లిం వర్గాన్ని ఆకట్టుకునేందుకు వక్ఫ్ చట్టాన్ని కాంగ్రెస్‌పార్టీ సవరణ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను పట్టించుకోలేదని, ఒకవేళ ఆ పార్టీ ఆ వర్గం గురించి ఆలోచించి ఉంటే, పార్టీ ప్రెసిడెంట్‌గా ముస్లింను నియమించేదని లేదంటే ముస్లిం అభ్యర్థులకే 50 శాతం టికెట్లు ఇచ్చేదన్నారు. ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేయలేదన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వక్ఫ భూముల్ని కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇవ్వలేదని, కానీ ఆ భూముల్ని ల్యాండ్ మాఫియా వాడుకుంటోందన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనలు భూముల్ని మాఫియాలు ఆక్రమిస్తున్నాయని, కానీ పాశ్మాండ ముస్లిం వర్గాలను ఎటువంటి లాభం చేయకుండా వదిలేసినట్లు చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా అక్రమాలకు చెక్ పెట్టనున్నట్లు చెప్పారు. గిరిజన భూముల్ని వక్ఫ్ బోర్డు తాకలేదని ప్రధాని పేర్కొన్నారు.



సోమవారం గొల్లపూడి యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# గీత దాటిన మిల్లర్లపై వేటు

## రైతుకు భరోసా కల్పించేలా చర్యలు

## పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు కష్టం, నష్టం కలిగితే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలమంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈపంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరిం చొద్దన్నారు. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాలవర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుం దనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈనేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు లకు అండగాఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు. పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఐపిఎస్ అధికారులకు పోస్టింగులు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇద్దరు ఐపిఎస్ అధికారులకు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్ర క్యాడర్‌కు చెందిన అంజని కుమార్ ఇప్పటికి కొద్ది నెలల కితమే తాను చేస్తున్న క్యాడర్ నుంచి రాష్ట్రానికి రిపోర్టు చేసారు.ఆయనను జైలు,నేర సర్వీసుల సరిచేయడం వంటి బాధ్యతలతో కూడిన పదవిలో పోస్టు చేసారు.ఇప్పటి వరకు ఈ పోస్టును అదనపు బాధ్యతలపై నిర్వహిస్తున్న కుమార్ విశ్వజిత్ ప్రభుత్వ అంతరంగికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు.ఐపిఎస్ అది కారిణి అభిలాష్ బిష్ట్ పిల్లల సంక్షేమశాఖ నుంచి రిలీవ్ అవుతారు,రహదారుల సంరక్షణ శాఖ చైర్మన్ బాధ్యతల స్వీకరిస్తారు.

## కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ: మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రూరల్ విజయవాడ ప్రాంతంలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం ప్రభుత్వ భావిస్తోంది,ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు.



సోమవారం పొన్నెకల్లులో బంగారు కుటుంబసభ్యులతో సిఎం చంద్రబాబు

# నేడే కేబినెట్ భేటీ

**విజయవాడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏప్రిల్ 15వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 15న జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రుల పేషీలపై నిఘాతో పాటు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఎస్ఐపీబీ ఆమోదాలు కూడా ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాజధాని అమరావతి పనులు వేగవంతం పలు కీలక నిర్ణ యాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది. అమరావతి అభివృద్ధి కోసం కీలక కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది అవినీతి ఆరోపణలపై క్యాబినెట్‌లో చర్చజరగనుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ నివేదిక అందినట్లు సమాచారం. ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికి కొందరు మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో ఈ అంశంపై సీరియస్ చర్చ జరిగే అవకాశం ఉంది. సిబ్బందిపై నిఘా ఉంచడం, అవి నీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం, వివిధ శాఖల పనితీరు వంటి అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రొగ్రెస్ వాటిని మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, వివిధ పథకాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయో జనాలను కాపాడేందుకు కొత్త విధానాలు లేదా చట్టాల రూపకల్పనపై కూడా చర్చ జరగవచ్చు. ఈ క్రమంలో వివిధ సంస్థలు, ప్రాజె క్టుల నుండి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను ఎస్ఐపీబీ సమీక్షిస్తుంది.

# కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొం టున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యా లయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు,తన పరిధిలో లేని అంశాల్లో తనను నిం దితుడిగా పేర్కొంటారంటూ ఆయన ఎదురు ప్రశ్నలు సంధిం చారు.అనుహ్యంగా విచారణకు హాజరకాలేే మద్యం కేసులో విచా రణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండు సార్లు సిట్ నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారుల బృందం హైద రాబాద్‌లోని కసిరెడ్డికి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తే స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చేఅవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎక్సైజ్ శాఖలోని పోలీసుల ప్రమేయంపైనా సిట్ విచారిస్తోంది.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన రాజ్ కసిరెడ్డి వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారు. అప్పట్లో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం షాపులకు ఖిజే బ్రాండ్ల మద్యంఖి సరఫరాలో ఈయన ఆదేశాలు కీలకంగా పనిచేశాయి. కమీషన్లు చెల్లించిన కంపెనీల నుంచి ప్రతి నెలా 60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి దాదాపు రూ.3000 కోట్ల వరకూ తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు రాజ్ కసిరెడ్డి చేర్చినట్లు సిట్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించడంతో పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేరున్న ఓ నాయకుడితో కలసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయమే ఏర్పాటు చేసి దందా నిర్వహించినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఏ మద్యం కంపెనీ నుంచి ఎంత సరుకు కొనుగోలు చేయాలో ఏ రోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో రాజ్ కసిరెడ్డే నిర్ణయించేవారని సమాచారం.



## నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు అంబేద్కర్

### మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తు న్నానని "ఎక్స్" వేదికగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయ మైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణ తంత్ర, లౌకిక రాజ్యాంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియా డారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేసుకు న్నారు. అసమానతలులేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపిం చారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభు త్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేద బడుగు వర్గాల అభ్యు న్నతికి, విద్యా వికాసానికి కృషి చేస్తామన్నారు.

## అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగు పడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరిం చుకున్నారు.. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 15-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.విదియ ఉ.10.55
విశాఖ రా.3.10
వర్జ్యం ఉ.7.37-9.13
దు.ఉ.8.22-9.12, 2) రా.11.24-12.14
శుభసమయం : ఉ.6.10-6.40
రాహుకాలం – మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అధిక శ్రమ పెరుగుతుంది.

**వృషభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. తీర్థయాత్రలు చేస్తారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలు పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతనపరిచయాలు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. అనుకోని ఖర్చులు పెరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దైవ దర్శనాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్యం కలిగిస్తుంది. ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-4Pg3exHMNWJQE.qxd:15-4Pg3exHMNWJQE.qxd 15/04/25 12:47 AM Page 1



# గోవుల సహజమరణాలకు రాజకీయాలకు ఆపాదించొద్దు !

-2024కి 179గోవులు మృత్యువాత - మూడునెలల్లో 43గోవులు మృతి

- ఎస్వీగోశాలలో గత ఐదేళ్లలో అంతా అవినీతే - టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన ప్రకటన



మీడియాతో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేవునితో సమానంగా,గోమాతను తల్లిలా భావించి పూజించే తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో గోవుల సహజమరణాలను రాజకీయాలకు ఆపాదించడం సరైందికాదని టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్పష్టం చేశారు. టిటిడి గోశాలలో వంద ఆవులు అనుమానాస్పదంగా మృతి చెందాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారనమైనవన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఇఒ తోసిపుచ్చారు. గత మూడునెలల కాలంలో (జనవరి ,ఫిబ్రవరి,మార్చి)వయోభారం, వ్యాధుల కారణంగా 43 గోవులు మృతి చెందాయన్నారు. అవన్నీ సహజమరణాలేనని తెలిపారు. 2024నాటికి 179 గోవులు మరణించగా, గత టిటిడి ట్రస్ట్ బోర్డు బయటపెట్టలేదని, కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపడ్డదాణా అందించారని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని తెలిపారు. గత ఐదేళ్లలో తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రంశ్రద్ధ తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల గోశాలలో గోధాణా కాంట్రాక్టర్ వద్ద 78లక్షలు రూపాయలు కమీషన్ నొక్కేశారని ఇఒ శ్యామలరావు సంచలన ఆరోపణ చేశారు. గత ఐదేళ్ళలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇఒ శ్యామలరావు గోవుల మృతిపై మీడియాప్రతినిధుల సమావేశంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు, గోవుల మృతిపై ఫోటోలు, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇఒ శ్యామలరావు అన్నారు. గత ఐదేళ్లలో గోశాలలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, కనీసం విజిలెన్స్ విచారణకు కూడా అప్పటి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌లు, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డి అనుమతించలేదని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారుచేశారో లేబుల్‌లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్‌లోనూ భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను గోశాలలోనికి అనుమతించలేదని, ఇప్పుడు ఎవరైనా గోశాలకు వెళ్ళి సందర్శించవచ్చని అన్నారు. చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ఇఒ తెలిపారు. గోవులు ప్రతినెలా సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 54 లేగదూడలు జన్మించాయన్నారు. అయితే మాజీ ఛైర్మన్ నిరాధారణమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు.



## బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తాం డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని రాజ్యాంగాల్లో అత్యుత్తమమైనది మన దేశ రాజ్యాంగం. కుల, మత, జాతి, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి పౌరుడికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్లాఘించారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో నేడు ఆయన జయంతిని పురస్కరించుకొని హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ గారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారు. వెనుకబడిన, పేద, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలలో ఆత్మన్యూనత పారదోలి విద్యతోపాటు అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించాలనే అంబేద్కర్ గారి సత్సంకల్పం పాలక వర్గాలకు దిక్సూచిలా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ గారి స్ఫూర్తిని భావి తరాలకు అందించేందుకు కట్టుబడి ఉంది. ఆ మహనీయుని జీవితంతో ముడిపడిన జన్మభూమి, శిక్షా భూమి, దీక్షాభూమి, చైత్య భూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమంతోపాటు వారి రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత పాలకుల హయాంలో డా.సుధాకర్ గారు అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్నీ, కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్నీ ఎవరూ మరువరు. ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమే. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామన్నారు.

## నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.బహుజన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ రాజ్యాంగం రాసారన్నారు.అంబేద్కర్ బాటలో సీఎం చంద్రబాబు అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు.

## అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి




షార్ బ్రహ్మప్రకాష్ హాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త** బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను శ్రీహరికోటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు పలువురు ప్రముఖులు అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి,

డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, ముత్తుచెలియన్, శంకరన్, గోపీకృష్ణ, షార్‌లోని సీనియర్ మేనేజర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం

### మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. పొనకల్లు గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మగౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడానికి చంద్రబాబు పాటుపడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన తిరిగి ప్రవేశపెడుతున్నందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాల బాటలో నడుద్దాం

ఆయన స్ఫూర్తితో చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలి - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనంలోని 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూల మాలలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, జీవన ప్రమాణాలు పెంచేందుకు బాబా సాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనల స్ఫూర్తితో రాష్ట్రం, దేశాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటేందుకు గొప్ప కృషిచేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలో మనం ఇంత స్వేచ్ఛగా, క్రమశిక్షణతో జీవిస్తున్నామంటే దానికి రాజ్యాంగ ఔన్నత్యమే కారణమని, అలాంటి విశిష్ట రాజ్యాంగాన్ని అందించడంలో డా. బీఆర్ అంబేద్కర్ కృషి చాలా గొప్పదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడ, లెనిన్ సెంటర్, డా. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి డా. బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆర్థికశాస్త్రం.. ఇలా ఒకటి రెండని కాదు ఎన్నో రంగాలకు చెందిన అంశాలపై లోతైన పరిశోధన చేసి, ప్రపంచ మేధావిగా గుర్తింపు సాధించిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఎంతో వైవిధ్యమున్న భారతదేశంలో ప్రజలందరూ మనమందరం భారతీయులం అనే ఐక్యతా భావనతో ముందుకెళ్తున్నారంటే అందుకు డా. బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఔన్నత్యం కారణమని వివరించారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు.. ఇలా ఎన్నో విశిష్టతలకు నెలవు భారత రాజ్యాంగమని పేర్కొన్నారు.సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలి:.. సామాజిక అసమానతలను విద్యతో రూపుమాపవచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్ చేసిన మంచి ఆలోచనలు, ఆశయాల బాటలో యువత నడుస్తూ రాష్ట్రం, దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్‌తో అనుబంధం, సంబంధమున్న ప్రాంతాలను పంచతీర్థగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జన్మభూమి, శిక్షాభూమి, దీక్షాభూమి, చైత్యభూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు ఎస్సీ గురుకులాల ద్వారా నాణ్యమైన ఉచిత విద్యను, ప్రాజెక్ట్ సంకల్ప్ ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు జేఈఈ, ఐఐటీ, సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో పాటు వివిధ ఆర్థిక సహాయ పథకాలను అమలుచేస్తున్నట్లు వెల్లడించారు.



అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద ఆయన జయంతిని నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి.లక్ష్మీశ

# తిరుమల సమాచారం

## సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీవారి సుప్రభాతసేవలో అన్నాలెజినోవా

- వెంగమాంబ అన్నప్రసాదకేంద్రంలో రూ.17లక్షలు వితరణ
- స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా అటు హిందూ సాంప్రదాయాలను ఇటు టిటిడి ఆలయ నిబంధనలను పాటిస్తూ ,కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అచ్చతెలుగు ఆడపడచులా ఆమె చీరలో సోమవారం వేకువజామున శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆద్యంతం ఆమె ఆలయంలో భక్తిభావంతో గడిపారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె కుమారుడు మార్క్‌శంకర్ పవనోవిచ్ ఇటీవల సింగపూర్‌లో అగ్నిప్రమాదంలో స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడిన విషయం విదితమే. ఆరోగ్యంగా కోలుకోవడంతో కుమారుడి పేరున ముందుగా ఆమె తిరుమలకు చేరుకుని ఆదివారం రాత్రితలనీలాలు సమర్పించారు. వరాహస్వామిని దర్శించుకోవడం విశేషం. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,సతీమణి అన్నా లెజినోవా కుమారుడు మార్క్‌శంకర్ ఆరోగ్యంగా కోలుకోవడంతో సోమవారం మధ్యాహ్నం తిరుమలలో భక్తులకు అన్నదానం వితరణ చేశారు. స్వయంగా లెజినోవా 17లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి అధికారులకు అందజేశారు. మధ్యాహ్నం ఒకపూటకు అయ్యే అన్నదానం ఖర్చు 17లక్షలు రూపాయలు అందించి స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. తోటిభక్తులతో కలసి ఆమె అన్నప్రసాదం స్వీకరించారు. వెంగమాంబ భవనంలో ఆమెను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి మర్యాదపూర్వకంగా కలసి పలకరించారు. అన్నప్రసాదాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. లెజినోవాను చూడటానికి పవన్ అభిమానులు, కూటమి నేతలతో సందడిగా మారింది. మధ్యాహ్నం ఆమె తిరుమల నుండి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్ళారు. కుమారుడు ఆరోగ్యంగా కోలుకోవడంతో ఆపదమొక్కుల వెంకన్నకు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన అన్నా లెజినోవా సోమవారం ఉదయం ఆలయంలో,తిరుమలలో పూర్తిగా సాంప్రదాయాలు పాటించారు. అన్నదానం భవనంలో ఆమె శ్రీవారి చిత్రపటానికి హారతి ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఆమె సాంప్రదాయ దుస్తులు ధరించి తిరుమలలో ఆద్యంతం భక్తిభావంతోనే గడిపారు.

## మండువేసవిలో ఉరుములు, వడగళ్ల వాన

### - ఘాట్‌లో ఈదురుగాలులు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వేసవిఉష్ణోగ్రతలు 41డిగ్రీలు నమోదై, సూర్యవేడికి భక్తులు విలవిలాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. నల్లటిమబ్బులు కమ్ముకుని ఉరుములతో వడగళ్ళవాన కురిసింది. పది నిమిషాలుపైగా తిరుమల, తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షం కురిసింది. ఈదురుగాలులు వీచాయి. దీంతో ద్విచక్రవాహనాల్లో ఘాట్‌లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేసవిలో కాస్తఉపశమనం కలిగించేలా వాన కురిసింది. మళ్ళీ ఎప్పుడు వస్తావు వానా అంటూ భక్తులు



ఆలయం ముందు వేడుకున్నారు. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. బలమైన గాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్‌రెడ్డి, ఏపి ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, భారత ఫీల్డింగ్ కోచ్ టీం దిలీప్ శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కదంబవనంలో మంటలు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి మండుతుండటంతో సోమవారం మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో తిరుమలలోని హెచ్‌విసి ప్రాంతంలో ఉన్న కదంబవనంలో అగ్నిమంటలు వ్యాపించాయి. ఈ మంటలు ఎలా వ్యాపించాయనేది తెలియకపోయినా ఆ ప్రాంతంలో భక్తులు ఎవరైనా అగ్గిపుల్లగీయడంగానీ, సిగరెట్‌ముక్క పడేయడం వల్ల జరిగి ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు పూర్తిగా అదుపులోకి తెచ్చారు.దీంతో పెద్ద నష్టం తప్పింది. ఈ ప్రాంతంలోని మార్గంలో భక్తులు కూడా సంచరిస్తుంటారు.

# అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షమొందాలి!

## కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

### దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త** అనంతమైన పరమాత్ముని ఆరాధించి మోక్షం మొందాలని గుంటూరు నంబూదాద్రి ఆశ్రమం పీఠాధిపతి యోగినిచంద్రకాళీమాతాజీ పిలుపు నిచ్చారు.సోమవారం ఆశ్రమంలోని ప్రసంగాల వేదిక మీద ఆమె మాట్లాడుతూ గురువు అవసరాన్ని, ప్రాధాన్యతను వివరించారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వడ్డున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ఆరాధనోత్సవాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమం వరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళ కళ లాడింది.ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వారూపానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు. మట్టిణి మాణిక్యంగా అలాగే ఏమి తెలియని వ్యక్తిని మేధావిగా తీర్చి దిద్దే శక్తి ఒక్క గురువుకే ఉందని నంబూరు పీఠాధిపతి చంద్రకాళీమాతాజి అన్నారు. సోమవారం నాటి కార్యక్రమాలకు ఆమె ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె గురువు గొప్పతనం గురించి వివరిస్తూ గురుబోధనలతో అజ్ఞాని విజ్ఞాని కాగలడన్నారు. గురువు అనుగ్రహం చేత ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తున్నాడని కానీ గురుబోధనల్లోని ఆధ్యాత్మిక చింతనను విస్మరిస్తున్నారన్నారు. మనల్ని పుట్టించిన భగవంతుని ఆరాధనను విస్తరిస్తున్నారు.

## అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

**దొరవారిసత్రం ఏప్రిల్ 14 ప్రభాత వార్త.** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం శ్రీదనమల్లి పంచాయితీ కె.పి.వి. కండ్రిగ గ్రామంలో వై.యస్.ఆర్.సి.పి మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన ప్రజల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాంటి మహోన్నత వ్యక్తి ఆలోచనలలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని కోరారు.అయితే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో భారత రాజ్యాంగాన్ని కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్సనర్ల విభాగ అధ్యక్షు డు ఉన్నారు.

# భర్త చేతిలో నిండు గర్భిణి దారుణ హత్య!

## విశాఖలో చోటుచేసుకున్న ఘటన..

**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** భర్త చేతిలో నిండు గర్భిణీని దారుణ హత్య..!!!విశాఖ మరో లో దారుణ ఘట!!అనుమానపు మనస్పర్థలతో ఇద్దరి మధ్య ఘర్షణలు..!!!నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులుమానవ సంబంధాలు మంట గలిసిపోతున్నాయి.అనుమానం అనే పెను భూతంతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.నూరేళ్లు నిండకుండానే అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు.ఇందులో ఆర్థిక సంబంధాలు కారణం కాగా మరికొన్ని వివాహేతర సంబంధాల కారణంగా కనిపిస్తున్నాయి.ఈ క్రమంలోనే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో నూరేళ్లు తనకు తోడు ఉంటానని నమ్మబలికిన భర్త నిండు గర్భిణీ అయిన తన భార్యను అతికిరాతంగా హత్య చేశాడు.ఈ సంఘటన స్థానికంగా కలకాలం రేపింది. నిండు గర్భిణీ భర్త క్షణికా వేశానికి మృతి చెందడంపై స్థానికులు కంటతడి పెట్టారు.సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఇక వివరాల్లోకి వెళ్తే..అడ్డరోడ్డు ప్రాంతానికి చెందిన కీధర అనూషను, దువ్వాడ ప్రాంతానికి చెందిన గెద్దాడ జ్ఞానేశ్వర్2022 డిసెంబర్ 10గెద్దాడ జ్ఞానేశ్వర్ పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరిదీ ప్రేమ వివాహం.పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీ లో వీరు నివాసం వుంటున్నారు.వాళ్ళింట్లో వీళ్ళిద్దరికి పెళ్లి అయినట్లు కానీ,ఆమె గర్భవతి అయినట్లు కానీ తెలీదు.ఇదిలావుండగాహాస్పిటల్ లో సోమవారం నాటికి డెలివరీ డేట్ కూడా ఇచ్చారు.రెయిన్ బో హాస్పిటల్ లో ఆదివారం అడ్మిట్ కావాలిసి ఉంది.ఆదివారం ఎందుకు సోమవారం వెల్దామని భర్త నచ్చ చెప్పాడు.అయితే ఈ క్రమంలో ఆదివారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది.జ్ఞానేశ్వర్ కు మరొక మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న విషయంపై తరచుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతూ ఉండేది.ప్రతిసారి ఏదో ఒకటి చెప్పి ఆమెకు సర్ది చెప్పేవాడు. అయినప్పటికీ అతని వ్యవహార శైలిపై ఆమెకు మరింత అనుమానాలు ఎక్కువయ్యాయి.వారిద్దరి మధ్యన జరిగిన ఘర్షణ నేపథ్యంలోచున్నీతో ఆమె మెడకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడనివ్వకుండా చేశాడు. ఆమెను అత్యవసర నిమిత్తం కేజీహెచ్ తరలించారు.ఇప్పటికే ఆమెకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తానే చంపేసినట్లుగా భర్త అంగీకరించినట్లు సమాచారం. పోలీసులు కూడా హత్య గా కేసు నమోదు చేశారు. గెద్దాడ జ్ఞానేశ్వర్ కుసాగర్ నగర్ వ్యూ పాయింట్ లో రెండు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు కూడా ఉన్నాయి.క్షణికావేశంలో తాను ఈ తప్పు చేశానని పోలీసుల ముందు అంగీకరించినట్లు తెలుస్తోంది.

వార్త

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.

-ఎమర్సన్

# కాటేస్తున్న కల్తీ పాలు


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో కల్తీ రానురాను పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ, అదీ ఇదీ అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదంగా మారుతున్నా పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు,అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాలు తీసుకుంటున్నారు. కానీ కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ కల్తీ భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. కొందరు దళారులు, వ్యాపారులు లాభాలకోసం పప్పుదినుసులు, మసాలాలు, నిత్యావసర వస్తువుల సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. గత నెలలో హైదరాబాద్‌లో ఏకంగా కుళ్లిపోయిన మాంసం ఏకంగా క్వింటాళ్ల కొద్దీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డాయి. ఈ మాంసం కుళ్లిన వాసన రాకుండా వెనిగర్ లాంటివి చల్లి హోటళ్లకు సరఫరా చేస్తున్నారు. ఇది ఏనాటి నుంచో జరుగుతున్నట్లు సమాచారం. ఇక పాలల్లో కల్తీ అదుపు లేకుండాపోతున్నది. వాస్తవంగా కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లోనే తీసుకువచ్చినా అమలు విషయం అంతగా పట్టించుకునేవారే లేకుండాపోయారు. భారత్ ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. 1947లో వంటనూనెల నియంత్రణ చట్టం 1995లో నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం అన్నింటి కంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్నిదాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు.ఇక పాలల్లో కల్తీ ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయిందనే చెప్పొచ్చు. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పాలు, టీ తాగడం అలవాటు కావడంతో వినియోగం పెరుగుతున్నదనే చెప్పొచ్చు. పెరుగు, మజ్జిగా నిత్యం తీసుకోవడంతోపాటు పాలపదార్థాలతో తయారయ్యే స్వీట్ల వాడకం కూడా పెరిగిపోతున్నది. 2024లో విడుదలైన గృహవినియోగ వ్యయ సర్వే నివేదిక ప్రకారం పప్పులు, తృణధాన్యాల కంటే ఎక్కువ డబ్బును పాల కోసం ఖర్చు చేస్తున్నారు.కానీ వారు ఆశించిన మేరకు స్వచ్ఛమైనపాలు లభించడం లేదు. ముఖ్యంగా చిక్కగా ఉండే పాలంటే ఇష్టపడుతున్నారనే బలహీనతను సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు భారీఎత్తున కల్తీకి పాల్పడుతున్న విషయం తరచుగా బయట పడుతున్నది. గ్లూకోజ్ ద్రావణం, రవ్వ, ఎసిటిక్ ఆసిడ్ వంటివికలిపి నకిలీ పాలనుతయారు చేస్తున్న ముఠా ఒకటి హైదరాబాద్‌లో పట్టుబడింది. ప్రమాదకరమైన మాల్టోడెక్స్‌ట్రిన్, పామాయిల్‌ను పేస్ట్‌లా చేసి పాలల్లో కలిపి అమ్ముకుంటున్న కొందరు దళారులు రాయలసీమ ప్రాంతాల్లో పట్టుబడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో అమ్ముతున్న పాలల్లో కూడా కల్తీ భారీగానే జరుగుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కల్తీ పాలతో ముఖ్యంగా భావిభారత పౌరులుగా ఎదగాల్సిన బాలబాలికలు అనేక రుగ్మతలకు గురవుతున్నారనే ఆందోళన వ్యక్తంచేసిన అత్యున్నత న్యాయస్థానం ఈ దుర్మార్గాన్ని అణచివేసింది. తగిన మార్గ దర్శకాలను దాదాపు దశాబ్ద క్రితమే జారీ చేసింది. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న కల్తీ రాయుళ్లకు జైలు శిక్షను ఆరునెలల నుంచి సంవత్సరానికి పెంచాలని సూచించింది. కల్తీపాలను సేవిస్తే అజీర్తి సమస్యలతో ప్రారంభమయ్యే కడుపు నొప్పితోపాటు మూత్ర పిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. అంతేకాదు రసాయనికాలతో కూడిన పాలను దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం ఉందని కూడా వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని, ఇటీవల కాలంలో ప్రొటెన్‌ను పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయనిక పొడిని కలుపుతున్నారు. మరికొన్ని సందర్భాల్లో పశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి పాలద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. ఈ దురాఘాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీం కోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలి. అంతేకాదు మామూళ్ల కోసమో, అలక్ష్యంతోనో ఈ కల్తీని నిరోధించడంలో విఫలమవుతున్న అధికారులపై కూడా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యం కాదు.



బార్కర్

చదువుని మించిన ధనం అన్నది లేనే లేదు. అది మంచి రోజులలో ఆభరణంగా ఉంటూ, చెడు రోజులలో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.



అరిస్టాటిల్


# పబ్లిక్ సర్వెంట్లలో జవాబుదారీ అవసరం!

**ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వశాఖ అధికారి అయినా, ఏస్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏచట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలుచేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి.**



డి.వి.లక్ష్మీనారాయణ

పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం చేయకుండా నిరోధించటానికి ఆటంకం కలిగిస్తున్న 'సదుద్దేశ్య చర్యలకు రక్షణ' పేరుతో అవినీతి నిరోధక చట్టంలోను, నేర విచారణా చట్టంలో ఇంకా ఇతర చట్టాలలో దుర్వినియోగం అవుతున్న నిబంధనలను రద్దు చేయవలసిన అవసరం ఎంతైనాఉంది.తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా గానిఇంకా పాత,కొత్త భూసమస్యలు ఇతర సమస్యల పరిష్కారంకోసం నిత్యం బాధితులు పెద్ద సంఖ్యలో గుంపులుగా తిరునాళ్ల మాదిరి ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్ఎలను, జిల్లా అధికారులను ఆశ్రయిస్తున్నారు. వారు సదరు అర్జీలను సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం పంపిస్తున్నారు. వీళ్ల స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సిన అంశాలలో మాత్రమే సహజంగా బాధితులు కొద్ది సంఖ్యలో వీళ్లదగ్గరకు రావాలి.కాని తద్విరుద్ధంగా ప్రతి చిన్న సమస్య నుండి పరువు మర్యాదల అంశాలతోసహా జీవన్మరణ సమస్యలదాకా మంత్రులు,పబ్లిక్ సర్వెంట్లు, రాజకీయ ప్రముఖుల వద్ద తిరునాళ్ల మాదిరి గుంపులుగా బాధితులు గంటల తరబడి క్యూలో నిల్చుని మొరపెట్టుకుంటున్నారు. అనేక ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి చిన్నపనికి సైతం తరచుగా చట్టాలు కనుమరుగై రాజకీయ జోక్యం, పనిభారం, వ్యక్తిగత ప్రయోజనాలు ప్రభావం చూపిస్తున్నాయి.అన్నిప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది, అధికారులు, ఆర్థిక వనరుల కొరత పట్టిపీడిస్తున్నాయి. అయితే సిబ్బంది అధికారుల కొరత ఉంటే అందించేసేవలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం జాప్యం జరుగుతుంది. అంతేకాని అవినీతి, అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం ఎందుకు జరుగుతుంది? ఇక గత్యంతరం లేక న్యాయభిక్ష కోసం దిగువ కోర్టు నుండి రాష్ట్ర దేశఉన్నత న్యాయస్థానాల వరకువేలు,లక్షల సంఖ్యలో నిరీక్షిస్తున్నారు. న్యాయస్థానాలపై మోయలేని భారాన్ని మోపుతున్నారు. వాస్తవానికి పబ్లిక్ సర్వెంట్లలో అధిక శాతం సేవాభావంతోనే విధులు నిర్వహిస్తున్నారు. కాని దారితప్పిన కొంతమందితోనే ప్రభుత్వ సేవకుల పరువు ప్రతిష్ఠలు దిగజారుతున్నాయి. ఫలితంగా పలువురు పబ్లిక్ సర్వెంట్లు ప్రజాసేవకులుగా కాకుండా ప్రజా పెత్తందార్లుగా కొనసాగుతున్నారని బాధితుల ఆవేదనగా ఉంది. ఇక అసలు పబ్లిక్ సర్వెంట్ల అవినీతికి రాచమార్గాలు ఎలా ఉంటాయంటే మొదటిది ఒక వ్యక్తి తను చట్ట విరుద్ధంగా ఆర్థికపరంగా ఇతరత్రా ప్రయోజనం పొంది అందుకు సహకరించిన పబ్లిక్‌సర్వెంటుకి లభించిన ప్రయోజనంలో లంచం రూపంలో వాటా ఇవ్వటం, ఈ విషయంలో అటు లబ్ధిదారుకి ఇటు పబ్లిక్ సర్వెంట్కి ఇద్దరికి ఉభయ తారకంగా ప్రయోజనమే కాబట్టి ఎవరికీ అభ్యతరంఉండదు. ఇక రెండవది మరొక వ్యక్తి చట్టం పరిధిలో ప్రభుత్వ సేవ లభించటం లేక సమస్య/ ఫిర్యాదు పరిష్కారం కావటం కోసం పబ్లిక్ సర్వెంట్లకి ప్రతిఫలం ముట్టచెప్పటం. ఇది తప్పనిసరి తద్దినంలా తయారయింది. ప్రతిఫలం అందకపోతే సంవత్సరాలు గడిచినా అతీగతి ఉండదు. కొన్ని సందర్భాలలో అసలు పనికాదు. ఆపరిస్థితిలో మనం కోర్టు ద్వారా న్యాయం పొందాలంటే ఖర్చులు సుమారు ఒక లక్ష దాక ఖర్చుకావచ్చు. అదే పబ్లిక్ సర్వెంట్‌కి కోర్టు ఖర్చులో సగంఇస్తే పనితేలిగ్గా అయిపోతుంది. న్యాయపోరాటంతో అయ్యే ఖర్చులు లెక్కవేసుకుంటే లంచం ఇవ్వటమే తక్కువ ఖర్చు. ఇక పబ్లిక్ సర్వెంట్‌లు అధికార దుర్వినియోగానికి, చట్టాల నిర్వీర్యానికి పాల్పడుతున్నారని, ఇంకా తమ అర్జీలు లేక సమస్యలు సంవత్సరాలుగా పరిష్కారం చేయటంలేదని



వేలు, లక్షలలో బాధితులు కనిపించని దేవుళ్లందరికి కనిపించిన ప్రతి పబ్లిక్ సర్వెంట్కి మొరపెట్టుకుంటున్నారు. అందుకు కారణం పబ్లిక్ సర్వెంట్లకి 'రక్షణ' పేరుతో ఉన్న నిబంధనల కవచాలు. ఈ రక్షణ కవచాలు ధరించి ఒక శాతంగా ఉన్న పబ్లిక్ సర్వెంట్లు 99 శాతంగా ఉన్న ప్రభుత్వ సేవలు పొందే అర్జీదారులు/ తమ సమస్యల పరిష్కారం కోరేఫిర్యాదుదారులను శాసిస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం వేధిస్తున్నారు. చట్టాలను నిర్వీర్యం లేక దుర్వినియోగంచేసి కష్ట, నష్టాలకు గురిచేస్తున్నారు. వేధింపులకు గురవుతారనే అనుమానంతో రక్షణ పేరుతో ఒక శాతం పబ్లిక్ సర్వెంట్లకి 99శాతం ప్రజలను బలిచేయటం న్యాయం కాదు. మనలను పరిపాలించిన తెల్లదొరలు భారతీయులను అన్ని విధాల అణగదొక్కటానికి అప్పట్లో ఉన్నతాధికారులుగా ఎక్కువ తెల్ల దొరలే కాబట్టి పబ్లిక్ సర్వెంట్లకి ప్రజలపై అపరిమిత అధికారాలు ఇచ్చారు. పబ్లిక్ సర్వెంట్లకి పరిమిత అధికారాలు ఉండాలి. అంతేకాని ప్రశ్నించటానికి వీలులేని అధికారాలు దేనికి? ప్రజాస్వామ్య దేశమని మనం గర్వంగా చెప్పుకుంటున్న మన దేశంలో ఇంకా పబ్లిక్ సర్వెంట్లకి నిరంకుశ అధికారాలు కొనసాగటం దురదృష్టకరం. పబ్లిక్ సర్వెంట్లకి ఆరక్షణ నిబంధనలు లేకపోతే కేసుల భయంతో పబ్లిక్ సర్వెంట్లు నిర్భయంగా విధులు నిర్వహించలేరని ఒక వాదనగా ఉంది. ఆ వాదన ఏమాత్రం సమర్థనీయం కాదు. ఎందుకంటే ఒక ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులో తన విధి నిర్వహిస్తే అందుకు తగిన ఆధారాలుంటాయి. చేయని నేరాలను అంటకట్టి తప్పుడు కేసులుపెట్టే బాపతుసామాన్య ప్రజానీకంలో నూటికి ఒక్కరు ఉంటారు. ఆ సందర్భంలో అన్ని రుజువులు పబ్లిక్ సర్వెంట్ల అందుబాటులోఉంటాయి. కాబట్టి వెంటనే నిరూపించి బయటపడటం పెద్ద కష్టం ఏమికాదు. అదే పబ్లిక్ సర్వెంట్ చట్ట దుర్వినియోగం లేక నిర్వీర్యం నిరూపించాలంటే సామాన్య ప్రజానీకానికి అసాధ్యం. సంఘటిత పబ్లిక్ సర్వెంట్స్‌ని అసంఘటిత సామాన్య బాధితులు ఎదుర్కోలేరు. ఒక సామాన్య పౌరుని విషయంలో సైతం ఏచట్టాన్ని నిర్వీర్యం చేసినా లేక దుర్వినియోగం చేసినా కేసుల్లో ఇరుక్కుని బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితివస్తే అధికారంలో ఏపార్టీ ఉన్నా గాని పబ్లిక్ సర్వెంట్లు చట్టాలకి అనుగుణంగా మాత్రమే విధులు నిర్వహిస్తారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు కాబట్టే సామాన్య ప్రజానీకం జీవచ్ఛవాల మాదిరి భారంగా బ్రతుకు లీడుస్తున్నారు. ఈ దుస్థితిలో అధికారబలం, మందిబలం, ధనబలం, ఏదోకటి ఉన్నవాళ్లకి ఏదైనా సమస్యవస్తే వాళ్లకి అందుబాటులో ఉన్న అధికారంతో, మంది మార్బలంతో లేకపోతే గోతాలతో డబ్బు గుమ్మరించి ఏదోవిధంగా పరిష్కారం చేసుకుంటారు. అదే పైన తెల్పిన త్రివిధ బలాలలో ఏ ఒక్కటిలేని రెక్కాడితేకాని డొక్కాడని పేదలకి, లేక కనీస అవసరాలు మినహా పెద్ద ఖర్చులు వస్తే తట్టుకోలేని మధ్య తరగతి ప్రజానీకానికి ఏ చిన్న సమస్య ఎదురైనా పెద్ద గండంగా పరిణమిస్తుంది. అయితే అలాంటి వారికి ప్రభుత్వ కార్యాలయాలలో, న్యాయస్థానాలతో అవసరం ఎందుకు వస్తుంది అనే ప్రశ్న ఉదయించవచ్చు. బీదవారికి సమస్యలు ఏమి ఉండవు అనుకోటానికి వీలులేదు. అసలు పేదరికమే ఒక పెద్దసమస్య. దానికి అనుబంధంగా అనేక సమస్యలు కొలువుతీరి ఉంటాయి. అప్పుడు సమస్యలు భరించలేక, అన్యాయాన్ని ఎదుర్కోలేక న్యాయాన్ని కొనలేక(అంటేన్యాయ పోరాటానికి అయ్యే ఖర్చులు భరించలేక) 'ఓ కాలమా నీకిది న్యాయమా?' అని ప్రశ్నిస్తూ 'కరుణలేని కాలం కసిరి కాటు వేసే బ్రతుకే రగిలే చితి అయిపోయే' అని తీవ్ర మానసిక వేదనతో దుఖించే దీనులను అదుకోవటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత కాదా. అందువలన ముఖ్యమంత్రి, మంత్రులు, యంఎల్ఎలు, జిల్లా అధికారులు తమవద్దకు వచ్చిన ఫిర్యాదులు వరిష్కారం చేయటంతోపాటు సమస్య తమవద్దకు వచ్చే దాకా చేయకపోవటానికి కారణాలు ఏమిటో తగు రుజువులతో అధికారుల నుండి సంజాయిషీ కోరి తదనుగుణంగా అధికారులపై శాఖాపరమైన చర్యలకి ఉపక్రమిస్తే భవిష్యత్తులో తప్పిదాలు పునరావృతం కాకుండా ఉంటాయి. అంతేకాకుండా ఉద్దేశ్యపూర్వకంగా ఎవరి విషయంలో అయినా, ఏ ప్రభుత్వ శాఖ అధికారి అయినా, ఏ స్థాయి అధికారి లేక ఉద్యోగి అయినా ఏ చట్టాన్ని అయినా నిర్వీర్యం చేసినా లేక అధికార దుర్వినియోగం చేసినా గాని ప్రభుత్వమే ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టటం లేక బాధితులు ఎవరి అనుమతులు లేకుండా నేరుగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టటానికి వీలుగా అవసరమైన చట్టాల సవరణలు చేస్తే ఇంకా మంచి ఫలితాలు ఉంటాయి. ●

# పేపర్ లీక్ బంగారు భవిష్యత్‌కు గొడ్డలిపెట్టు!

బుగ్గన మధుసూదనరెడ్డి

పేపర్ లీక్ వ్యవహారం అనేది ఈ రోజుదికాదు గతంలో సైతం పలు సందర్భాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌తో ఈ పేపర్ లీక్ వ్యవహారం ఆటలాడుకున్న విషయం మనందరికీ విధితమే. ముఖ్యంగా పేపర్ లీక్ జరిగే అవకాశం ఏ మాత్రం జరుగని రీతిలో సాంకేతికంగా మనం ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నప్పటికి ఈ సమాజంలో లాలూచి పడే వ్యక్తులు ఏదో ఒక మూలాన ఉండటం వలన ఇప్పటికీ ఏదో ఒక సందర్భంలో పబ్లిక్ పరీక్షల సమయాన ఏదేని సబ్జెక్టుకు సంబంధించి ఈ పేపర్ లీక్ ఉదంతం సంభవిస్తూ బాగా కష్టపడి చదివే విద్యార్థులు నోట్లో మట్టికొట్టేలా ఈ అనారోగ్య వాతావరణం పొడచూపుతుండటం నిజంగా అత్యంత దురదృష్టకరమైన విషయం. ఇందుకు ప్రధాన కారణం ఈ సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా బాగా పలుకుబడి వున్న వ్యక్తుల అండదండలతో దానికి సంబంధించిన శాఖలో పనిచేసే వ్యక్తులు డబ్బుకు ఆశపడి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే రీతిలో వ్యవహరిస్తూ మన భారతదేశ విద్యావ్యవస్థకే,పబ్లిక్ పరీక్షలు నిర్వహించే వారి ఉనికినే భ్రష్టుపట్టించేలా వ్యవహరించే వారి తీరుతెన్నులు ఈ ప్రజాస్వామ్యనికి సంబంధించి ఓ సిగ్గుచేటైన,హేయమైన విషయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సైతంఈ మధ్యనే లీక్ వ్యవహారం ఒకటి బయటకు రావడం ఒక పెను సంచలనానికి కారణభూతమైంది. కనీసం తరచుగా సంభవిస్తున్న ఈ చేదు అనుభవాలను దృష్టిలోపెట్టుకొని అయిన విద్యాశాఖకు చెందిన వారుగాని పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు వారిలో ఎవరైనాగాని లేక ఆయా శాఖకుచెందిన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఇలాంటి అనారోగ్య, అనాగరిక రీతిలో ఒకవేళ కాసులకు కక్కుతిపడి మరీ ఈ పేపర్ లీక్ వ్యవహారంలో పాలుపంచుకుంటే మాత్రం అంతకు మించిన పాపం వారికి మరొకటి ఉండదు. ఎందుకంటే పబ్లిక్ పరీక్షల సమయాన ఈ పేపర్‌లీక్ ఉదంతాలు బయటకు పొక్కితేమాత్రం అనవసరంగా బాగా చదువుకునే విద్యార్థుల, సరస్వతిపుత్రుల ప్రిపరేషన్ పై అది తీవ్రప్రభావం చూపి వారి చదువు అటకెక్కే ప్రమాదం సైతం బాగాపొంచి ఉంటుంది. ఎలాగంటే బాగా డబ్బు, పలుకుబడి ఉండి విద్య సరిగా అబ్బని విద్యార్థుల కోసం ఇలాంటి చట్టవిరుద్ధమైన పేపర్ లీక్‌కు ఎవరైనా ఉపక్రమిస్తే ఎంతైనాఅది బాగా చదువులో ముందుండే వేలాది మంది విద్యార్థుల మెడకు కచ్చితంగా ఒక ఉరి కంభం,ఒక ఉరి కొయ్యను బిగించడం క్రిందకు వస్తుంది తప్ప మరొకటి కాదు. ఏదిఏమైన మన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆయా విద్యాశాఖ మాత్యులు, ఆయా రంగానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లిక్ పరీక్షలు నిర్వహించే బోర్డు పెద్దలు ఈ పేపర్ లీక్‌వ్యవహారం విషయంలో మరోసారి ఎంతమాత్రం తప్పుదొర్లకుండాచట్టరీత్యా అత్యంత కఠి నంగా వ్యవహరించాల్సిన గురుతర బాధ్యత వారందరిపై ఎంతైనావుంది. ఏమైనా తరచుగాసంభవిస్తున్న ఈ పేపర్ లీక్ వ్యవహారం మన భారతదేశ విద్యావ్యవస్థకే ఒక మాయని మచ్చ వంటిది. ఒక విధంగా ఈఅనారోగ్య వాతావరణం పొడచూపడం అనేది మన విద్యావ్యవస్థ కీర్తి, ప్రతిష్ఠలకే కచ్చితంగా మసక బార్చే వ్యవహారం ఈ పేపర్ లీక్ ఉదంతం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. అన్నింటికి మించి ముమ్ముందు రాబోయే అకాడమిక్ సంవత్సరం లోనైనా ఈ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో విద్యావ్యవస్థకు ఇలాంటి అప్రతిష్ఠతెచ్చే ఈ పేపర్ లీక్ వ్యవహారం తలెత్తకుండా విద్యార్థుల భవిత అధోగతి పాలు కాకుండా చట్టరీత్యా చాలా కఠినచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర విద్యాశాఖ వారిపై, పబ్లిక్ పరీక్షలు నిర్వహించేబోర్డు అధికారులపై ఎంతైనా వుంది. రేపటి మన భారతదేశ అభివృద్ధిలో పాలుపంచుకో బోయే సరస్వతి జ్ఞానపుత్రుల జీవితాలు ముమ్ముందు ఉజ్వలంగా మరో పది కాలాల పాటు దిగ్విజయంగా వర్ధిల్లాలి. ●

# ప్రజావాక్కు



## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి

ముంబైలో ఎనిమిది ముఖ్యమైన రద్దీ ప్రదేశాలలో జరిగిన మారణహోమంలో ప్రధానసూత్రధారి అయిన తహవ్వూర్ హుస్సేన్ రాణాను అమెరికా నుండి భారత్‌కు రప్పించడం మన దౌత్యవిజయమేనని చెప్పాలి. ఆనాటి మారణ హోమం మరువరానిది.నూటడెబ్బైమంది పైచిలుకు అమాయక ప్రజలప్రాణాలు పోగా వందలమంది గాయపడ్డారు. అజ్మల్ కసబ్ ఒక్కడే పట్టుబడ్డాడు. వీరంతా పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థకు చెందిన వారుగా చెప్పబడ్డారు. రాణా పాకిస్థాన్‌లో మిలిటరీ డాక్టరుట. ముంబై పేలుళ్ల అనంతరం అమెరికా పారిపోయి తలదాచుకున్నాడు. ప్రత్యేక విమానంలో అత్యంత భద్రత మధ్య రాణాను భారత్‌కు తీసుకువచ్చి తీహార్‌జైలుకు తరలించారు.మరి ఆ ఉగ్రవాదిని ఎందుకుభారత్ తీసుకోచ్చినట్టు?రాణాకు ప్రణాళికను రచించిన పాకిస్థాన్‌కు చెందిన అమెరికా ఉగ్రవాది డేవిడ్ హెడ్లీని భారత్‌కు రప్పించే ప్రయత్నం చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ట్రైబల్ గురుకుల డిగ్రీ కళాశాలలో సమస్యలు

ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల సమస్యలను, వసతి సౌకర్యాలను, తెలంగాణ రాష్ట్రట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన మంత్రి చొరవతీసుకొని ఎక్కడసాంక్షన్ అయిన డిగ్రీ కళాశాలను అక్కడనే నడపాలి. సాంక్షన్ ఒకచోట క్లాసులు జరిగేది మరొకచోట ఉండకూడదు. ఈవిధానం వలన పిల్లలు సాంకేతిక ఇబ్బందులు పడుతున్నారు.వచ్చే విద్యా సంవత్సరం ఎక్కడ సాంక్షన్ అయిన కళాశాలలో అక్కడే ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## అసమానతలకు ఆలవాలం ఉపాధి హామీ

ఉపాధి హామీపథకం పౌరుల కనీసహక్కుగా రూపొందించబడిన ఈపథకం అసమానతలకు ఆలవాలంగా ఉంటుంది. ఉపాధిహామీలో రాష్ట్రాలకు కనీసం హక్కు లేకుండాఉన్నది. రాష్ట్రఅవసరాలకు అనుగుణంగా పనుల నుఎంపిక చేసుకునే బాధ్యత రాష్ట్రాల చేతిలో ఉండాలి. కానీ కేంద్రం కర్ర పెత్తనం చేస్తున్నది. సాగులో లేని బీడు భూములుతెలంగాణలో అయిదు శాతం వరకు ఉన్నాయి. ప్రతి రైతుకు చేపల చెరువులు అవసరం ఉంటుంది.

- భారత అవినాష్, జనగామ

## హైస్కూళ్లలో ప్రాథమిక తరగతులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులను కొనసాగిస్తూ కొత్తగా 1,2 తరగతులను కూడా విలీనం చేస్తామని విద్యాశాఖ పేర్కొన్నది. 117 రద్దు చేసి హైస్కూళ్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపంచమని విజ్ఞప్తి చేస్తుంటే 1,2తరగతులను కూడా హైస్కూళ్లలో విలీనం చేయటం ఎంత వరకు సబబు. 3,4,5 తరగతులను హైస్కూళ్లలో గత ప్రభుత్వం విలీనం చేయటంతో ప్రభుత్వ ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది. ప్రస్తుత ప్రభుత్వం 1,2 తరగతులను కూడా హై స్కూళ్లలో విలీనం చేస్తే ప్రాథమిక విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లోకి 3,4,5 తరగతులను వెనక్కి పంపాలి. 1,2 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో ఉంచాలి. 1,2 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది. విద్యాశాఖ మంత్రి దృష్టికి చేరాలని ముఖ్యమంత్రిగారి దృష్టిని చేరాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ద్వారా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అనేక ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. అన్ని డిపార్ట్మెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండడంవలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడంలేదు. కొంతమంది పుట్టిన తారీఖునుండి ప్రమోషన్లు ఇచ్చేయమని అప్పీలు చేశారు. స్కూల్ అసిస్టెంట్లుగా చేసిన ఆకాలాన్ని పరిగణలో తీసుకొని స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీకి నోషనల్గా దాన్నికలిపి హెడ్మాస్టర్ గా ప్రమోషన్ ఇవ్వాలి.

- వీరగంట భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు చేయొద్దు

ప్రభుత్వం ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగుభాషను మనం మరుగునపడేస్తున్నాం. ఇదంతా భాష మీదున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది. కావున భావితరాలకు తెలుగు భాషను అందించి మాతృభాషను కాపాడుకుందాం.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

మన వి — ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)

# పాత స్నేహానికి కొత్త పొత్తు పొడుపు

అప్పన్న గొనప

తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఊపిరి పోస్తున్న బిజెపి – అన్నాడీఎంకే పొత్తు 2026 ఎన్నికలను కేంద్రంగా చేసుకొని భారత రాజకీయ రంగస్థలంపై తన ప్రభావాన్ని చూపించబోతుంది. గతంలో విడిపోయిన ఈ రెండుపార్టీలు మళ్లీ చేతులు కలిపిన విషయం ద్వారా, ఒక రాష్ట్ర రాజకీయ పునర్నిర్మాణానికి వేదిక సిద్ధమవుతోంది. ఈ పొత్తు వెనుక ఉన్న వ్యూహాలు, బిజెపికి దక్షిణ భారతంలో పట్టు సాధించే ప్రణాళికలు, అన్నాడీఎంకేకు ప్రజాధారణ పునః స్థాపన లక్ష్యాలు మొదలైన అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది. 2019-2021 ఎన్నికల నాటికే బిజెపి – అన్నాడీఎంకె పొత్తు తెగిపోయింది. జయలలిత మృతితో అన్నాడీఎంకేలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపించింది. మోడీ షా జంట బిజెపిని జాతీయ స్థాయిలో బలంగా తీర్చిదిద్దుతున్న వేళ, తమిళనాడు మాత్రం ఎప్పటికీ ఆ పార్టీకి అజేయంగా మిగిలింది. గతంలో రాజనీతి గతంగా జరిగిన విభేదాలు, బిజెపికి వ్యతిరేకంగా ఉన్న తమిళ జాతీయతా భావాలు అన్నాడీఎంకెను తొలగించాయి. కానీ ఇప్పుడు, రాష్ట్రంలో డిఎంకెకు వ్యతిరేకంగా ఏర్పడిన అసంతృప్తిని వాణిజ్యపరంగా ఉపయోగించుకోవడానికి ఈ పొత్తు తిరిగి రూపొందించబడింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మరోసారి అధికారంలోకి రావడంతో పాటు, దేశంలో విపక్షాలు గందరగోళ స్థితిలో ఉన్నాయి. ఈ ఫలితాలు తమిళనాడు పార్టీలను కొత్త దారిలో నడిపించాయి. డిఎంకెకు వ్యతిరేకంగా ఒక కూటమి అవసరం ఏర్పడింది. దాంతో అన్నాడీఎంకె, బిజెపి కలిసి తిరిగి సమరశంఖం మోగించాయి. ఇక్కడ ప్రధానంగా మోడీకి వ్యతిరేకంగా ఓటింగ్" అనే భావన కన్నా 'డిఎంకెకు వ్యతిరేకంగా' ఓటింగ్‌ను మలచే ప్రయత్నం బిజెపి చేసింది. ఇది బిజెపి దక్షిణ రాజకీయ వ్యూహాలలో ఒక కీలక దశగా నిలుస్తోంది. తాజాగా నాగేంద్రన్‌ను తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా ప్రకటించిన నిర్ణయం వ్యూహాత్మకంగా ఉంది. మద్దతుదారుల్ని ఆకర్షించే నాయకత్వానికి ఆయన అనుగుణంగా ఉండటమే కాదు, తమిళ సంస్కృతి, ఆత్మగౌరవ భావనకు దగ్గరగా ఉండే విధంగా పార్టీని మలచాలనే బిజెపి లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. అతి సంప్రదాయవాదాన్ని తక్కువ చేసి, ప్రాంతీయతను ఎక్కువగా ప్రదర్శిస్తూ పార్టీ ప్రజల మధ్యకి వెళుతోంది. అన్నాడీఎంకె బలహీనంగా మారిన నేపథ్యాన్ని అన్వయించుకొని పార్టీ మళ్లీ బలపడాలంటే కేంద్రం మద్దతు అవసరమని అర్థం చేసుకుంది. రాష్ట్రంలో డిఎంకె పరిపాలనపై పెరుగుతున్న అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని బిజెపితో కలిసే వ్యూహం ద్వారా తమను తిరిగి ప్రజల ఆప్షన్"గా మార్చుకోవాలని ప్రయత్నిస్తోంది. అదే సమయంలో బిజెపి



కూడా అన్నాడీఎంకె మద్దతు లేకుండా రాష్ట్రంలో భవిష్యత్తు లేదు అనే విషయం గుర్తించి పొత్తుకు సిద్ధమైంది. తమిళనాడు ఓటింగ్‌లో 70శాతం పైగా ఓటుబ్యాంక్ ద్రవిడ్ పార్టీలు, ముఖ్యంగా డిఎంకె,అన్నాడీఎంకె మధ్యే ఉండేది.బిజెపి ఓటువాటా ఇప్పటికీ 5-10శాతం మధ్యేఉంది. కానీ మద్దతు నెమ్మదిగా పెరుగుతుంది. మతపరమైన అంశాలను అధికంగా ఉపయోగించకుండా, అభివృద్ధి, యువత ఆశయాలపై దృష్టి పెట్టడం ద్వారా బిజెపి తన ఆధారం పెంచే ప్రయత్నం చేస్తోంది. ఇది రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయవచ్చు. డిఎంకె నాయకత్వం పట్ల అసంతృప్తి ఉన్న ప్రాంతాల్లో బిజెపి -అన్నాడీఎంకె కూటమి ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి, ధరల పెరుగుదల వంటి అంశాలపై ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు పెరుగుతున్నాయి. మత ప్రాతిపదికపై కాకుండా సామాజిక విధానాల ప్రాతిపదికపై ఈ కూటమి ప్రజలకు ఓటింగ్ ఆప్షన్ ఇవ్వగలదా అన్నదే ప్రశ్న. భారతదేశంలోని ప్రస్తుత రాజకీయం 'ఆలయ్ గేట్ – ప్రగతి గేట్'గా విభజించబడింది. ఇందులో 'ఆలయ్ గేట్' అంటే మతపరమైన నినాదాలు,ఆలయ రాజకీయాలు, హిందూత్వ సిద్ధాంతాలకు మద్దతుగా ఉన్న రాజకీయ సంస్కృతిని సూచిస్తుంది.ఇది ప్రధానంగా బిజెపి ఉపయోగించే ప్రజాకర్షణ వ్యూహాలపై ఆధారపడిన భావన.మరో వైపు 'ప్రగతి గేట్' అనేది అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులు, సామాజిక సంక్షేమం వంటి అంశాల చుట్టూ తిరిగే విధానాన్ని సూచిస్తుంది. ఇది ముఖ్యంగా బిజెపి ప్రస్తుత ప్రచారంలో అభివృద్ధి శిఖరాన్ని చేరుకున్నామని చెప్పేకోణం. ఈ రెండు దేశవ్యాప్తంగా ఎన్నికలపై ప్రభావం చూపుతున్నాయి. ఒకదానిలో మతపరమైన ఐక్యతకు ప్రాధాన్యం ఉంటే, మరొకదానిలో ఆర్థిక పురోగతికి ప్రాముఖ్యత ఇవ్వబడుతోంది. తమిళనాడులో బిజెపి ఈ రెండింటినీ సమపాళ్లలో మిళితం చేయాలని ప్రయత్నిస్తోంది. మతఛాయలు మితంగా ఉంచి, అభివృద్ధికి మద్దతుగా నిలవాలన్న వ్యూహమే ఈ పొత్తు లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ పొత్తును ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయాలంటే మీడియా, సోషల్ మీడియా వేదికల్లో బ్రాండ్ నిర్మాణం చాలాకీలకం. మోడీకి తమిళంలో సానుకూల ముద్ర ఏర్పడాల్సిన అవసరం ఉంది. స్థానిక సంస్కృతి, భాష,ప్రాంతీయ గౌరవాన్ని మోడీ ప్రభుత్వం గౌరవిస్తుందని ప్రజల్లో నమ్మకం ఏర్పడాలి. ఇదిఅన్నాడీఎంకెకు బలంగా ఉండే ఓటర్ల మధ్య బిజెపికి మార్గం కల్పిస్తుంది. ఈ పొత్తు తుది ఫలితాలు తమిళ ఓటర్ల చేతుల్లోనే ఉన్నాయి. వాళ్ల ఆశలు, బాధలు, అభిప్రాయాలే రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. అయితే ఈ కూటమి ఒక కొత్త రాజకీయ సమీకరణంగా ఏర్పడి, తమిళనాడు రాజకీయాలేకాకుండా జాతీయ రాజకీయాలకూ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇదే సమయంలో, ఈ పొత్తు నిలబడాలంటే నమ్మకాన్ని కాపాడుకోవాలి, ప్రజల దైనందిన సమస్యలపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలి. అప్పుడు మాత్రమే ఇది ఒక శాశ్వతమైన మార్గంగా నిలుస్తుంది. ●

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సింగరాయకొండ, ఏప్రిల్ 14,(ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ జన్మదిన వేడుకలకు రాష్ట్ర వైసీపీ పిఏసి సభ్యులు, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత సురేష్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆయన కోరారు. అనంతరం అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళా ఉత్సవాల్లో ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు,ఏప్రిల్ 14,(ప్రభాతవార్త**

సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్‌లో సోమవారం రాత్రి జరిగిన అంబేద్కర్ కళా ఉత్సవాల వేడుకలు లలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ ను సంతనూతలపాడు మాజీ సర్పంచ్, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు ఆధ్వర్యంలో మండలంలోని పాస్టర్స్, అంబేద్కర్ యూత్ ఫోర్స్, మండల ఎస్సీ సెల్ విభాగం ఘనంగా సత్కరించారు. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు లో మాజీ సర్పంచ్ అంకారావు ఆధ్వర్యంలో ఈనెల 13,14 తేదీల్లో గల రెండు రోజులు పాటు అంబేద్కర్ జీవితంపై సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రజా కళావేదిక జిల్లా కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, క్రాంతి, తిరుపతి బృందం ఆధ్వర్యంలో పాటలు, ఆలాపన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలు నటరాజ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళారూపాలు, నృత్యాలు, ఆదివేడంగా కోలాట ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నది. మొదట స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడదా స్వాములు, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి టి. నరసింహారావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ అభ్యున్నతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన మాజీ సర్పంచ్ అంకారావును ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తన ప్రసంగంలో అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకున్నది. మండల స్థాయి పాస్టర్, అంబేద్కర్ యూత్ ఫోర్స్, మండల ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ను, కార్యక్రమ నిర్వాహకులు మాజీ సర్పంచ్ అంకారావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు ముద్రగడ ఫణీంద్ర టిడిపి నాయకులు దుంపా సుబ్బారెడ్డి, షేక్ నాయబ్, మనుబోలు బ్రహ్మయ్య, అంబేద్కర్ యూత్ ఫోర్స్ నాయకులు దారిని ప్రకాశం, బల్లి కురువ అనిల్, పాలెటి లక్ష్మీ నారాయణ, వేణు, రవితేజ, ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా కూటమి పాలన

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, ఏప్రిల్14, (ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగానే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాలరాసిందని, వాటిని పునరుద్ధరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం దర్శిలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శాలను ఆచరణలో పాటించడమే ఆయనకు నిజమైన నివాళి అని, అందరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, నిరుపేద కుటుంబంలో జన్మించినా అంటరానితనం, అసమానతలను అధిగమించి భారతరత్నంగా ఎదిగారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అని అన్నారు. అట్టడుగు వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, కౌన్సిలర్లు దళిత సంఘాల నాయకులు ఎస్సీ సోదరులు, ఒంగోలు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దారం సుబ్బారావు, సానె సుబ్బయ్య, చిన్న, వాసు, మహిళలు కోళ్లరాణి, నాగమణి, అనూష, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జీలు, బూత్ ఇన్‌ఛార్జీలు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



**ముండ్లమూరు, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త**

మారెళ్ల, వేంపాడు, ముండ్లమూరు గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం కేవీపీఎస్ సీఐటీయు అంబేద్కర్ యూత్ ఫోర్స్ సంఘాలతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సభలను జరిపారు. జిల్లా సహాయ కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ అంటరానితనం మతసామరస్యం మహిళలకు ఆస్తి హక్కు కోసం ఓటు హక్కు కోసం పోరాడిన వాడు అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు కోటేశ్వరరావు, ఆంజనేయులు, శ్రీను, బి.హనుమంతరావు, సత్యం, తిరుపతమ్మ, చిన్న ఏడుకొండలు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. ముండ్లమూరు మండలం అధ్యక్షుడు మండలపు కోటు శేషయ్య ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల అధ్యక్షుడు ఎం.వెంకట శేషయ్య మహిళ ఉపాధ్యక్షురాలు ఎం.బుజ్జి,మండల కార్యదర్శి .అఖిల్ ఆధ్వర్యంలోపూలమాలలు వేశారు. ఈకార్యక్రమంలో వరగాని పౌలు,మాజీ జెడ్పీటీసీ గొల్లపాటి ప్రసంగి, పంబ పవన్, తప్పెట దేవిడ్ పాల్గొన్నారు.


**ఎంపీడీఓ కార్యాలయం నందు :**

స్థానిక మండల పరిషత్ ఎంపీడీఓ కార్యాలయం నందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్యాన, ఏపీవో నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

**మారెళ్ల బీసీ హాస్టల్ నందు :**

మండలంలోని మారెళ్ల గ్రామంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహం నందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీడీఓ ఆర్.జనార్ధన్.ఈ సందర్భంగా ఎంపీడీఓ అంబేద్కర్ చేసిన సేవలు గురించి ప్రపంచలోనే మహోన్నతమైన వ్యక్తి అని ప్రపంచ మేధావి అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీటీసీ బండి గోపాల్‌రెడ్డి తండ్రికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**



**దర్శి, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త**

దర్శి మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో ఎంపీటీసీ, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు బండి గోపాల్‌రెడ్డి తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం లింగన్నపాలెం గ్రామంలో బండి గోపాల్‌రెడ్డి తండ్రి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సర్పంచ్ కేసరి రాంభూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చింతలపూడి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీటీసీ కేసరి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సర్పంచ్ కోటయ్య భార్య మృతదేహానికి నివాళులర్పించిన డాక్టర్ బూచేపల్లి :**

దర్శి మండలంలోని లంకోజనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొరివి కోటయ్య భార్య అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి సోమవారం లంకోజనపల్లి గ్రామంలో కోటయ్య భార్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన దర్శి ఎమ్మెల్యే, వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కొరివి మునలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం సీతారాముల కళ్యాణం



**సింగరాయకొండ ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతా సమేత పట్టాభిరామ స్వామివారి కళ్యాణోత్సవం కనుల పండుగగా కమనీయంగా సాగింది. మండలంలోని పాతసింగరాయకొండ గ్రామంలో వేంచేసి ఉన్న సీతా సమేత పట్టాభిరామస్వామి వారిని ప్రత్యేక పుష్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. గత తొమ్మిది రోజుల నుండి విశేష పూజలునిర్వహించారు. సోమవారం 9వ రోజు వేద పండితుల విక్కిరాల లక్ష్మీ నరసింహచార్యులు మంత్రోచ్చరణాల మధ్య సీతారాముల ఉత్సవ మూర్తులును అందంగా అలంకరించి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా అత్యంత వైభవం గా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణనంతరం గ్రామంలో సీతారాముల వారు గ్రామపుర వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామం లో భక్తులు టెంకాయలు, పండ్లు సమర్పించారు. స్వామివారి ఎదురు కోలాటం తో నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# మందుబాబులకు శుభవార్త..!



- పర్మిట్ రూమ్‌కు అనుమతి..? - రోడ్లపైన, ఇల్లు, పొలాల వద్ద మద్యపానం
- స్థానికులు, అధికారుల నుంచి అభ్యంతరం - మందుబాబుల అవస్థలు
- ముందుగా గ్రామాల్లో సిట్టింగ్ రూమ్, తరువాత పట్టణాల్లో ఏర్పాటు

**ఒంగోలు, ప్రభాతవార్త**

మందుబాబులకు మందుతాగడమే పెద్ద సమస్య. వైన్స్ షాపుల్లో దర్జాగా కొనుగోలు చేస్తారు. అక్కడ తాగడానికి నిబంధనలు అడ్డం. రోడ్డు పక్కన, పొలాల వద్దనో తాగుదామంటే బహిరంగ మద్యపానం నేరం. మందుబాబులకు ఇక ఇలాంటి అవస్థలు ఉండవు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లో దర్జాగా పెగ్గు బిగించవచ్చు. ప్రభుత్వ అనుమతితో పర్మిట్ రూములకు రంగం సిద్ధమైంది. త్వరలో అందుబాటులోకి రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. మద్యం షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లు లేకపోవడం వల్ల మందుబాబులు ఇబ్బంది పడుతున్నారు. మద్యం కొనుగోలు చేసి రోడ్డు పక్కన పంట పొలాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, నివాసాల మధ్యలో సేవిస్తూ స్థానికులను ఇబ్బందులకు గురి చేయడం సర్వసాధారణంగా మారింది.కొన్ని మద్యం దుకాణాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా పర్మిట్ రూములు నిర్వహిస్తున్నా మందు బాబులకు ఇబ్బందులు తప్పడం లేదు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూములకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. గత ప్రభుత్వం కూడా సిట్టింగ్ రూములు లేకపోవడం, నాశిరకం మద్యం విక్రయాలతో చాలా మంది అనారోగ్యం పాలయ్యారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం క్వాలిటీ మద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికిసిట్టింగ్ రూములు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని మందు బాబులు వాపోతున్నారు. సిట్టింగ్ రూములు లేకపోవడంతో మద్యం కొనుగోలుపైన ప్రభావం చూపుతుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని అధికారులు చెప్తున్నారు. సిట్టింగ్ రూమ్‌లు వేస్తే మద్యం అమ్మకాలు ఇంకా పెరిగే అవకాశం ఉంటుందని కూడా చెప్తున్నారు. జిల్లాలో 189 మద్యం దుకాణాలు ఏర్పాటు అయ్యాయి. వేలం ద్వారా మద్యం దుకాణాలకు లైసెన్సులు కేటాయించారు. అప్పట్లోనే సిట్టింగ్ రూములకు పర్మిషన్ ఇచ్చి ఉంటే జిల్లాలో సుమారు రూ.10కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని తెలుస్తోంది. దుకాణానికి వచ్చి సిట్టింగ్ రూమ్‌ల ఏర్పాటుకు రూ.5లక్షల ధరగా గతంలోనే ప్రభుత్వం నిర్ణయించింది. కానీ సిట్టింగ్ రూమ్‌లు ఇవ్వడానికి శంసయించారు. కానీ మందుబాబుల్లో వ్యతిరేకతతో పాటు మద్యం అమ్మకాలు మందకోడిగాసాగడంతో గ్రీన్‌సిగ్నల్‌ను ఇవ్వనుంది. కొద్ది రోజుల్లో సిట్టింగ్‌ల రూమ్‌ల ఏర్పాటుకు ప్రయత్నాలు శరవేగంగా సాగుతున్నాయి.

**బార్ యజమానుల్లో వ్యతిరేకత :**

మద్యం దుకాణాల వద్ద సిట్టింగ్ రూమ్‌లు ఏర్పాటు చేస్తే బారుకు వచ్చే వారి సంఖ్య తగ్గుతుందని బార్‌యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాల్లో ధర తక్కువగా ఉండటంతో తినుబండారాలు అందుబాటులో ఉండటం వల్ల బార్‌ల వైపు ఎవరు చూడరని చెప్తున్నారు. బార్‌లలో క్వాటర్‌కి రూ.50నుంచి రూ.75లు అదనంగా వసూళ్లు చేయడం వల్ల మందుబాబులు ఎక్కువ శాతం మద్యం దుకాణాల వైపే చూస్తారని చెప్తున్నారు. కొద్ది రోజుల్లో బార్ లైసెన్సుల గడువు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం బార్‌ల లైసెన్స్‌ల ఫీజులు తగ్గించి వారికి న్యాయం చేసే అవకాశం ఉంటుందన్న ఆశాభావం కూడా వ్యక్తమవుతుంది.

**ముందుగా గ్రామాల్లో అనుమతి :**

బార్‌ల నిర్వాహకుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుగా గ్రామీణ ప్రాంత మద్యం దుకాణాలకు సిట్టింగ్ రూమ్‌ల అనుమతి ఇవ్వనున్నట్లు సమాచారం. కొంత కాలం అనంతరం పట్టణాలకు కూడా సిట్టింగ్ రూమ్‌లు ఏర్పాటు చేసే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు రానున్నట్లు తెలిసింది. సిట్టింగ్ రూమ్‌ల ఏర్పాటుకు అన్ని దుకాణాలకు ఒకే విధంగా రూ.5లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఉంటుందా, లేక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు వేర్వేరు ఫీజులు ఉంటాయా అనే స్పష్టత లేదు. సిట్టింగ్ రూమ్‌ల ఏర్పాటు కోసం కసరత్తు ప్రారంభమైందని తెలుస్తోంది. వరుస సెలవుల వల్ల పర్మిట్ రూమ్‌ల ఏర్పాటు ఆలస్యమైంది. వారం రోజుల్లో సిట్టింగ్ రూమ్‌ల ఏర్పాటుకు ఉత్తర్వులు రానున్నట్లు సమాచారం. గతంలో ఈ ప్రతిపాదన ఉన్నప్పటికి మంత్రి వర్గం నిర్ణయాల వల్ల ఏర్పాటు ఆలస్యమైనట్లు తెలిసింది. సిట్టింగ్ రూమ్‌లు లేకపోవడం వల్ల మద్యం సేవించే వారు ఎక్కడ పడితే అక్కడ సేవించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం త్వరలోనే సిట్టింగ్ రూమ్‌ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

## సమ సమాజ స్థాపన కోసం పోరాడిన బీఆర్ అంబేద్కర్



**ఒంగోలు, ప్రభాతవార్త**

సమ సమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాడిన బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, దార్శనికుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన ఎంతో ముందు చూపుతో ఆలోచించారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఇదే దృక్పథంతో వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో చేసిన కేటాయింపులే దీనికి నిదర్శనమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల కాలనీలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పక్కా గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరమ్మత్తులకు రూ.143 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇందులో ప్రకాశం జిల్లాకు సుమారు 13 కోట్లను ఇచ్చిందని చెప్పారు. ప్రస్తుత అంబేద్కర్ భవనంలో శాశ్వత ప్రాతిపదికన ఫర్నిచర్, మైక్ సిస్టమ్, మరిన్ని ఏసీలు ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. అదే విధంగా అంబేద్కర్ జీవిత చరిత్ర వివరాలతో కూడిన ప్రత్యేక లైబ్రరీని కూడా ఇందులోనే ఏర్పాటు చేసేలా చూస్తానన్నారు. ఒంగోలులో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను కూడా ఏర్పాటు చేస్తానని జనార్ధన్‌రావు ప్రకటించారు. ఆయా విషయాలలో దళిత సంఘాల ప్రతినిధులు చర్చించుకుని తన వద్దకు రావాలని ఆయన చెప్పారు. పేద ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తాను కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, హక్కులు సాధన కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే జిల్లా యంత్రాంగం పని చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అక్షరాస్యత 62 శాతం అని, మహిళల్లో ఇది 53శాతం అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల్లో అక్షరాస్యత మరింత తక్కువగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిస్థితిని మార్చడంతో పాటు బడి బస్సు పిల్లలందరిని బడిలో చేర్పించేలా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టినట్లు చెప్పారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ సంఘాల నాయకులు ప్రస్తావించిన ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, ఎస్సీ, ఎస్టీలలో ఇవి ఎక్కువగా ఉన్నాయని,ఈ పరిస్థితిని సరిదిద్దడంపై యంత్రాంగం దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రను తెలుసుకోలేని వారు భవిష్యత్తును నిర్మించలేరని అన్నారు. అణగారిన ప్రజల జీవితాలలో వెలుగులు నింపేలా సరైన సమయంలో పుట్టిన సరైన మనిషి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. అంబేద్కర్ పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో మరిన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికలు, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మేయర్ మాట్లాడుతూ చట్టాల రూపకల్పనకు, వ్యవస్థల పనితీరుకు ఆధారమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ప్రశంసించారు. అంబేద్కర్ కేవలం దళితులకు చెందిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన అందరి వాడని ఆమె అన్నారు. అణగారిన వర్గాల ఐక్యత, వారి హక్కుల సాధనకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవిత చరిత్రవీడియో గీతాన్ని అతిధులు ఆవిష్కరించి వీక్షించారు. సినిమా థియేటర్లలో ఇంటర్వెల్ సమయంలో ఈ పాటను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జనార్ధన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ బి.చిన్న ఓబులేషు, ఈడీ అర్జున్ నాయక్, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస్ ప్రసాద్, మెప్మా పీడీ శ్రీహరి, ఏపీఈడబ్ల్యూఐడీ ఈఈ భాస్కర్‌బాబు, ఒంగోలు ఎంఈఓ కిషోర్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు నీలం నాగేంద్రం, ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య, తోరతోటి ఆనంద్ మాదిగ, పి.విజయేంద్ర బహుగుణ, కొమ్ము సుజన్ మాదిగ, సీహెచ్ ఆంజనేయులు, సీహెచ్ రవిశంకర్, దారా అంజయ్య, అశోక్‌బాబు, పేరం సత్యం, పొట్లూరి లక్ష్మయ్య, పి.సుభాష్ చంద్రబోష్, టి.అంజయ్య, వై.శశిభూషణ్, కోటి మాదిగ, లింగంగుంట రవికుమార్, బొమ్మతోటి రమణమ్మ, ఆదిమూలపు ప్రకాష్, రఘురాం, పెద్దిపోగు కోటేశ్వరరావు, గొట్టిముక్కల సురేష్, చప్పిడి కోటేశ్వరరావు, చేజర్ల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు. దళిత, గిరిజన సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టరును, ప్రజా ప్రతినిధులను వారు కోరారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. దీనికి ముందుగా హెచ్‌సీఎం సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం కలెక్టరేట్ సెంటర్‌లోని అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.



## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన మాగుంట



**ఒంగోలు, ప్రభాతవార్త**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు మండలం గుండాయపాలెంలోని బకింగ్ హోమ్ కెనాల్‌పై రూ.17 కోట్ల రూపాయలతో రోడ్డు బ్రిడ్జి నిర్మించాల్సిందిగా కోరారు. అలాగే ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా అని ముఖ్యంగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో పశ్చిమ ప్రాంతం బాగా వెనుకబడి ఉందని, కనుక ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించాలని కోరారు.

## ఏపీ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**ఒంగోలు, ప్రభాతవార్త**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సీపీడీసీఎల్ ఒంగోలు డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఏపీ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ 1104 యూనియన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరిబాబు, యూనియన్ నాయకులు డిస్కం అధ్యక్షులు రాచగర్ల సంజీవరావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రాంతీయ అధ్యక్షులు సీహెచ్ హరికృష్ణ, ప్రాంతీయ కార్యదర్శి ఆర్.సంజీవరావు, కందుకూరు డివిజన్ కార్యదర్శి డి.మనోహర్, జయకరావు, ఎంఆర్‌టీ డివిజన్ అధ్యక్షులు రవిశంకర్, కార్యదర్శి కాంతారావు, మార్కాపురం డివిజన్ అధ్యక్షులు మల్లిఖార్జునరావు, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు వహాబ్, కార్యదర్శి వీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. తదుపరి రాష్ట్ర అసిస్టెంట్ ప్రధాన కార్యదర్శి మాగులూరి శ్రీనివాసరావు పదవీ విరమణ సన్మానం జరిగింది.

## వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

- అంబేద్కర్‌కు నివాళులర్పించిన బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మ, చుండూరి



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఇన్‌ఛార్జ్ చుండూరి రవి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ దళిత, బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షులు కాకుమాను రాజశేఖర్, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్, మాజీ ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెప్మా మహిళలకు రుణ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య



**చీరాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముక్కోనపు పార్కు దగ్గర భారీ బహిరంగ సభ నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుక సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ 138 మెప్మా మహిళా సంఘాలకు నాలుగు కోట్ల 40 లక్షల రూపాయలను రుణం అందజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర మైక్రో ఆర్ట్ చేసిన మహితా ని అభినందించిన ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, మున్సిపల్ కమీషనర్‌రషీద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ - కరణం వెంకటేష్



**చీరాల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం నేటి సమాజానికి ఆదర్శ నీయమని వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కరణం వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలకు ఓటు హక్కు ద్వారా సమాజంలో సమానత్వం కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వాతంత్ర్య ఫలాలతో పాటు చట్టాల ద్వారా సమాన హక్కులు కల్పించారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోనిగల జైసన్‌బాబు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం

**బల్లికురవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ప్రకృతి ప్రకోపానికి అన్నదాత ఏదో విధంగా నష్టాలను చవి చూస్తూనే ఉన్నాడు. ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షం మండలంలోని మొక్కజొన్న రైతుల పాలిట శాపంగా మారింది. కండే దశలో ఉన్న మొక్కజొన్న పూర్తిగా నేలకు ఒరిగింది. పంట ఎందుకు పనికి రాకుండా పోయే పరిస్థితి నెలకొంది. మండలంలోని వి.కొప్పెరపాడు,వైదన,కూకట్లపల్లి,గొర్రెపాడు,ఎస్ఎల్ గుడిపాడు, కొమ్మినేని వారిపాలెం, బల్లికురవ, కొత్తపాలెం, గుంటుపల్లి, కొమ్మనేనివారిపాలెం, కొప్పెరపాలెం, గ్రామాలలో మొక్కజొన్నను అత్యధికంగా సాగు చేస్తారు. ఎక్కువ శాతం రైతులు మొక్కజొన్న నూర్పిడీలు ఇప్పటికే పూర్తి చేసుకోగా, ఆలస్యంగా సాగు చేపట్టిన మొక్కజొన్న రైతుకు మాత్రం నష్టాలు తప్పలేదు. ఎకరాకు 30 వేల రూపాయలు వరకు పెట్టుబడి, పెట్టామని,పంట పూర్తిగా పడిపోవడంతో ఒక్క రూపాయి కూడా చేతికందే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం బాసటగా నిలవాలని కోరుతున్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**వెలిగండ్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన వెలిగండ్ల గ్రామంలో జరుగుతున్న పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు వెలిగండ్ల పోలీసుల ఆధ్వర్యంలో గన్నవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రావి శ్రీనివాసులు సహకారంతో మజ్జిగపంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్సై జిలాని భాష మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎండ కారణంగా అసౌకర్యం కలగకూడదని తమ వంతు కృషి చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో రైటర్ అచ్చిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లిని కలిసిన వైసిపి జిల్లా ఇంటలెక్చువల్ బృందం

**పెద్దారవీడు, ఏప్రిల్ 14 ,ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపి కేంద్ర కార్యాలయం ఒంగోలు నందు నియోజకవర్గ వైఎస్సార్సీపి ఇంటలెక్చువల్ అధ్యక్షులతో వైఎస్సార్సీపి ఇంటలెక్చువల్ జిల్లా అధ్యక్షులు అంగిరేకుల ఆదినారాయణ సోమవారం సమావేశం నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో పార్టీ ఏ విధంగా నియోజకవర్గఆలలో ప్రజా సమస్యలమీద ప్రజల తరపున అండగా ఉంటూ పరిష్కార దిశగా చేపట్టవలసిన చర్యలు, పార్టీ పటిష్టత తదితర విషయాలపై విస్తృత సమావేశం నిర్వహించడం జరిగిందని ఆదినారాయణ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వైఎస్సార్సీపి ఇంటలెక్చువల్ అధ్యక్షులు అంగిరేకుల ఆదినారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా జడ్‌పి ఛైర్మన్ వెంకాయమ్మలను మర్యాదరపూర్వకంగా కలిసి త్వరలో మండల, గ్రామస్థాయి కమిటీలు నిర్వహజంచి జిల్లాలో పార్టీని బలోపేతం దిశగా తీసుకెళ్ళాలని సూచించారు.

## దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**గిద్దలూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని కొమరోలు బస్టాండ్ సెంటర్లోగల దివ్య ఫ్లెక్సీ ప్రింటింగ్ నందు సోమవారం చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు కామూరి శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి, ఏసురాజు, చిన్నబాబు, కిరణ్, కిశోర్, సుమన్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపేటలో పుర్రెతో క్షుద్రపూజలు.. భయాందోళనలో ప్రజలు..

**గిద్దలూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



గిద్దలూరు మండలం కొండపేట గ్రామ సమీపంలో సోమవారం క్షుద్రపూజలు కలకలం రేపాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిమ్మకాయలు, ముగ్గు, కుంకుమతోపాటు మనిషి పుర్రెను ఉంచి క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్షుద్రపూజలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

**గిద్దలూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయం ఆవరణంలో ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపకశాఖ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గిద్దలూరు అగ్నిమాపక శాఖ కార్యాలయం ఎస్సై తోట హరిబాబు సోమవారం తెలిపారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాల ప్రారంభం సందర్భంగా ఎస్సై తోట హరిబాబు మాట్లాడుతూ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు నిర్వహించనున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అగ్నిమాపక శాఖ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**రాచర్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని రాచర్ల మండల దళిత నేతలు నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎనలేని కృషిచేశారన్నారు. అంటరానితనాన్ని రూపుమాపి తన రాజ్యాంగం ద్వారా అందరు సమానమేనని చాటిచెప్పిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అన్నారు. నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్రాలు ఆయన పుణ్యమేనని ఆయన అన్నారు. రాజ్యాంగంలో ఆయన పొందుపరిచిన హక్కులు నేడు సమాజానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో మనం చూస్తున్నామని వాటి సాధనకు మనం కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన అభ్యుదయవాది అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగం ఉన్నంతవరకు అంబేద్కర్ మనతోనే ఉంటారని ఆయన ఆశయాలను ఆచరణలో పెడితే మనం కూడా మహనీయులమేనని అన్నారు. ఆయన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధి సేవ మన హక్కుల సాధనకోసం మనవంతు కృషిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి, దళిత సంఘాల ముఖ్యనేత డాక్టర్ పోతిపోగు జకరయ్య బాబు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు సోమవరపు ఆరోగ్యం, పరదేశి రాజశేఖర్, చిట్టెం భాస్కర్, కత్తి అనోజి రావు, బొడ్డు జాషువా, ఇమ్మానియేల్, గుర్రం డానియేల్, చిట్టెం ఆరోగ్యం తలపాటి సుధాకర్, మండల నాయకులు కటిక యోగానంద్, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, పఠాన్ సనావుల్లా ఖాన్, దప్పిలి కాశిరెడ్డి, ఉలాపు శంకర్ నాయుడు, భూపని కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తండ్రి వర్ధంతి వేడుకకు హాజరైన ఉగ్ర

**పామూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**




దర్శి మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తండ్రి మద్దిశెట్టి శ్రీనివాసులు 25వ వర్ధంతి సందర్భంగా లక్ష్మీనరసాపురంలోని వారి స్వగ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మద్దిశెట్టి రవి, ఫేస్ కాలేజీ అధినేత మద్దిశెట్టి శ్రీధర్, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, మాల్యాద్రి, డాక్టర్ గద్దె ఏడుకొండలు, పాలపర్తి వెంకటేశ్వర్లు, నర్సింగు పోతుల వీరయ్య, ప్రముఖులు హాజరై మద్దిశెట్టి శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అంబేద్కర్ అందించిన అతి పెద్ద ఆస్తి భారత రాజ్యాంగం


- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి
- ఏడాదిలోపు అద్దంకిలో లైబ్రరీని ఏర్పాటుకు హామి ఇచ్చిన మంత్రి

**అద్దంకి,బల్లికురవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



భారతీయులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన అతి పెద్ద ఆస్తి రాజ్యాంగమేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం నాడు అద్దంకిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. నియోజకవర్గంలోని నంబూరువారి పాలెంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించే శక్తి కేవలం ఒక్క చదువుకు మాత్రమే ఉందని అన్నారు. దీనిని గుర్తించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లండన్ యూనివర్సిటీల్లో పెద్ద చదువులు చదివి దేశం గర్వించే స్థాయికి ఎదిగారని అన్నారు. సమాజం అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా నిలిచిందని అన్నారు. అంబేద్కర్ చదువుకు పెద్ద పీట వేసినట్లు తెలిపిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, వచ్చే ఏడాది కల్లా అద్దంకి నియోజకవర్గంలో అంబేద్కర్ పేరిట లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ఎన్నో దేశాల వారికి మార్గదర్శిగా ఉందని మంత్రి గొట్టిపాటి వివరించారు. దేశం గర్వించదగ్గ నాయకుల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒకరని మంత్రి గొట్టిపాటి తెలిపారు. జాతీయ నాయకుడైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఏ కులానికో, మతానికో ఆపాదించడం సరికాదని అన్నారు. ఆయన అనుసరించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తహశీల్దార్ చరణ్, ఈఈ మస్తాన్‌రావు, కమీషనర్ డి. రవీంద్రర్, స్టాలిన్ మాస్టార్, కిరణ్ కుమార్, తహశీల్దార్ ప్రభకరరావు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు, వీరాంజనేయులు, తదితరులు వున్నారు.

### విగ్రహాన్ని ఆవిష్కరించిన విజయ్ కుమార్



మండలంలోని కొండాయపాలెం గ్రామం లో సోమవారం సాయంత్రం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఆదర్శం అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్‌కు అద్దంకి నియోజకవర్గ జనసేన సోషల్ మీడియా కన్వీనర్ పొదిలి సాంసంగ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ స్లోగన్లతో ఘన స్వాగతం పలికారు.

### వెలిగండ్లలో...



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్యాంకు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా, సర్పంచ్ తాతపూడి సురేష్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు మోటాటిసుబ్బారెడ్డి,బద్రి,ఎమ్మార్పీఎస్ నాయకులు జీపీ రాజు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### మార్కాపురం రూరల్‌లో...



భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణం కోర్టు సెంటరు, ఆర్టీసీ బస్టాండ్, వివిధ ప్రధాన కూడళ్ళ నందు గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు రాజకీయప్రముఖులు, నాయకులు,ప్రజా సంఘాలు, బహుజన వాదులు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ సంఘ నాయకులు, ఉద్యోగ సంఘాలు పాల్గొని ముందుగా పూలమాలలు వేసి జోహార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నినాదాలతో ఘన నివాళులర్పించారు. 134వ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉదయం 9గంటల సమయంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబు, మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, షంషీర్ అలీ భేగ్, మున్సిపల్ ఛైర్మన్ బాల మురళి కృష్ణ, వైఎస్సార్సీపి నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మార్కాపురం నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇన్చార్జి న్యాయవాది సయ్యద్ జావీద్ అన్వర్, కాంగ్రేస్‌పార్టీ నాయకులు నూతలపాటి దేవరాజ్,జహీర్, కోటినాయక్, షరీఫ్, శీలం రామకృష్ణరెడ్డి, షేక్ ఇస్మాయిల్, జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్, పేరూరి రమేష్, ఖాశింవలి, పాపయ్య, షేక్ తాజ్ హుస్సేన్, చందు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్‌లో...



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎంపి పుల్లయ్య, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎంపి పుల్లయ్య మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగంగా వర్థిల్లడం వెనుక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతో ఉందని కొనియాడారు.

### జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ...

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, అంతర్జాతీయ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా సోమవారం కళాశాల ప్రాంగణంలోగల అంబేద్కర్ భవన్ నందుగల బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజబాబు, డీన్ డాక్టర్ ఎం మస్తానయ్య, వివిధ విభాగాధిపతులు పూలమాలలతో ఘనంగానివాళులర్పించారు. కళాశాల సాంకేతిక సలహాదారు మరియు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సరేష్ తమ సందేశంలో సమసమాజ స్థాపికుడు దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికివే మా ఘన నివాళులు. అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాల కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ లైఫ్ హిస్టరీ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఐటిఐ ప్రిన్సిపాల్ జోసఫ్, పిపి నాయక్, వైవి ఆది సత్యనారాయణ, సురేష్ కుమార్, అనీల్,వివిధ విభాగాధిపతులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు వాలెంటీర్లు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### కృష్ణచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ...

కృష్ణచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం క్యాంపస్‌లోని డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాలులో సోమవారం ఉదయం 10.30గంటలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వరనయంలో నిర్వహించగా అంబేద్కర్‌చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనీల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి యువతికి ప్రేరణగా నిలవాలన్నారు. విద్య, సమానత్వం, స్వేచ్ఛను ప్రతిఒక్కరు అందించుకోవాలన్న ఆయన కలను నెరవేర్చే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సేవలను గుర్తిస్తూ ప్రతిసంవత్సరం ఈ జయంతిని జరుపుకోవడం గర్వ కారణమని పేర్కొన్నారు. విద్యార్థులు పాల్గొని, అంబేద్కర్ జీవిత సందేశాలను ప్రతిపాదిస్తూ ప్రసంగాలు,పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించఆరు. కార్యక్రమం చివరలో అన్ని వర్గాల వారు కలిసి ఆయన ఆశయాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర వహించిందని కళాశాల వర్గాలు తెలియజేశారు.

### గిద్దలూరులో...



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య,గణతంత్ర, లౌకిక రాజ్యాంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘ మన్నారు. దేశానికి ఆయనఅందించిన సేవలు నిరూపమానమని, అసమానతలు లేనిసమాజం కోసం ఆయన అణునిత్యం పరితపించా రన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశంపార్టీఎస్సీ సెల్ నాయకులు,పట్టణకౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ...



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు వైసిపి ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నగర పంచాయితీ వైసిపి అధ్యక్షులు, 13వ వార్డు కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, మండల వైసిపి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం గిద్దలూరు పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం సమీపంలోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల వైసిపి నాయకులు, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి నాయకులు ఆధ్వర్యంలో...



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని క్లబ్ రోడ్డులోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యాంగంగా వికసించడంలో అంబేద్కర్ గొప్ప కృషి అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ పాల్గొని దేశానికి ఆయన అందించిన సేవలు నిరూపమానమని, అసమానతలు లేని సమాజం కోసం అణునిత్యం పరితపించిన వ్యక్తిఅంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రజా సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వంపాలన సాగిస్తోందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అర్ధవీడులో...



భారత రాజ్యాంగ రూపశిల్పి, ప్రజాస్వామ్య పరిరక్షకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అర్ధవీడులోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుదర్శన్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుదర్శన్ యాదవ్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయాల కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### యర్రగొండపాలెం రూరల్‌లో...




రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను యర్రగొండపాలెం పట్టణంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎత్తి సామాజిక సమరసతకు నేతృత్వం వహించిన సమరుడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే భారతదేశం ఏకతాటిపై నడుస్తుందన్నారు. సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న అంబేద్కర్ భావాలకు మరణం లేదని వ్యాఖ్యానించారు. అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి ఉద్యమాలకు దిశానిర్దేశాలను చూపిన స్ఫూర్తిప్రధాత అని కొనియాడారు. స్వాతంత్ర భారతావని సామాజిక స్వరూపాన్ని అవగతం చేసుకొని భావిభారతం ఎలా ఉండాలో రాజ్యాంగం రచన ద్వారా ముందే నిర్దేశించిన దార్శనీయకుడు ముందుతరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత నాయకుడు అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితో అందరం ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, సీనియర్ నాయకులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి, యర్రగొండపాలెం సర్పంచ్ అరుణాబాయి, మెగుళ్ళపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, గురిజెపల్లి సర్పంచ్ ఫిలిప్, గంజివారిపల్లె స్వర్పంచ్ సుబ్బారెడ్డిలతోపాటు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లీం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో...



వక్ఫ్ సవరణ చట్టాని వ్యతిరేకిస్తూ ముస్లీం యూత్ సొసైటీ వినూత్న నిరసనకు తెరలేపింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో వక్ఫ్ అమెండ్మెంట్ 2025 ఆమోదం పొందిన బిల్లును వ్యతిరేకిస్తూ బముజన ఐక్యవేధిక నాయకులతో కలిసి యర్రగొండపాలెం పట్టణ బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు. ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని పలు సంఘాలకు చెందిన నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా అంబేద్కర్‌విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముస్లీం సంఘ నాయకులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 26, 28ద్వారా పొందిన ముస్లిం సమాజ మత స్వేచ్ఛ హక్కును హరిస్తూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లును ఆమోదం చేయడం జరిగిందన్నారు. ముస్లిం సమాజానికి నిరుపేద ముస్లింల అభివృద్ధి కోసం కేటాయించిన వక్ఫ్ ఆస్తులను ఈవిధంగా నల్ల చట్టాల ద్వారా హరించడం చాలా దారుణమన్నారు. ఈ నల్లచట్టాలను వెంటనే ఎత్తివేయాలని, ముస్లిం సమాజానికి న్యాయం చేయాలని, రాజ్యాంగ వ్యవస్థను కాపాడాలని ఆయన డిమాండ్‌చేశారు.సిపిఐ నాయకులు కృష్ణగౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో అందరూ సమానత్వంగా మత స్వేచ్ఛని హక్కును కలిగి ఉండే విధంగా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ రాజ్యాంగ వ్యవస్థను పాటించకుండా ముస్లిం హక్కును హరించే దుర్మార్గపు చర్యను రాష్ట్ర పాలకులు సమర్ధించడంపై దుయ్యబట్టారు. భారతదేశం అన్ని మతాల సమ్మేళనమని, స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినా ఇంకా స్వేచ్ఛ లేకఉండా జీవించడం చాలా బాధాకరమని అన్నారు. ముస్లిం సమాజంపట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్నవివక్షతను ఖండించారు.నిరుపేద ముస్లింలకు అన్యాయం చేసే విధంగాఉన్నటువంటి వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకులు మెడబలిమి వెంకటేశ్వర్లు, జిల్లా బిసినాయకులు బి వెంకటేశ్వర్లు,జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుమ్మా రాజయ్య, ముస్లీం నాయకులు షేక్ సత్తార్,షేక్‌ఆరీఫ్, సయ్యద్ ముక్తియార్,బాషా, షేక్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### కొరిశపాడులో...



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కొరిశపాడు మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేకకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిపి ప్రసన్నకుమారి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోవెలుగుఎపిఎంమాణ్యిరావు,టిడిపిసీనియర్‌నాయకులు మస్తాన్‌రావుతోపాటు పలువురు విఏఒలు, నాయకులు పాల్గొన్ని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలోని అన్నీ గ్రామాలలో ఘనంగా జరిగాయి.

### జె.పంగులూరులో ...

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపిడిఒ కె. సర్వాపరాణి అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఎస్‌సి కాలనీలో కూడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, కె.సుమంత్, ఎ.ఈ. జి.హనుమంతరావు, ఎపిఒ సంతోషం,పంచాయతీ కార్యదర్శి బి.రాంబాబు, రామారావుతో పాటు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల విందుగా సాగిన స్వామి వారి రథోత్సవం



**రాచర్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామిక్షేత్రంలో శ్రీ స్వామివారి దివ్య రథోత్సవం సోమవారం కన్నుల విందుగా సాగింది. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు స్థానిక కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వైభవంగా నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైభవంగా నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. అర్చక స్వాములు శ్రీ స్వామివారి ఉత్సవ దేవేరులను రథంపై ఉంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి రథోత్సవాన్ని సాగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబా, రాచర్ల మండల టిడిపి అధ్యక్షులు కటిక యోగానంద్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గోపిరెడ్డి జీవనేశ్వరరెడ్డి, స్థానిక నాయకులు జెట్టి వెంకటేశ్వర్లు, కన్నసాని గోపాలరావు, బొల్లవరం ఆదినారాయణ, సిద్దం పెద్ద నరసింహులు, పుట్ట బాలకృష్ణ, ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ బి నాగమల్లేశ్వరరావు, ఆలయ సిబ్బంది సండ్రా రాజేశ్వరరావు, సంకుల లక్ష్మయ్య, దండు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. గిద్దలూరు రూరల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె సురేష్, జె రామకోటయ్యల ఆధ్వర్యంలో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## మంగమ్మతల్లి సమేత గరటయ్య స్వామి తిరునాళ్ల

**- సందర్శించిన కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్**



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మంగమ్మపల్లి గ్రామంలో శ్రీ మంగమ్మ తల్లి సమేత గరటయ్య స్వామి వార్ల తిరునాళ్ళ మహోత్సవాలు సందర్భంగా సోమవారం డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అక్కడికి చేరుకొని తిరునాళ్ల ప్రదేశాన్ని సందర్శించి ఆ ప్రాంతంలో చేపట్టాల్సిన బందోబస్తు, ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ వెంట కనిగిరి సీఐ షేక్ ఖాజా వలి, ఎస్సై కే.మాధవరావు, స్టేషన్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్, పరీక్ష కిట్స్ పంపిణీ



**సంతనూతలపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని అంబేద్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మార్పుడి పాపారావు విద్యార్థులకు స్వచ్ఛందంగా అందించిన ప్యాడ్స్, పరీక్ష కిట్స్ ను విద్యార్థులకు సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, హెచ్‌ఎం టి.విద్యశ్రీ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఎం.ఫణీంద్ర తదితరులు పంపిణీ చేశారు. తన తండ్రి కోటయ్య జ్ఞాపకార్థం ఉపాధ్యాయులు ఎం.పాపారావు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ కాపీలు, ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్స్, షార్ప్‌నర్స్ తదితర పరీక్ష కిట్స్‌ను స్వచ్ఛందంగా అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ఫోర్స్ నాయకులు దారా ప్రకాశ్, మార్పుడి రామాంజనేయులు, పాలేటి లక్ష్మీ నారాయణ, బల్లికురవ అనిల్, వేణు, దర్శి ప్రేమ్ చంద్, సుదర్శన్ తేజ, ఎం.వెంకటేష్, పి.సురేష్, ఎస్.నరసయ్య, ఏ.అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**- మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్**




**మద్దిపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

న్యాయవేత్తగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా సంఘ సంస్కర్తగా అంబేద్కర్ ప్రజాధరణ పొందిన వ్యక్తి అని, కుల వ్యవస్థపై ఎన్నో పోరాటాలు చేసి అస్పృశ్యత నివారణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, కుల వివక్ష లేని సమాజం కోసం అంబేద్కర్ అనునిత్యం పరితపించాడని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా విద్య, వైద్యం పరిశ్రమలు, వ్యవసాయం, ప్రభుత్వ రంగాలలో కొనసాగేలా పొందుపరిచారని, కుల వ్యవస్థ కారణంగా తరతరాలుగా అస్పృశ్యతకు అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య, ఉపాధి రంగాలలో కల్పించిన రిజర్వేషన్లు నేడు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్ పేర్కొన్నారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక నటరాజ కళా కేంద్ర ఆవరణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయా పార్టీల నాయకులు, ప్రజా దళిత సంఘాల నాయకులు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో గ్రామాల్లోని సచివాలయాల నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్ మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రజల అవసరాల నిమిత్తం సవరణ చేసేందుకు అవకాశం కల్పించారన్నారు. మండల పరిషత్ సమావేశాలు నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కోసం పరిశ్రమలో, ప్రభుత్వ రంగంలో ఉంచితే నేటి బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుండటం తద్వారా రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు చేస్తోందని ఆమె అన్నారు. స్థానిక ఎస్సీ హాస్టల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారి టి.నారాయణ మాట్లాడుతూ నేడు సమాజం అసమానతలు తొలగిపోవడానికి ప్రధాన కారణం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగం ద్వారా పరిష్కరించబడ్డాయని ఆయన అన్నారు. నేటి సమాజంలో ఆర్థిక వెనుకబాటుతనం అనేది స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా కూడా కొనసాగుతున్నదే ఉందని దాని నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు కార్మిక సంఘాల నాయకులు, మండలం కేంద్రంలోనూ ఆయా గ్రామాలలోనూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మండవ జయంతిబాబు, టీడీపీ నాయకులు ముత్తెనవేణి రామలింగం, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకటరావు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బెజవాడ రాము, స్థానిక ఎంపీడీఓ ఎస్‌వి ప్రసాద్, ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో ప్రభుత్వ పాలన


**- అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే ఏలూరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని అన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్ర్యోద్యమ వీరుడిగా దేశానికి ఆ మహనీయుడు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తామని, పేదల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికి ఆదర్శప్రాయమైందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా విలసిల్లుతుందంటే అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు.

### పెద్దారవీడులో...



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జి.రామనారాయణ రెడ్డి, దుగ్గెం డేనియల్, పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టం వెంకటేశ్వర్లురెడ్డి, గొట్టం ప్రతాపరెడ్డి, గొట్టం రామాంజనేయరెడ్డి, కొలగట్ల శివారెడ్డి, పాదుగుల వెంకటేశ్వర్లురెడ్డి, గుండారెడ్డి కృష్ణారెడ్డి, బుక్క సత్యనారాయణ, కొలివర సాయి, గాజులపల్లి శ్రీను, గాజులపల్లి నారాయణ, వేశపోగు జయరావు, వేశపోగు పోలురాజు తదితరులు పాల్గొన్నారు.


## పిఏఎఫ్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు




**కంభం రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

పీపుల్స్ యాక్షన్ ఫోరం (పిఏఎఫ్) ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏఎఫ్ ఉపాధ్యక్షులు కత్తపల్లి విజయ్‌క కుమార్ అధ్యక్షతన స్థానిక కందులాపురం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ కూడలి నుండి ఉదయగిరి బృందావనం ఫంక్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి డాక్టర్ కె బాబురావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఇందుపల్లి శామ్యూల్ ఆనంద్‌కుమార్, పిఏఎఫ్ జాతీయ అధ్యక్షులు పులుగుజ్జు సురేష్ తదితర ప్రముఖులు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడుతూ మతోన్మాదం పెరుగుతున్న ఈ కాలంలో మన దేశ సమైక్యతను రక్షించుకోవాలంటే రాజ్యాంగమే మన ఆశయమని ఇది ఒక పుస్తకమే కాదని ప్రతిఒక్కరి జీవితంలో భాగమై ఉండాలని అన్నారు. రాజ్యాంగం మార్పులకు చట్టపరమైన క్రమాన్ని పాటించకుండానే దానిని ధ్వంసం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. వక్ఫ్ చట్టం 2024ను తక్షణం రద్దు చేయాలని మతమార్పిడి నిరోధక చట్టాల ద్వారా దళిత, ఆదివాసీ క్రైస్తవులను లక్ష్యం చేస్తూ జరుగుతున్న హింసను ఆపాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ లాయర్ ఉదయగిరి మల్లిఖార్జున, కంభం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అక్బర్, పిఏఎఫ్ నాయకులు బింగి బుజ్జి, యుద్ధనపూడి నవీన్, శేఖర్, చాట్ల పవన్, సిహెచ్ పేతురు, చేబ్రోలు ఇజాజ్, తిరుపతి వినోద్, చల్లగాలిరాజు, ఓబయ్య, వినుకొండ ప్రభాకర్, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి నామాల ప్రతిష్ఠ



**బల్లికురవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ఓం నమో వెంకటేశాయా నామ జపంతో బల్లికురవ కూడలి మార్మోగింది. సోమవారం కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని నామాల ప్రతిస్థాపన మహోత్సవం సందర్భంగా శ్రీనివాసుని నామ జపంతో భక్తజనం పులకించిపోయారు. బల్లికురవ, అద్దంకి రహదారిలో గ్రామదేవత పోలేరమ్మ ఆలయ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ఈ నామాలను ప్రతిష్టింపచేశారు. రాజాపేట సిద్దాంతి పర్యవేక్షణలో వేద పండితులు కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన హోమగుండం సమీపంలో పలువురు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని పులకించిపోయారు. మహూర్త సమయానికి ఉదయం 11.25 నిమిషాలకు ఘనంగా ప్రతిష్ఠ నిర్వహించారు. గ్రామంలోని యువతుల కేరింతలు, భక్తజనం వెంకటేశ్వరుని నామం పులకింతలతో ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. బల్లికురవ, కొత్తపాలెం, గుంటుపల్లి, అంబడిపూడి, నక్కబొక్కలపాడు, చెన్నుపల్లి, కొండయ్యపాలెం, గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారన్నారు. అన్నసంతర్పణతో పాటు, సాయంత్రం వేళ కోలాట బృంద ప్రదర్శన కూడా కొనసాగింది.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**కొనకనమిట్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళిత, బలహీన వర్గాల వారు ముందుకు సాగాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని తహశీల్దార్ ఆవుల సురేష్ అన్నారు. స్థానిక ఎస్సీ వసతి గృహంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన సేవలను కొనియాడారు. ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగానే అట్టడుగు వర్గాలు వారు రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీశ్రీదేవి, మండల పరిషత్ సూపరింటెండెంట్ రహీం, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వో జానయ్య, పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు. తొలుతఅంబేద్కర్‌చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు.

### వాగుమడుగు సచివాలయంలో ...

మండలంలోని వాగుమడుగు సచివాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌బూదాలకమలాకర్‌రావు, గ్రామకార్యదర్శి ఎం.నరసింహారావు , నాయకులు ఏ.బుజ్జి, ఎం.బాలకోటయ్య, రమణయ్యపాల్గొన్నారు.

### నాగంపల్లి ఎస్సీ కాలనీలో ...

నాగంపల్లి ఎస్సీ కాలనీలో చినమనగుండం ఎంపీటీసీ కొంద్రు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

### ఇరుసలగుండంలో ...

మండలంలోని ఇరుసలగుండం ఎస్సీ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగాజయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీటీసీ కరేటి నాగలక్ష్మి రామకోటేశ్వరరావు, గ్రామ పెద్దలతో కలిసి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీటీసీ కరేటి నాగలక్ష్మి రామకోటేశ్వరరావు, గ్రామ పెద్దలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పెద్దారికట్ల ఎస్సీ కాలనీ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### పెద్దదోర్నాలలో...



భారత రాజ్యాంగ నిర్మాత, స్వాతంత్రోద్యమ నేత, సంఘ సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెద్దదోర్నాల్లో సోమవారం టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నటరాజ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బట్టు సుధాకర్‌రెడ్డి, ఈ దేవయ్య, చంటి మౌలాలి, షేక్ మంజూర్, వినుకొండ, దీవెనయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో...



పెద్దదోర్నాల బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దోర్నాల మండల నాయకులు పాల్గొన్నారు.

### వైకాపా ఆధ్వర్యంలో...




యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పెద్దదోర్నాల వైకాపా మండల శాఖ అధ్యక్షుడు ఘంటా వెంకట రమణారెడ్డి పర్యవేక్షణ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు సోమవారం పెద్దదోర్నాల నటరాజ్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా దోర్నాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

### సంతనూతలపాడులో...



సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో మండల బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు బాలినేని కళ్యాణ్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాఉ. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఈ సందర్భంగా కళ్యాణ్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేసు రాంబాబు, బాలినేని చెంచురెడ్డి, మిడసల మహేంద్ర, శేషయ్య, కాశీం, నరేష్, వీర శేఖర్‌రెడ్డి, రమణ, సురేష్, దేవేంద్ర, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో...



అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల ఎస్సీ సెల్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు అధ్యక్షత వహించగా కార్యక్రమాన్ని మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మొదట అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా టీడీపీ నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, మాజీ ఎంపీపీ వివరం గోవిందు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను వీరు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకపాడు గ్రామ అభివృద్ధి నాయకులు కే.చిన్నారావు, మండల టీడీపీమహిళా సంఘ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండలటీడీపీ బీసీఎల్ అధ్యక్షులు ఆర్‌వి సురేష్‌బాబు ,మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, టీడీపీ నాయకులు వి.తిరుపతిస్వామి, పి.నారాయణ స్వామి చౌదరి, ఎస్.శ్రీరామమూర్తి, చిట్టంశెట్టిశ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాస రావు, ఆళ్ల అవినాష్, ఎన్.మీరయ్య, బొడ్డపాటి చంద్రశేఖర్, మూలే వెంకటేశ్వరరెడ్డి, పి.రాంబాబు, ఎస్.యూన్సీ, సీహెచ్ వెంకట సుబ్బయ్య, పోలిశెట్టి ఉమా, రాందాసు, అంకంశెట్టి, జిల్లా బీజేపీ నాయకులు సంకెసుబ్బారావు, మండల టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు అట్లూరిఅశోక్, కోతి కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, వి.కోటేశ్వర రావు, ఇస్తల్ల శ్రీనివాసరావు, పి.బుజ్జి, మార్పుడి అంజయ్య, జనార్ధన్, చేజర్లయ్య, ఎస్.కొండలరావు, నాగరాజు, రాంబాబు, యల్లమంద, పాలపర్తి శ్రీనివాసరావు, ఎం.చిరంజీవి, నంద్యాల శ్రీనివాసరావు, ఏ.బిక్షాలు, తదితరులుఅంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వీరు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### అద్దంకి ,మణికేశ్వరం బిజెపి ఆధ్వర్యంలో...



బిజెపి ఆధ్వర్యంలో మణికేశ్వర గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి బిజెపి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా బిజెపి నూతన అధ్యక్షుల కొండమూరి బంగారుబాబు, పర్చూరు శ్రీనివాసరావు, ఈదా చిన్న శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి యలమందరావు, ఎం. సుబ్రమణ్యం, ఎం. శేషగిరి, తోపాటు పలువురు పాల్గొన్ని అంబేద్కరకు ఘనంగా నివాళులర్పించారు.

### నంబూరివారి పాలెంలో ...


స్థానిక నంబూరివారి పాలెంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.ప్రభాకరరావు పాల్గొన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండారు అనందరావు, బౌజంకు నాగరాజు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, చింతా హరిబాబు తదితరులు వున్నారు.

### అద్దంకిలో...




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ గ్రామన పార్టీలతో నిమిత్తం లేకుండా, అందరూ సమైఖ్యంగా రాజ్యాంగ నిర్మాత జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగ్లారోడ్డలోని అంబేద్కర్ విగ్రహానికి ఎసిఎస్ఎస్ టిబిసి మైనార్టీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయా నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో కూడ రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బొమ్మనంపాడు గ్రామంలో కూడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక నంబూరివారిపాలెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోపాటు స్థానిక నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ కార్మికసంఘ నాయకులు, యుటిఎఫ్ నాయకులు, మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులరి ంచారు.

### వైసిపి కార్యాలయంలో...




డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం వైసిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వైసిపి నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానెం చిన్న హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి, జిల్లా నాయకులు జ్యోతి హనుమంతరావు, పట్టణ అధ్యక్షులు కాకాని రాధకృష్ణ మూర్తి, రైతు విభాగ జిల్లా అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి, భువనేశ్వరి, ఉడత్తు సురేష్, సుబ్బారావు, వడ్లవల్లి అంజనేయులు, పరిమి ప్రసాద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అద్దంకి రూరల్ (సంతమాగులూరు)లో...



అంబేద్కర్ జీవిత చరి త్ర భారత దేశంలో ప్రతి ఒక్కరికి తెలియాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి పేర్కొన్నారు. సంతమాగులూరు మండలం ఏల్చూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను సోమవారం బత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యాలయానికి విచ్చేయసిన పద్మావతి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మరియు బోధన ,బోధనేతర సిబ్బంది విద్యార్థినిలతో కలసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బత్తుల పద్మావతి మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను విద్యార్థినులకు వివరించారు.

### కనిగిరిలో...




కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జీ దద్దాల నారాయణయాదవ్ నేతృత్వంలో భారత రాజ్యాంగ రూపశిల్పి, దళిత బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతినిసోమవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు వెలుగునిచ్చిన మహనీయుడు అట్టడుగు వర్గం నుంచి వచ్చి ప్రపంచ స్థాయి మేధావిగా ఎదిగిన ఆదర్శప్రాయుడు, ఆయన జీవితం యువతకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. అలాగే జగనన్న ప్రభుత్వ పాలన అంబేద్కర్ ఆశయాల పట్ల గౌరవాన్ని చూపించిందని, విజయవాడలో 206 అడుగుల స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఏర్పాటు చేయడం ఆ దృక్పధానికి నిదర్శనమన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. జయంతి సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేసి ప్రజలకు వితరణ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, దంతులూరి ప్రకాశం, పెరుగు మురళీకృష్ణ, చింతగుంట్ల సాల్మన్ రాజ్, రాచపూడి మాణిక్యాలరావు, పోలు జయరామిరెడ్డి, సిరువ గోవర్ధన్‌రెడ్డి, వైఎం సరిత, పులి శాంతి, తమ్మినేనిసుజాత, కటికల వెంకటరత్నం, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కామిశెట్టి దీప, ఏ.నాగమణి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, ఆవులకృష్ణారెడ్డి, పల్నాటిభాస్కర్‌రెడ్డి, పులి శ్రీనివాసులురెడ్డి, షేక్ లతీఫ్, రమణారెడ్డి, చింతం శ్రీనివాసులు, నరాల కొండారెడ్డి, షేక్‌జిలాని, దాసరి మాల్యాద్రి, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీరామ సతీష్, షేక్ నాయబ్ రసూల్, గూడూరి అబ్రహం, సంగటి మహేంద్రరెడ్డి, మాదాల వెంకటేశ్వర్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకట స్వామిరెడ్డి, శ్యామలసాంబిరెడ్డి, తాతపూడిశ్యాం, ఏకులసుబ్బారెడ్డి, ఎల్.నరసింహా రెడ్డి, గూడూరి అనిల్‌బాబు, మూలే గోవిందరెడ్డి, తడికమళ్ళ వెంకటేశ్వరరావు, చింతగుంట్ల కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### పామూరులో...




రాజ్యాంగ రూపకర్త, వెనుకబడిన తరగుతుల వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ గంగసాని లక్ష్మీ, వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ సంగ్రింగ్ చాంద్ భాషా, సామాజిక కార్యకర్త గోవిందయ్య, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, తుపాకుల అంజి, వైస్ ఎంపీపీ అన్నం యేసురత్నం, చెనికల శ్రీనివాసులు, బారా షరీఫ్, రంగారెడ్డి, ఇర్రి వినోద్, ఎం80 రసూల్, గడ్డం నారాయణరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, పాలేటి ప్రేమ్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### కూటమి నాయకుల ఆధ్వర్యంలో ...



పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జీవితం ఆదర్శనీయమని కూటమి నాయకులు లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి రమణయ్య, ఎస్సీ సెల్ నాయకులు డోలా శేషు, పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ మెంబర్స్ నబి సాహెబ్ గారి గౌస్ భాషా, ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ అమీర్ బాబు, బండ్లా నారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబరు నర్సింగ్ సాంబయ్య, మొబినా మౌలాలి, గోళ్ళ వీరబాబు, షేక్ చిన్న హాజీగౌస్, బీజేపీ నాయకులు కొప్పరపు సుబ్బారావు, బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రీను తదితరులు స్థానిక బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## హనుమంతరావు కుటుంబ సభ్యులకు మంత్రి గొట్టిపాటి పరామర్శ



**బల్లికురవ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

వెంపరాల గ్రామంలో మాదాల హనుమంతరావు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వకృత్వ, వ్యాసరచన పోటీ విజేతలకు మంత్రి బహుమతులు పంపిణీ

**అద్దంకి ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



వ్యాసరచన, వకృత్వపోటీలలో విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ బహుమతులు అంద జేశారు. అంబేద్కర్ జయంతి, జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించు కొని ఈ పోటీలు నిర్వహించారు. ఆమేరకు విజేతలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల మహాసభలో మంత్రిచే బహుమతులను పంపిణీచేయించారు.

## మురళి ఆధ్వర్యంలో 453వ రక్తదానం

**అద్దంకి ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



దాసరి కళావతి రక్తహీనతతో బాదపడుతుండగా రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ మురళీ సహకారంతో కట్టా హనుమంతరావు, కళావతికి రక్తాన్ని దానంగా ఇచ్చారు. అందుకు సహకరించిన చుండూరి మురళీ సుధాకరరావును రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

## 20వ తేది నుండి జిల్లా స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**అద్దంకి ,ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 20వ తేదిన 5వ వార్డు రాజీవ్‌కాలనీ తెలుగు యువత ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెన్నీస్ బాల్‌క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని తెలుగు యువత నాయకులు వడ్లవల్లి పూర్ణచంద్రరరావు వెల్లడించారు.ఆ మేరకు సోమవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చే సంబంధింత కరపత్రాన్ని అవిష్కరింపచేశారు. మొదటి బహుమతిగా రు.25వేల రూపాయలు, పట్టణ టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జి కాకాని ఆశోక్, రెండవ బహుమతి 5వవార్డు టిడిపి ఇన్‌చార్జి గార్లపాటి శ్రీనివాసరావు రు.20వేలు, మూడవ బహుమతి అద్దంకి పట్టణ తెలుగుయువత అధ్యక్షులు వడ్లవల్లి పూర్ణచంద్రరరావు రు.15వేలు, స్పాన్సర్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక మ్యాన్‌ఆఫ్‌ది సీరీస్, మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ కూడ ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు.

## మక్కెనవారిపాలెం పొలాల్లో ఈదురు గాల్పులకు అరటి తోట నేల మట్టం

**అద్దంకి రూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 14, ప్రభాతవార్త,**



సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం పొలాల్లో ఆదివాకం కాంకతి వీచిన ఈదురు గాల్పులకు అరటి తోటలు నేల మట్టం కావడంతో రైతులకు లక్షల నష్టం గంటల్లో జరిగిపోయింది. మక్కెనవారిపాలఅఎం గ్రామానికి చెందిన నాగభైరు రాంబాబు కు చెందిన రెండు ఎకరాల అరటి తోట వీదురు గాల్పులకు నేల మట్టమైంది. రైతు పంట నష్టం రెండు లక్షల మేర వాటిల్లి నట్లు తెలిపారు.

## పాత్రికేయుల సంక్షేమమే ప్రధాన అజెండా

**- సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచర్ల సుబ్బారావు**

**అద్దంకిరూరల్ (సంతమాగులూరు)ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



పాత్రికేయుల సంక్షేమమే తమ ప్రధాన అజెండా అని సంతమాగులూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచర్ల సుబ్బారావు అన్నారు. కంచర్ల సుబ్బారావు లధ్యక్షతన నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం మెదటి సమావేశాన్ని పుట్టవారిపాలెం లోని అశోక్ ఈ బైక్స్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. సమావేశం అనంతరం ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ కాలెషావలి సమావేశ వివరాలను వివరించారు. సంతమాగులూరు మండల ప్రెస్ క్లబ్ ను రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా పారదర్శకత నిర్ణాయాలు తీసుకోవడం, పాత్రికేయులకు నివేశన స్థలాల మంజూరు విషయంలో రాజకీయ నేతలను, అధికారులను సంప్రదించడం, ప్రెస్ క్లబ్ కార్యాలయ భవన ఏర్పాటు పరిశీలించడం జర్నలిస్టుల సంక్షేమంకోసం నిర్ణయాత్మక కార్యాచరణ కు చర్యలు తీసుకునేవిధంగా సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు బి.కృష్ణారెడ్డి, కోశాధికారి మొగిలి సుబ్బారావు, సహాయ కార్యదర్శి నాగూర్‌వలి, కార్యవర్గ సభ్యులు పాలెబోయిన బాలాంజనేయులు, షేక్ ఖాదర్ మస్తాన్‌లు పాల్గొన్నారు.

## వైసీపీ మైనార్టీ నాయకులు ఖాదర్ భాషా అకాల మరణం

**- పలువురు ప్రముఖులు సంతాపం**

**కనిగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



కనిగిరి టౌన్‌కు చెందిన వైసీపీ మైనార్టీ నాయకుడు ఖాదర్ భాషా అకాల మరణం పట్ల పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ కార్పొరేషన్ చైర్మన్, కనిగిరి నియోజకవర్గం వైసీపీ ప్రముఖ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి ఖాదర్ భాషా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాష్ట్ర మాజీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్, వైసీపీ మహిళా అధ్యక్షులు, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మున్సిపల్ విభాగం అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, మాజీ అంజుమన్ కమిటీ అధ్యక్షులు లతీఫ్, వైసీపీ నాయకులు విరంరెడ్డి బ్రహ్మారెడ్డి, ముత్యాల కృష్ణ, మురళియాదవ్, వంద్య, వెంకటేశ్వర్లు, అంజి, ఫణీంద్ర, మూర్తిరెడ్డి(నాని) తదితరులు పాల్గొని ఖాదర్ భాషాకి నివాళులర్పించారు. ఖాదర్ భాషా మృతితో వైసీపీ పార్టీకి తీరని లోటు ఏర్పడిందని, ఆయన సేవలు మరువలేనివని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## వెలిగండ్ల ఎస్సైగా కృష్ణపావని బాధ్యతలు స్వీకరణ

**- వైసీపీ నాయకుల శాలువా సత్కారం**

**కనిగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



వెలిగండ్ల పోలీసు స్టేషన్‌కు నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కృష్ణపావనిని సోమవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మేడం ప్రభాకర్‌రెడ్డి, పేరం నర్సింహారెడ్డి, కలిసి ఆమెను శాలువాతో సత్కరించారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, ప్రజలతో సాన్నిహిత్యం కొనసాగించాలని నాయకులు ఆకాంక్షించారు.న కృష్ణపావని కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి మనుషులు ఉన్మాదులుగా తయారవుతున్నారు

**- సీఐ భీమా నాయక్**


**పామూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మద్యం సేవించి ప్రజలు మానవత్వాన్ని మరచి ఉన్మాదులుగా తయారవుతున్నారని సీఐ భీమా నాయక్ తెలిపారు. ఆదివారం నాడు పట్టణంలోని ప్రశాంతి నగర్‌లో హత్యకు గురైన ప్రాంతాన్ని ఆయన సందర్శించి మట్టు పక్కల వారిని కలిసి విచారణ చేపట్టారు. మద్యం మత్తులో సొంత భార్యాన్ని హత్య చేయడానికి కారణం కేవలం మద్యం మహమ్మారి అని వివరించారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాంతం మళ్ళీ కిందకు వదవేస్తాయని తెలిపారు. తల్లి మరణించి తండ్రి జైలు పాలై పిల్లల పరిస్థితి ఏ విధంగా ఆలోచించుకోవాలని మట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు అయిన గంజాయి, చట్టవ్యతిరేక కలాపాలు జూదానికి ప్రజలు బానిసలు అవుతున్నారని, ఎన్నో వ్యయాలు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ మార్పు లేకపోవడం వారి పతనాన్ని కోరుకోవడమేనని అన్నారు.

## ఘనంగా గంగ దొనకొండ తిరుణాళ్ల

**కురిచేడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మండలంలోని గంగదొనకొండలో వేంచేసి ఉన్న గంగమ్మ తిరుణాల సోమవారం నాడు అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారి సన్నిధానంలో పొంగళ్లు వండి నైవేద్యంగా సమర్పించారు. పలువురు భక్తులు పలు పలు విధాలుగా వారి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నసంతర్పణ క్యాక్రమం జరిగింది. సాయంత్రం మూడు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. వాటి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పడమర గంగవరానికి చెందిన చిన్నారులు కోలాటాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ప్రేక్షకులను భాగా ఆకట్టుకుంది.

## ఇంటర్ విద్యార్థినీ చాతుర్యతను మెమొంటోతో సత్కారం

**కంభం రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



కంభం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఈసి విభాగంలో 1000మార్కులకుగాను 980 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన తమ్మినేని చాతుర్యకు సిఎల్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సయ్యద్ షా అలీ బాష చేతుల మీదుగా సోమవారం మెమొంటోను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సయ్యద్ షా అలీ బాష మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి 980 మార్కులు సాధించడం చాలా గొప్ప విషయమని విద్యార్థినీ తమ్మినేని చాతుర్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఎల్ఆర్ జూనియర్ కళాశాల డైరెక్టర్ శిరిగిరి బ్రహ్మం, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం గుండాల ముక్తేశ్వరరావు, ఏనుగుల రవికుమార్, ముతకపల్లి శ్రీనివాసరెడ్డి, పాలిసెట్టి నవీన్, పివి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**కొండపి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని హైకోర్టు అడ్వకేట్ మన్నం సుధీర్ కుమార్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సాంబశివరావు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ముందుగా స్థానిక బిసి కాలనీ నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, శ్యామ్ మోహన్, శ్రీను, అంబేద్కర్ యూత్ అంబేద్కర్ అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ రిజల్ట్స్‌లో ప్రతిభ చూపిన విద్యార్థినీకి

### డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ప్రోత్సాహం

**కనిగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**




ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బయాలజీ గ్రూపులో(బైపీసీ) 1000కి 989 మార్కులు సాధించిన షేక్ నజ్మ అనే విద్యార్థినిని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ సోమవారం ప్రత్యేక అభినందించారు. ఆమె తండ్రి షేక్ మొహమ్మద్ తోపుడు బండిపై పండ్ల వ్యాపారం చేస్తూ ఉన్న పరిస్థితుల్లోనూ, కూతురికి విద్యలో ఉత్తమ మార్గదర్శకత్వం అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. డీఎస్పీ విద్యార్థిని నీట్ పరీక్షకు సిద్ధం చేసి, వైద్య విద్యలో ప్రవేశం పొందేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంలో పేరెంట్స్‌కి సందేశం ఇస్తూ, పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి చదువు, ఉద్యోగం వైపు నడిపే బాధ్యత తల్లిదండ్రులదేనని పేర్కొన్నారు. కనిగిరి కనిగిరి సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్ పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో విజేతలైన వారికి నగదు బహుమతులు

**పామూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



పామూరు మండల మాలల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నిర్వహించిన టాలెంట్ టెస్టులో విజేతలు జీవీ దుర్గా మహేష్, జి.లక్ష్మీ చైతన్య హోకికయన్ వరుసగా రూపాయలు రూ.3116, రూ.2,116, రూ.1116లు సంఘ బాధ్యులు శ్రీ కాలనీడి బాలు అక్కిదాసరి సత్యనారాయణ, వెనుకాల ఆదినారాయణలు అందజేశారు. తదుపరి విగ్రహాలకు పూలమాలచే సత్కరించి అందరికి స్వీట్లుపంపిణీ చేశారు.తదుపరి ఇనిమల్ల తోమాటివారిపాలెం, కంభాలదిన్నెలో గల విగ్రహాలకు సంఘ బాధ్యులు, సభ్యులు రాజశేఖర రవీంద్రనాథ్ పోతురాజు ఆదినారాయణ, సత్యనారాయణ, సామాజిక కార్యకర్త జొన్నలగడ్డ గోవిందయ్య, కోలనీడి బాలు పూలమాలలచే నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన పోరాటాలు త్యాగాలు, ఫలాలు అందరికి వివరించడం జరిగింది. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలని ఆయా గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## త్రిపురాంతకంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


**త్రిపురాంతకం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



త్రిపురాంతకం మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఎంపిపి ఆళ్ల సుబ్బమ్మ, ప్రత్యేకాధికారి వండర్మెన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలుర, బాలికల వసతి గృహాలలో ప్రత్యేకాధికారి వండర్‌మెన్, ఆళ్ల సుబ్బమ్మ, సర్పంచ్ పొన్న వెంకట లక్ష్మీ, ఎంపిటిసిలు, అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సచివాలయం -1లో విస్తరణాధికారి రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో ఆఫీస్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశిల్దార్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మెయిన్ సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యూత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడేఏర్పాటు చేసిన వేధికపై పలువురు వక్తలు ఉపన్యాసం చేశారు. ముఖ్య ప్రసంఘీకులుగా వైటి ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ అనే మహనీయుడు లేకపోతే దళితుల జీవితాలే నేటికి ప్రశ్నార్థకంగా మారేవని, అంతటి మహోన్నత వ్యక్తి గురించి ఎంత మాట్లాడినా అది కొరతగానే ఉంటుందని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతిఒక్కరు తప్పక పాటించి ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలని ముఖ్య అతిథిగా వచ్చిన సిపిఐ నాయకులు దేవేండ్ల శ్రీనివాస్ అన్నారు. అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో సచివాలయాలలో గతంలో లేని విధంగా విద్యాశాఖ అధికారి రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహశిల్దార్ పుల్లారెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు, విస్తరణ అధికారి రామసుబ్బయ్య, సర్పంచ్ వెంకటలక్ష్మీ, సిపిఐ నాయకులు దేవేండ్ల శ్రీనివాస్ దళిత నాయకులు వైటి ఆంజనేయులు, అనూష, ఎంఆర్‌పిఎస్ నాయకులు, అంబేద్కర్ యూత్ అన్ని గ్రామాల ప్రజలు, నాయకులు, అధికారులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఎదురెదురు బైక్‌లు ఢీ.. ఇరువురికి గాయాలు

**కురిచేడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**





ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురు తీవ్ర గాయాలు పాలైన సంఘటన సోమవారం నాడు గంగదొనకొండ, పొట్లపాడు మధ్య చోటు చేసుకుంది. గంగదొనకొండకు చెందిన బూతపు వెంకటనరసయ్య,చింతలచెరువుకు చెందిన వెంకటేష్, వారి వారి ద్విచక్ర వాహనాలపై ఎదురెదురుగా వస్తూ ప్రమాదవశాత్తు బలంగా ఢీకొట్టుకున్నారు. ఈ క్రమంలో ఇరువురికి తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది నరేష్, మహబూబ్ భాషాలు సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేస్తూ వైద్యశాలకు తరలించారు.

## సింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శాంతి కళ్యాణ మహోత్సవం

**అద్దంకి ,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**



శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారి ఆలయంలో శాంతి కళ్యాణమహోత్సవం అర్చకస్వామి నరసింహాచార్యుల పర్యవేక్షణలో కొండాచార్యులచే నిర్వహించ బడింది. ఈ శాంతి కళ్యాణంలో 13మంది దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాలు కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహాణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

## అట్టహాసంగా సాగిన స్వామివారి తెప్పోత్సవం

**- వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా నెమలిగుండంలో విహరించిన శ్రీరంగడు**

**రాచర్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి తెప్పోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా సాగింది. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకిస్తుండగా శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఉభయదేవేరులతో శ్రీ నెమలిగుండంలో విహరించాయి. శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీరంగనాయక స్వామి, దేవేరుల ఉత్సవ మూర్తులు లక్ష్మమ్మ వనం నుండి భక్తుల గోవింద నామస్మరణల నడుమ క్షేత్రానికి అతి ముఖ్యమైన నెమలిగుండం వద్దకు తరలివెళ్లారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు స్వామివారి దేవరులను ఊరేగింపుగా అక్కడికి చేర్చారు. నెమలిగుండం వద్ద ప్రత్యేక పోలీసు బలగాలు, వాలంటీర్ల భద్రత నడుమ ఆలయ అధికారులు ఉత్సవ కమిటీ వారిచేత అలంకరించబడిన తెప్ప వాహనంపై స్వామివారు శ్రీదేవి భూదేవి సహితుడై ముగ్ద మనోహరుడై ఆశీనులయ్యారు. ఆలయ అర్చకులు ఉత్సవ ఉభయదాతలు దేవాదాయ ధర్మాదాయ అధికార గణంతో స్వామివారు నెమలిగుండమంతా కలియతిరిగి బ్రహ్మోత్సవాల బడలికను తీర్చుకున్నట్లుగా గుండంలో విహరించఆరు. అంనతరం సాయంత్రం 6గంటలకు లక్ష్మమ్మ వనం ప్రాంగాణంలో ప్రత్యేక తేరుపై సేదతీరి ఉత్సవంలో భక్తులకు శ్రీ రంగనాయక స్వామి దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించి భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. తెప్పోత్సవ, రథోత్సవ కార్యక్రమం మునుపెన్నడు జరగని విధంగా అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అధికారులు ఈ కార్యక్రమాల నిర్వహణకు పకడ్బంధీగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తెప్పోత్సవం, దివ్య రథోత్సవం అనంతరం భక్తులను ఆహ్లాదపరిచేందుకు ఆలయ అధికారులు 9గంటలకు కోలాట కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో ధార్మిక సంఘాల సహకారంతో మజ్జిగ పానకం, నీటి సౌకర్యాలతోపాటు ఆలయంలోని అన్ని సత్రాలలో ఉచిత భోజన వసతులు కల్పించారు.

## హరిహరసుతునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఉగ్ర

**పామూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



పామూరు శ్రీహరిహర సుతుడు అయ్యప్ప స్వామి దేవస్థానం నందు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప జన్మదినాన్ని పురస్కరించుకుని దేవాలయంలో చైర్మన్ గుత్తి వెంకట రాజా, కావిటి సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆలయ ప్రత్యేక పూజారి చిమట పట్టాభి స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. పామూరు అయ్యప్పస్వామి దేవాలయం చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. స్వామివారికి నిర్వహించే కైంకర్యాలు గాని, భక్తులు అన్నదాన విషయంలో పామూరును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, పాలపర్తి రమణయ్య, నుసుం నాగేంద్ర చారి, పిడుగు శ్రీనివాసులు, పందిటి హరీష్, ఒగూరు నరసింహులు, డోలా శేషు, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, బండ్లా నారాయణ, ఒగూరి ఏడుకొండలు, శేషం మోషే, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి**

**మార్టూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యంఇస్తుందని,పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం లక్ష్యంగాముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పునరుద్ధరించారని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొందిన 12 మందికి రూ.9,49,115 లక్షల చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం ,సంక్షేమం అభివృద్దిని సమప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## ప్రాథమిక వైద్యశాలకు స్థల పరిశీలన

**సీఎస్‌పురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మండలంలోని డీజీపేటకు మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి 167 బి జాతీయ రహదారి పక్కన స్థల పరిశీలన చేశారు. గ్రామ సమీపంలో ప్రభుత్వ స్థలం లేకపోగా దాతల సాయంతో స్థలం కేటాయింపుకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించి దృవీకరణ పత్రాలు తీసుకుని పరిశీలించాలని నాయకులకు సూచించారు.

**వేసవిలో దాతలు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం :**

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు టీడీపీకి చెందిన దాతలు చెరుకుపల్లి వెంకటరెడ్డి, సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురంలో దాత వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ చలివేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ఉగ్ర, దాత స్థానిక సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, సర్పంచ్ శ్రీరామ పద్మావతి, టీడీపీ మండల అధ్యక్షుడు అరివేముల ఎంపీటీసీ బి.వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, చావా చంద్రశేఖర్, ఎన్‌సీ మాలకొండయ్య, పాములపాటి నరసయ్య, చావా చంద్రశేఖర్, ఎన్‌సీ మాలకొండయ్య, పీరయ్య నాయుడు, బత్తుల రమణయ్య, బత్తుల వెంకటాద్రి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటీల్లో సత్తా చాటిన నంద్యాల ఎడ్లు

**- బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల**

**రాచర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**




శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగస్వామి ఆలయంలో నిర్వహించిన ఎండ్లబండలాగుడు పోటీల్లో నంద్యాల జిల్లాకు చెందిన ఎడ్లు తమ సత్తాను చాటాయి. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఈ పోటీలను సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం ఏడు జతల ఎడ్లు పాల్గొన్నాయి. అన్ని జతల ఎడ్లు వాటి వాటి అర్హతలను బట్టి బహుమతులను గెలుపొందాయి. నంద్యాల జిల్లా సిరివెళ్ళ మండలం గుంపుర్మాందిన్నె గ్రామానికి చెందిన కుందూరు రాంభూపాల్ రెడ్డి ఎడ్లు మొదటి బహుమతి లక్షరూపాయలు, వైఎస్సార్ జిల్లా మైదుకూరుకు చెందిన కుర్ర వెంకటేష్ యాదవ్ ఎడ్లు రెండవ బహుమతి రూ.70వేలు, నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొత్తూరుకు చెందిన కుందూరు రాంభూపాల్ రెడ్డి బీరం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి ఎడ్లజత మూడో బహుమతి రూ.50వేలు, వైఎస్సార్ కడపజిల్లా వల్లూరు మండలం బాలుగారిపల్లెకు చెందిన ఇందిరెడ్డి రమణారెడ్డి ఎడ్లు నాల్గవ బహుమతి రూ.30వేలు, బాపట్ల జిల్లా బల్లికురవకు చెందిన పావులూరి వీరయ్య చౌదరి ఎడ్లజత ఐదవ బహుమతి రూ.20వేలు, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం వీరాయపాలెం గ్రామానికి చెందిన పెద్ద చాందు ఎడ్లు 6వ బహుమతి రూ.15వేలు, ప్రకాశం జిల్లా రాచర్ల మండలం సత్యవోలు గ్రామానికి చెందిన బత్తుల బాలరాజు ఎడ్లు 7వ బహుమతి రూ.15వేలు గెలుపొందాయి. గెలుపొందిన విజేతలకు కమిటీ పెద్దలు సిద్దం పెద్ద నరసింహులు ఒంటేరు మౌలాలి, కొండు వెంకటరామిరెడ్డిలు, బహుమతులను అందజేశారు. ఎడ్లబండలాగుడు పోటీల వ్యాఖ్యాతగా కొండు వెంకట రామిరెడ్డి వ్యవహరించారు.

15-4Pg5.qxd:15-4Pg5.qxd 15/04/25 10:26 PM Page 1



# అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లే..

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌కు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ శత్రువులంటూ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మోదీ సర్కార్‌లో అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితమని ఎద్దేవా చేశారు. ఆయన వారసత్వంపై ఎప్పుడూ పెదవి విరిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్ కారణమని, ఆ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారని ఖర్గే తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఖర్గే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం ఆశయాలను కాంగ్రెస్ నాశనం చేసిందని హర్యానాలో మోదీ చేసిన వ్యాఖ్యలను ఖర్గే తిప్పికొట్టారు. అసలు అంబేద్కర్ సూత్రాలను మోదీ ఎప్పుడు అవలంబించారు? అని ఖర్గే ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని అన్నారు. ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనకు మద్దతు ఇవ్వలేదని, బౌద్ధమతాన్ని స్వీకరించినప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అంబేద్కర్ మహర్ సమాజానికి చెందిన వాడని, అంటరాని వాడని అన్నట్లు తెలిపారు. 2 సంవత్సరాల క్రితం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పుడు కాంగ్రెస్ దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. అందులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనేది మా డిమాండ్. అదే మా లక్ష్యం. దీని కోసం మేం చాలా కాలంగా పోరాడుతున్నాం. కానీ మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అహ్మదాబాద్ సమావేశంలో ఆ విషయంపై ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించాం అని ఖర్గే చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగం పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం అని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, కేంద్రం విధానాలను రూపొందిస్తోంది. కానీ, 2021 జనాభా లెక్కల గురించి ఇంత వరకు జాడ లేదు. సాధారణ జనాభా లెక్కలతో పాటు ఏ విభాగంలో ఎంత పురోగతి సాధించామో తెలుసుకోవడానికి కులగణన ఉపయోగపడుతుంది. అందుకే కులగణన కోసం కాంగ్రెస్ తన గళం వినిపిస్తోంది అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.



# నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు

## బంగ్లా తాత్కాలిక సారథి యూనస్‌కు హసీనా హెచ్చరిక

**ఢాకా, ఏప్రిల్ 14:** బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు. అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పతనానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు. బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా యూనస్‌ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. 'బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమర యోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా? మీరు నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధన దాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీలీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి' అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పేరోజు వస్తుందని అన్నారు. త్వరలో బంగ్లాకు తిరిగి వస్తానని అన్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలుచేస్తా' అని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇదిలా ఉంటే.. హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతోపాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంటు జారీ అయింది.

# టారిఫ్‌ల నుంచి ఏ దేశానికీ మినహాయింపు లేదు

## చైనాకైతే రాయితీ ప్రసక్తే లేదు:డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా టారిఫ్‌ల నుంచి ఏ దేశానికి మినహాయింపు లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెగేసి చెప్పారు. మరీ ముఖ్యంగా చైనాకు ఎటువంటి రాయితీ లభించదని తేల్చేశారు. తన కఠిన వాణిజ్య విధానాన్ని ఆయన ఆదివారం పునరుద్ఘాటించారు. 'మా నుంచి అసంబద్ధమైన వాణిజ్య మిగులు, నాన్ మానిటరీ టారిఫ్ అడ్డంకులు సృష్టించిన ఏ దేశానికి మినహాయింపు లభించదు. ముఖ్యంగా చైనాకు రాదు. ఆ దేశం మాతో దారుణంగా వ్యవహరించింది. శుక్రవారం టారిఫ్ మినహాయింపు ప్రకటించలేదు. ఆ ఉత్పత్తులు 20 శాతం ఫెంటనిల్ పన్ను పరిధిలోకి వస్తాయి. అవి కేవలం ప్రత్యేకమైన టారిఫ్ బకెట్‌లోకి మారాయి. తప్పుడు వార్తలు రాసేవారికి ఇది తెలుసు కానీ, వారు దీనిని రిపోర్టు చేయరు. రానున్న నేషనల్ టారిఫ్ ఇన్వెస్టిగేషన్‌లో సెమికండెక్టర్లు, మొత్తం ఎలక్ట్రానిక్ సామగ్రిని పరిశీలిస్తున్నాం. దీనిని బట్టి దేశీయంగా వీటిని ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని తేలింది. అప్పుడే మనం చైనా చేతిలో బందీగా మారకుండా ఉంటాం. ఆ దేశం అమెరికా ప్రజల శక్తిని దెబ్బతీయడానికి ఉన్న ప్రతీ అవకాశాన్ని వాడుకొంటోంది. దానిని కొనసాగనీయం. ఆ రోజులు ముగిశాయి. అమెరికా స్వర్ణయుగం మొదలైంది. భవిష్యత్తులో పన్ను, నియంత్రణల్లో భారీ మొత్తం మినహాయింపులు లభించనున్నాయి. మన దేశంలోని వస్తువులు తయారుచేసి గతంలో ఇతర దేశాలు ముఖ్యంగా చైనా మనతో ఎలా వ్యవహరించిందో మనం కూడా అలానే చేద్దాం. చివరిగా చెప్పేదేంటంటే మన దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత పెద్దది, మెరుగైంది, బలమైందిగా మార్చనున్నాం. మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అని ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు.

**మరిన్ని టారిఫ్‌లు:** ఇక అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆదివారం మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ వస్తువులపై ట్రంప్ కార్యవర్గం ఇచ్చిన మినహాయింపులు తాత్కాలికమైనవే అన్నారు. రెండు నెలల్లోపు ప్రకటించనున్న సెమీకండక్టర్ టారిఫ్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు. వాటి ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు తరలించేలా వాటిపై దృష్టి పెట్టనున్నామన్నారు. 'మాకు సెమీకండక్టర్లు, చిప్స్, ఫ్లాట్ ప్యానెల్స్ అవసరం. అమెరికాను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఉంది. మాకు అవసరమైన అన్ని వస్తువుల కోసం మేము ఆగ్నేయాసియాపై ఆధారపడదల్చుకోలేదు. అందుకే వారిని ప్రతీకార పన్నుల నుంచి మినహాయించి.. సెమీకండక్టర్ పన్నుల పరిధిలోకి తీసుకొద్దామని ట్రంప్ అంటున్నారు' అని లుట్నిక్ వెల్లడించారు.




# అయ్యప్ప బంగారులాకెట్లు పంపిణీ ప్రారంభం

## మొదటి లాకెట్ ఆంధ్రప్రదేశ్ భక్తుడికే..

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** అయ్యప్ప రూపంలో ఉన్న బంగారు లాకెట్ల పంపిణీ సోమవారం విషు పర్వదినం సందర్భంగా ప్రారంభించింది. శబరిమల ఆలయం గర్భ గుడిలో ఉంచి పూజించిన బంగారు లాకెట్ల పంపిణీని కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రారంభించారు. దీంతో చాలాకాలంగా ఉన్న అయ్యప్ప భక్తుల డిమాండ్ నేరవేరిందని బోర్డు తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తుడికి మంత్రి వాసవన్ మొదటి లాకెట్ అందజేశారు. ఆ తరువాత శబరిమల తంత్రి (ప్రధాన పూజారి) కందరారు రాజీవరు, టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్, బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ మిగిలిన భక్తులకు లాకెట్లను పంపిణీ చేశారు. అయ్యప్ప లాకెట్లను 2 గ్రాములు, 4 గ్రాములు, 8 గ్రాములలో సైజుల్లో తయారు చేసినట్లు టీడీబీ తెలిపింది. 2గ్రాముల బంగారు లాకెట్ ధర రూ. 19,300 గా నిర్ణయించారు. 4గ్రాముల లాకెట్ ధర రూ.38,600, 8గ్రాముల బరువున్న బంగారు లాకెట్ ధర రూ.77,200 అని టీడీబీ తెలిపింది. బుకింగ్ ప్రారంభమైన రెండు రోజుల్లోనే మొత్తం 100 మంది భక్తులు లాకెట్లను బుక్ చేసుకున్నారని టీడీబీ ప్రకటనలో పేర్కొం ది. అయ్యప్ప భక్తులు ఈ బంగారు లాకెట్లను రెండు విధాలుగా కొనుగోలు చేయవచ్చని దేవస్థానం బోర్డు ఇంతకుముందు తెలిపింది. ఆన్ లైన్ లేదా ఆలయ ప్రధాన ప్రాంతమైన సన్నిధానంలోని దేవస్వోమ్ పరిపాలనా కార్యా లయంలో నగదు చెల్లించడం ద్వారా పొందవ చ్చని వెల్లడించింది. బంగారు లాకెట్‌ను ఆలయ పవిత్ర గర్భ గుడి లోపల పూజలు నిర్వహించి అందజేస్తారు. ఇలాచేయడం వల్ల భక్తులకు అదనపు ప్రత్యేకతను ఇస్తుందని దేవస్థానం పేర్కొంది. అయ్యప్ప స్వామి ఫొటోతో బంగారు లాకెట్లను తయారు చేసి సప్లై చేసే టెండర్లను తమిళనాడుకు చెందిన జీఆర్‌టీ జ్యువెల్లర్స్, కేరళకు చెందిన కల్యాణ్ జ్యువెల్లర్స్ దక్కించుకున్నాయి. మలయాళ క్యాలెండర్‌ప్రకారంసంవత్సరంలోని తొలి మాసం పేరు మెదమ్. ఈ నెలలోని మొదటి రోజే విషు. విషు పర్వదిన వేడుకల్లో ఈ బంగారు లాకెట్లు ముఖ్యమైన భాగం. ఇది శబరిమల సందర్శించే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుందనే భావన ఉంది.

# ట్రంప్ హత్యకు డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను కాల్చిచంపిన యువకుడు

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికాలో డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను ఓ యువకుడు(17) దారుణంగా కాల్చి చంపిన కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నాడని తెలిపింది. అందుకోసం డబ్బులు ఇవ్వట్లేదనే తల్లిదండ్రులపై దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు ఫెడరల్ వారెంట్‌లో అధికారులు వెల్లడించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల నికిటా క్యాసప్ అనే కుర్రాడు, ఫిబ్రవరి 11న తన తల్లి టటియానా, సవతి తండ్రి డొనాల్డ్ మేయర్‌ను తన నివాసంలోనే అతి దారుణంగా తుపాకీతో కాల్చాడు. అనంతరం వారిద్దరూ మృతిచెందారు. ఆ తర్వాత వారి మృతదేహాలతో పాటే నివసించాడు. అనంతరం 14వేల డాలర్ల నగదు, పాస్‌పోర్ట్ తదితర వస్తువులు తీసుకుని ఇంటి నుంచి పరారయ్యాడు. ఘటన జరిగిన కొద్ది రోజులకు నిందితుడి ఇంటి ఈ నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి వచ్చి చూడగా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. అనంతరం మార్చిలో కాన్సస్‌లో నిందితుడు నికిటాను అరెస్టు చేశారు పోలీసులు. అనంతరం తమదైన శైలిలో విచారించగా నిందితుడి గురించి సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఆర్థిక అవసరాలు, స్వేచ్ఛకోసమే అతడు తల్లిదండ్రులను చంపినట్లు వెల్లడైంది. అంతేకాకుండా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపేందుకు నికిటా కుట్ర చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అయితే, నిందితుడు పన్నిన దారుణమైన ఈ కుట్ర గురించి తల్లిదండ్రులకు తెలియడం వల్లనే వారిని నికిటా చంపేసినట్లు తెలిసింది. వారిని చంపిన తర్వాత ఆ నిందితుడు ఓ డ్రోన్, ఇతర పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడని దర్యాప్తులో తెలిపింది. అధ్యక్షుడిని అంతమొందించే ప్లాన్ ఓ రష్యా వ్యక్తితో కలిసి నిందితుడు వేసినట్లు తెలుస్తోంది. టిక్‌టాక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా యాప్‌లలో ఇతడు సంభాషణలు జరిపినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అధ్యక్షుడిని చంపేసిన తర్వాత ఉక్రెయిన్ పారిపోవాలని నిందితుడు ప్లాన్ వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ సంచలన కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.



# ట్రంప్‌కు షాకిచ్చిన చైనా

## ప్రధాన ఖనిజాల ఎగుమతులు నిలిపివేసిన డ్రాగన్

**బీజింగ్, ఏప్రిల్ 14:** అమెరికా చైనాలమధ్య ట్రేడ్ వార్ మరింత తీవ్రం అయింది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతిచేయడం చైనా నిలిపివేసింది. దీనితో పశ్చిమదేశాల్లో ఆయుధాలు ఎలక్ట్రానిక్స్, ఆటోమోబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలు చైనా రూపొందిస్తోంది. అప్పటివరకూ చైనా పోర్టులనుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపవేసారు. ట్రంప్ ప్రారంబించిన వాణిజ్యయుద్ధానికి ప్రతిస్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఖనిజాల్లో సుమారు 90 శాతం చైనానుంచే వెళుతున్నాయి. ఈనెల 2 నుంచి చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం ట్యారిఫ్‌లను ట్రంప్ ప్రకటించారు. వీటినికాకుండా పర్మనెంట్ మాగ్నెట్లు ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేసారు. ఈ లోటును భర్తీచేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది.అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముందిరితే ఇలాంటి చర్యలుచేపడతామని చైనా ఎప్పటినుంచో చెపుతోంది.

# వక్ఫ్ ఆందోళనలతో ముర్షిదాబాద్‌లో భయం..భయం!




**ముర్షిదాబాద్, ఏప్రిల్ 14:** వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ బంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. కొత్తగా ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సుతి, ధులియాన్, సంసేర్‌గంజ్, జంగిపూర్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధించిన పోలీసులు, హైకోర్టు ఆదేశాల మేరకు తీజీసీ బలగాలను కూడా మోహరించారు. ఉన్నతాధికారులు రాత్రంతా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. హింసకు పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు ఆదివారం తెల్లవారుజామున మరో 12 మందిని అరెస్టు చేశారు. వీరితో కలిపి ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారి సంఖ్య 150కి చేరినట్లు సీనియర్ అధికారి తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో ఇంటర్నెట్ నిలిపివేసినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలపై దర్యాప్తు జరుగుతోందని మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని వివరించారు. 400 కుటుంబాలు పక్క జిల్లాకు ముర్షిదాబాద్‌లో హింసాత్మక ఘటనల తర్వాత ఓ వర్గానికి చెందిన వారు భయంతో మరో ప్రాంతానికి తరలి వెళుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాదాపు 400 కుటుంబాలు ధులియాన్ నుంచి సమీపంలోని మాల్దా ప్రాంతానికి తరలివెళ్లారని బంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి ఎక్స్‌లో పోస్టు చేశారు. బాధితులంతా స్థానిక నదిని దాటుకొని మాల్దా జిల్లాలోని బైస్నాబ్‌నగర్ ఉన్న ఓ పాఠశాలలో తలదాచుకుంటున్నారని తెలిపారు. ఓ వర్గంపై క్రమంగా తప్పుకుండా దాడులు జరుగుతున్న నేపథ్యంలో బంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న జిల్లాలను సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం కింద కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించాలని బీజేపీ ఎంపీ జోతిర్మయి సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణ, నదియా జిల్లాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు 86 కుటుంబాలకు చెందిన ఇళ్లు, దుకాణాలను ధ్వంసం చేయడంతో పాటు లూటీ చేశారని ఆరోపించారు. ముర్షిదాబాద్‌లో శాంతిని నెలకొల్పేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ ఇషా ఛౌదరీ ఖాన్ కోరారు. శాంతిని పునరుద్ధరించడానికి అన్ని వర్గాల నాయకులను, పార్టీలను ఏకతాటిపైకి తీసుకరావడం కీలమని అన్నారు.

# అరేబియా తీరంలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**అహ్మదాబాద్, ఏప్రిల్ 14:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సీజీ డేరింగ్ ఆపరేషన్ చేసింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్‌తో కలిసి రూ.1800 కోట్లు విలువ చేసే 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు సోమవారం ఐసీజీ అధికారులు వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మెథాంఫెటమైన్ గా అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తును ఏటీఎస్‌కు అప్పగించారు. కోస్ట్‌గార్డ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, స్మగ్లర్ల కార్యకలాపాలపై ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు సమాచారం అందింది. అనంతరం ఏప్రిల్ 1213 అర్ధరాత్రి గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ఏటీఎస్‌తో కలిసి ఆపరేషన్ చేపట్టింది ఐసీజీ. బోటుపై వెళ్తున్న స్మగ్లర్లను చీకట్లో కోస్ట్‌గార్డ్ నౌక వెంటాడింది. తమ వైపు సమీపిస్తున్న ఐసీజీ నౌకను చూసిన స్మగ్లర్లు డ్రగ్స్‌ను సుముద్రంలో పారేసి ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌ను దాటి వెళ్లిపోయారు. అయితే, స్మగ్లర్ల బోట్‌ను గుర్తించే సరికి అది ఐఎంబీఎల్‌కు సమీ పంలో ఉందని, అందుకే వారు తప్పించుకునేం దుకు అవకాశం ఏర్పడిందని కోస్ట్‌గార్డ్ తెలిపింది. ఆ తర్వాత కోస్ట్ గార్డ్ సిబ్బంది రంగంలోకి దిగి అత్యంత ప్రతికూల, చీకటి వాతావరణంలో డ్రగ్స్‌ను సముద్రం నుంచి బయటకు తీశాయని వెల్లడించింది. తదుపరి విచారణ కోసం సీజ్ చేసిన మెటీరియల్‌ను ఐసీజీ ద్వారా పోరు బందర్‌కు తరలించినట్లు పేర్కొంది.

ఇటీవలి కొన్నేళ్లలో ఐసీజీ, ఏటీఎస్ 13 విజయవం తమైన ఆపరేషన్లలో భాగమయ్యాయని వెల్లడించింది. గతేడాది నంబర్‌లో కూడా ఐసీజీ భారీ అపరేషన్ చేపట్టింది. అండమాన్ నికోబార్ తీరంలో కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా మాదక ద్రవ్యాలను పట్టుకున్నారు. ఫిషింగ్ బోటు నుంచి ఆరు టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుబడటం ఇదే తొలిసారి. 6,000 కిలోల మెథాంఫేటమిన్‌నుతరలిస్తున్న బోటును సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కె ట్‌లో కోట్ల రూపాయల విలువ చేసే మెథాం ఫేటమిన్‌ను 2కిలోల చొప్పున 3 వేల ప్యాకెట్లలో తరలిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 23న కోస్ట్ గార్డ్ డోర్నియర్ విమానం పైలట్ సాధారణ పెట్రోలింగ్‌లో ఉన్నప్పుడు, పోర్ట్ బ్లెయిర్ నుంచి దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారెన్ ద్వీపంలో ఒక ఫిషింగ్ బోటు అనుమానాస్పద కదలికను గమనించినట్లు డిఫెన్స్ అధికారి తెలిపారు. దాడిచేస్తే భారీ మొత్తంలో ఉన్న మెథాఫెంటమిన్ బయటపడింది.

# నాకుటుంబ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా..

## ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజకీయాల్లోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. నేను రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తే, కచ్చితంగా నా కుటుంబ సభ్యుల ఆశీస్సులతో వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. నాకు గాంధీ కుటుంబంతో ఉన్న అనుబంధం వల్లనే రాజకీయాలతో సంబంధం ఏర్పడింది. చాలా సంవత్సరాలుగా పలు రాజకీయ పార్టీలు నన్ను రాజకీయాల్లోకి లాగడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో లేదా ఇతర రాజకీయ గొడవల సమయంలో నా పేరును బాగా వాడుకుంటుంటాయి. ప్రియాంక నుంచి చాలా నేర్చుకున్నా. నా కుటుంబం నుంచి,ముఖ్యంగా నా భార్య ప్రియాంక, బావమరిది రాహుల్ గాంధీ నుంచి చాలా నేర్చుకున్నా. వాళ్లు పార్లమెంట్‌లో చాలా చక్కగా పనిచేస్తున్నారు. నేను ఎప్పుడూ ప్రియాంక పార్లమెంట్‌లో ఉండాలని కోరుకున్నాను. ఇప్పుడు ఆమె ఎంపీగా ఉంది. చాలా కష్టపడి పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ నన్ను రాజకీయాల్లో తేవాలని నిర్ణయిస్తే, విభజన శక్తులతో పోరాడడానికి, దేశాన్ని లౌకికంగా ఉంచడానికి కృషి చేస్తా. ఇందుకోసం పార్లమెంట్‌లో మరిన్ని గొంతుకలు అవసరం అని నేను అర్థం చేసుకున్నా. నా కుటుంబ సభ్యులతో ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా. క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో, ఏ మార్పు అవసరమో నాకు చాలా అవగాహన ఉందని వారికి తెలుసు.ర్యాంక్ రుణాల ఎగవేత కేసులో ప్రధాన నిందితుడిగా ఉండి, దేశం నుంచి పారిపోయిన వ్యాపారవేత్త మెహుల్ ఛోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేయడంపై రాబర్ట్ వాద్రా తనదైన రీతిలో స్పందించారు. మెహుల్‌ను అరెస్ట్ చేయడం మన దేశానికి చాలాపెద్ద విషయం. అయితే అరెస్ట్ చేయడం ముఖ్యమైనదే అయినప్పటికీ, అతను దోచుకున్న సొమ్మును తిరిగి వసూలు చేయడం, నష్టపోయిన వ్యక్తులకు తగిన విధంగా పరిహారం అందించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలి. నీరవ్ మోదీ సహా, ఆర్థిక నేరస్థులను తిరిగి భారత దేశానికి రప్పించాలి. నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేలా చూడాలి అని రాబర్ట్ వాద్రా అన్నారు. 65ఏళ్ల వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.13,850 కోట్ల రుణం తీసు కుని ఎగ్గొట్టాడు. ఇతని మేనల్లుడు నీరవ్ మోదీ కూడా ఈ మోసంలో ప్రధాన పాత్రధారిగా ఉన్నాడు. వీరిద్దరి గురించి సీబీఐ, ఈడీలు గాలి స్తున్నాయి. 2018 జనవరి 2న భారతదేశం నుంచి పారిపోయిన మెహుల్ ఛోక్సీని బెల్జి యంలో సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.



# జడ్జిని దొంగగా చూపించిన పోలీస్



**లక్నో, ఏప్రిల్ 14:** ఒక పోలీస్ అధికారి ఏకంగా జడ్జిని దొంగగా పేర్కొన్నాడు. ఆ చిరునామాలో వెతికినా కనిపించలేదంటూ కోర్టుకు నివేదిక ఇచ్చాడు. ఆ న్యాయమూర్తి ఇది చూసి కంగు తిన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆ పోలీస్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 2012లో రాజ్‌కుమార్ అలియాస్ పప్పుపై దొంగతనం కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ కాకుండా అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. పలుసార్లు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ కోర్టుకు హాజరుకాలేదు. దీంతో రాజ్‌కుమార్‌ను నేరస్థుడిగా ప్రకటించి సంబంధిత సెక్షన్ కింద చర్యలు తీసుకోవాలని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నగ్మా ఖాన్ పోలీసులను ఆదేశించారు. కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) బన్వరీలాల్ కోర్టు ఉత్తర్వుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దానిని పూర్తిగా చదవకుండానే కోర్టుకు నివేదిక ఇచ్చాడు. నిందితుడి పేరుకు బదులు న్యాయమూర్తి నగ్మా ఖాన్ పేరును ప్రస్తావించాడు. ఆ చిరునామాలో వెతికినప్పటికీ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నిందితుడ్ని కనుగొనలేకపోయినట్లు అందులో పేర్కొన్నాడు. మరో వైపు మార్చి 23న ఈ కేసుపై కోర్టులో విచారణ జరిగింది. ఎస్ఐ బన్వరీలాల్ కోర్టుకు సమర్పించిన నివేదిక చూసి న్యాయమూర్తి నగ్మా ఖాన్ గందరగోళం చెందారు. నిందితుడి పేరు బదులు తన పేరు ఉండటం చూసి ఆమె షాకయ్యారు. ఆ పోలీస్ అధికారి నిరక్ష్యం పై మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధి కారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ బన్వరీలాల్‌ను సస్పెండ్ చేశారు. ఆయనపై శాఖాపరంగా దర్యాప్తు చేస్తున్నారు.

# కడప చెన్నై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు దుర్మరణం

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. తిరుపతి నుంచి నంద్యాల వెళుతున్న స్కార్పియో వాహనం ఎదురుగా వస్తున్న కడప డిపోకు చెందిన ఏసి బస్సును ఢీకొనడంతో స్కార్పియో లో వస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు .అతి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం ప్రమాద దృశ్యం భీతావహంగా కనిపించింది. బస్సును ఢీకొన్న స్కార్పియో టాప్ మొత్తం లేచి దూరంగా పడిపోయిందంటే ఎంత వేగంగా వాహనం నడిపారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనలో వెనుక వస్తున్న పోలీసు వాహనం బొలేరో కూడా చెట్టుకు ఢీకొంది.కడప తిరుపతి ఏసి బస్సును కూడా ఢీకొట్టిన స్కార్పియోలో ప్రయాణిస్తున్న నంద్యాల జిల్లా బండి ఆత్మకూర్ మండలం సోమరాజుల పల్లెకు చెందిన వినోద్ అక్కడికక్కడే మరణించాడు. అలాగే చాగలమర్రి మండలం బి కొత్తపల్లి కు చెందినతో పాటు ధర్మారెడ్డి మృతి చెందాడు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న ఒక పోలీస్ కానిస్టేబుల్ కు కూడా గాయాలయ్యాయి. వెంటనే సంఘటన స్థలానికి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సీఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్ చేరుకొని రాకపోకలు పునరుద్ధరించారు. స్కార్పియో నుంచి మృతులను వెలికి తీసేందుకు చాలా కష్టపడ్డారు. మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా మారిపోయాయి.

ఈ రోడ్డు ప్రమాదం దుర్ఘటనపై రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందించాలని ఆదేశించారు. పోలీసు సహాయక చర్యలు చేపట్టారు. ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమతుల్లేని బాణసంచా తయారీలు - అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ పూజ్యం

**అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే అనకాపల్లి జిల్లాలో జరిగినన్ని ప్రమాదాలు ఏ జిల్లాలో కూడా కానరావు. పారిశ్రామిక హబ్ గా రూపుదిద్దుకుంటున్న తరుణంలో జిల్లాకు ఇటువంటి పరిణామాలు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. కైలాస పట్నంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం జరిగిన భారీ పేలుళ్ళు, 8 మంది మృతి, మరో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనకు ఎవరు బాధ్యులు ?!!!జిల్లాలో మొత్తం బాణాసంచా తయారీ కేంద్రాలు 40 ఉండగా వీటిలో 20 కి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలినవి అనధికారికంగా కొనసాగుతున్నాయంటే అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో తెలుస్తుంది. కోటవురట్ల బాణా సంచా తయారీ కేంద్రం కు వచ్చే ఏడాది వరకూ లైసెన్స్ కు అనుమతులు ఉన్నప్పటికీ పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల నుంచి ఏటా తీసుకోవాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు లేనట్లు గా తెలుస్తోంది. ఈ మూడు శాఖలు కూడా రొటీన్ చెకప్ కూడా చేయలేనట్లు తెలుస్తుంది. అనుమతులకు మించి ప్రమాదకరమైన మందుగుండు ముడిసరుకు నిల్వలు ఉన్నాయని సాక్షాత్తు హోం మంత్రి అనిత మీడియా సమావేశంలో చెప్పారు. ఈ నిల్వలు అధికంగా ఉన్న కారణంగా ప్రమాద తీవ్రత పెరిగిందనే చెప్పాలి. ఇదే పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్. రాయవరం మండలం లో బాణాసంచా తయారీ కేంద్రంలో ఏడేళ్ల క్రితం పేలుడు సంభవించి ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. గతంలో అంత పెద్ద ప్రమాదం సంభవించినపుడు అధికారులు ఇంత నిరక్ష్యంగా ఎలా ఉన్నారు ?ఈ ప్రమాదాలు పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపమనే చెప్పవచ్చు. ఆదివారం జరిగిన ప్రమాదంలో బాణాసంచా కేంద్రం నిర్వాహకుడు కూడా మృతి చెందడంతో బాధితులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. జనావాసాల నడుమ బాణాసంచా తయారీ కేంద్రం కు అనుమతులు ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చినా!!!పర్యవేక్షణ నిరంతరం ఉండాలని గ్రామస్తులు చెబుతున్నారు. మృతుల్లో ముగ్గురు సామర్లకోట కు చెందిన వారు కాగా, మిగిలిన వారు కోటవురట్ల ప్రాంతంలో వేరు వేరు గ్రామాలకు చెందిన వారు.

కుటుంబ సభ్యులకు మృతదేహాల అప్పగింత...పేలుడులో మృతి చెందిన వారి దేహాలను అధికారులు ఆయా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరు మృతదేహాలకు నర్సీపట్నం లో పోస్ట్ మార్టం నిర్వహించగా, రెండు మృతి దేహాలకు అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. క్షతగాత్రులు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడం.

# సీతంపేట దగ్గర గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14( ప్రభాతవార్త ):** నిడదవోలు పట్టణం చెంచు పేటకు చెందిన ఇద్దరు యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) లు విజ్జేశ్వరం సమీపంలోని సీతంపేట మద్దూరులంక బ్యారేజ్ దగ్గర గోదావరిలో ఈతకు దిగి గల్లంతవడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం విషయం తెలియగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కాకినాడలోని ఎస్డీఆర్ఎఫ్ బృందం,స్థానికంగా ఉన్న గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో దాదాపు గంటకు పైగా గాలింపు చర్యలు చేపట్టారు. లోతు దాదాపు 100 అడుగులు ఉండటం వల్ల యువకుల జాడ ఇంకా తెలియలేదని, గాలింపు చర్యలను తీవ్రతరం చేశామని వివరించారు. ఎంత ఆలస్యమైనా గల్లంతైన యువకులను వెలికితీసి తీరుతామన్నారు. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశానన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న ఇద్దరు చిన్నారులను చిన్నవయసులో గల్లంతు కావడం తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. వారి ఆవేదన చూస్తుంటే గుండె తరుక్కుపోయేలా చేసిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎంవో స్థాయి అధికారులతో చర్చించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ సాయంతో సహాయక చర్యలను ముమ్మురం చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతృతం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు చదువుతో పాటు భద్రతా చర్యలు ఏ రకంగా ఉండాలి, నివారణ ఏంటి అనే తదితర అంశాలపై పాఠశాల, కళాశాల స్థాయుల్లోనే అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రతి ఏటా ఈ తరహా ఘటనలు రివాజుగా మారడం బాధాకరంగా ఉందన్నారు.గోదావరి పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు, సమాజంలో పౌరులకు ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.



## ఆగమోక్తంగా శ్రీ మల్లేశ్వరుని ఆలయంకు ద్వాదశ ప్రదక్షణలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో సోమవారం ద్వాదశ ప్రక్షణా కార్యక్రమం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈనెల 8 నుండి 13వరకు వైభవోపేతంగా నిర్వహించిన చైత్రమాస బ్రహోత్సవాలు పవిత్ర కృష్ణానదిలో ఆదివారంజరిగిన నదీ విహారంతో ముగిసిన అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పంచవాయిద్యము, వేదపఠనము, రుద్రసూక్తము, స్తోత్ర పఠనము, భేరి, కహలకము (కొమ్ముబూర), కాంస్యనాదము, వీణానాదము, మురళీనాదము, గానము, నృత్యము, మౌనము వంటి 12 అంశములతో 12 ప్రదక్షణలు జరిగాయి. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు పవళింపు సేవ నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన వై మధుసూదన రావు రు.1లక్ష విరాళం, బంగారు గోపురం పనులకు రు.1లక్ష విరాళాన్ని, గో సంరక్షణకు రు.1లక్ష, శివాలయం అభివృద్ధికి రు.15,101, వెరసి మొత్తం రు.3,15,101లను సోమవారం అధికారులకందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## .ప్రభుత్వ భూములకు రక్షణగా వుండాల్సిన రెవెన్యూ అధికారులే రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తున్నారు

**దొరవారిసత్రం ఎఫ్రిల్ 14 ప్రభాత వార్త..** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందంటు మండల ప్రజలు వాపోతున్నారు.గత మూడు నెలలుగా మండల పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువు భూములలో రెచ్చిపోతున్న గ్రావెల్, మట్టి దొంగలు,తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్న స్తానిక రెవెన్యూ అధికారులు. దొరవారిసత్రం మండలం అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ చెరువు భూములు ఆక్రమనకు గురైతున్నాయని,మట్టిమాఫియా,ఇసుక మాఫియా జరుగుతుందని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన పట్టించుకోలేదని సమాచారం.గత కొంతకాలంగా అక్కరపాక రెవెన్యూ పరిధిలో చెరువు భూమలను ఆక్రమించి రియలస్టేటు వెంచర్లు ఏర్పాటు చేశారని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి అక్కరపాక ఆయకట్టు కమిటీసభ్యులు పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని, అక్రమంగా చెరువు భూములు ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవట్లేదని ఆయకట్టు కమిటీ సభ్యులు తెలిపారు.అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల్లా వ్యవహరిస్తూ చట్టాన్ని తన చుట్టంలా మార్చి ప్రభుత్వ భూములు రక్షనలో ఉదారంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమన,మట్టి మాఫియా జరుగుతున్నా తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరుపై గ్రామ ప్రజలు పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. రెవెన్యూ పరిధిలో జరిగే భూ ఆక్రమనలు,చెరువు భూమిలో మట్టి తవ్వకాలపై మండల రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని అక్కరపాక గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఈ విషయమై ఆర్.డి.ఓ కిరణ్మయి గారిని వివరన అడగగా వారు స్పందించలేదని సమాచారం.

## కార్యకర్తల ఆమోదం లేని వారికి పదవులు ఇచ్చే ప్రసక్తి లేదు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 14,ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగుదేశం పార్టీలో ఏ నాయకుడికైనా పదవులు, బాధ్యతలు దక్కాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందని నేతలకు పార్టీలో స్థానం ఉండదని తేల్చిచెప్పారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు రానున్న కాలంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికే సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయకుండా, కార్యకర్తలకు దూరంగా ఉండే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడు తమ సొంత బూత్‌లో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు అవగతమవుతాయని సూచించారు. కుప్పంలో తాను కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తానని ఉదహరించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ ఓ ఫేక్ పార్టీ" అని వ్యాఖ్యానించిన ఆయన, వివేకానందరెడ్డి హత్య కేసును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనపైనా ప్రభుత్వంపై బురద జల్లారని అన్నారు. సొంత మీడియా ఉందని తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు కాలేజీలకు ధీటుగా మార్కుల సాధన - నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డులు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ కాలేజీల్లో విద్యను అభ్యసించి అసమాన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సన్మానించనున్నారు. 15వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు ఉండవల్లి నివాసంలో జరగనున్న జరగనున్న సన్మాన కార్యక్రమంలో ఇంటర్మీడియట్, ఒకేషనల్ కోర్సుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నారు. వారితో కలిసి మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించనున్నారు. ఇంటర్, ఒకేషనల్ లో టాప్ మార్కులు సాధించిన 52 మంది విద్యార్థులకు సన్మానంప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రైవేటు కాలేజీల మాదిరిగా అభినందించి, ప్రోత్సహిస్తామని విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేయడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), ఏపీఆర్ జేసీ, ఆదర్శ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్ లలో ఎంపీసీ, బైపీపీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎమ్ఈసీ గ్రూప్ ల్లో అత్యధిక మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులతో పాటు ప్రభుత్వ వృత్తి విద్యా కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులు కలిపి మొత్తం 52 మంది టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి లోకేష్ అభినందించనున్నారు. వీరిలో 6గురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారు.అత్యుత్తమ మార్కులు పొందిన 52 మందిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు .



ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్.

# 2026 నాటికి ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణాకు సరిహద్దు గ్రామంగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్త్యాలలోని కృష్ణానదిపై గుంటూరు జిల్లా మాదిపాడు వరకు నిర్మిస్తున్న బ్రిడ్జిని 2026 నాటికి పూర్తి చెయ్యాలనే సంకల్పంతో పనులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్‌తో కలిసి సోమవారం బ్రిడ్జి నిర్మాణ పనులను రాజగోపాల్ పరిశీలించారు. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు నిర్మాణ పనుల తీరుతెన్నుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఈబ్రిడ్జి వలన ఈ రెండు జిల్లాలతోపాటు సరిహద్దులోని తెలంగాణా గ్రామాల వారికి కూడా అన్ని విధాలుగా ఉపయోగాలు ఉంటాయన్నారు. బ్రిడ్జి ద్వారా రాకపోకలకు ప్రయాణాలు సులభతరం అవుతుందని, ఇంత వరకు బల్లకట్టుపై ప్రయాణించటం ఆందోళన, భయం కలిగిస్తున్నాయంటున్న ప్రజలకు బ్రిడ్జి ద్వారా ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈప్రాంతంలో సిమెంటు పరిశ్రమలు కూడా ఎక్కువగా ఉండటం వలన రవాణా రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అలాగే ఆర్ అండ్ బి శాఖ మంత్రి కూడా ఈ బ్రిడ్జి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని ఆదేశించారన్నారు.

జరుగుతున్న ఈ నిర్మాణ పనులను పరిశీలించేందుకు తాము తరచుగా ప్రాజెక్టు వద్దకు వస్తుంటామన్నారు.

# నడిరోడ్డు పై బేడీలతో వైసిపి కార్యకర్తలు

## భగ్గుమన్న నాయకులు, కుటుంబీకులు కలకలం రేపిన పోలీసుల తీరు

**హిందూపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త** ఓ కేసులో వైసీపీకి చెందిన ఇద్దరు కార్యకర్తలను హిందూపురం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం మధ్యాహ్నం నడిరోడ్డుపై బేడీలతో నడిపించుకుంటూ స్టేషన్ కు తీసుకెళ్లిన సంఘటన కలకలం రేపింది. ఇది తెలిసిన వైసీపీ శ్రేణులు, నిందితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మూడు రోజుల కిందట టిడిపికి చెందిన మోహన్ అనే వ్యక్తి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తీవ్ర దుర్భాషలాడి సెల్ఫీ వీడియోని రిలీజ్ చేశారు. ఆ వీడియో రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో వైసిపి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు వాల్మీకి లోకేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబేద్కర్ నవీన్ రెండు రోజుల కిందట మోహన్ ఇంటికి వెళ్లి బెదిరించినట్టు పోలీసులకు ఆధ్వర్యంలో ఫిర్యాదు రాగా ఈ ఇద్దరినీ ఆదివారం అనంతపురం సమీపంలోని గూగూడు వద్ద అరెస్టు చేసినట్టు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో హిందూపు రానికి తీసుకొచ్చిన పోలీసులు గురునాథ్ సర్కిల్ నుంచి లోకేష్, నవీన్ లను బేడీలతో వన్ టౌన్ స్టేషన్ వరకు సిఐ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నడిపించుకుంటూ తీసుకెళ్లడం తాజా వివాదానికి కారణమైంది. ఈ ఉదంతం పై సాయంత్రం ప్రెస్ క్లబ్ లో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక భర్త వేణురెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా నిందితుల కుటుంబీకులు కూడా హాజరయ్యారు. వేణురెడ్డి మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిప డ్డారు. అంబేద్కర్ జయంతి రోజున పోలీసులు వ్యవహారించిన తీరు ఒక బ్లాక్ డేగా అభివర్ణించారు. ఎమ్మెల్యే, పిఏలు చెప్పినట్టు పోలీసులు నడుచుకు ంటున్నారని పసుపు కండువాలు వేసుకొని డ్యూటీ నిర్వహించాలని వ్యాఖ్యానించారు. వైసీపీకి చెందిన దళిత, బీసీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలను అమానుష రీతిలో బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ వెళ్లడాన్ని ఖండించారు. పోలీసులు అంటే తనకు ఎంతో గౌరవం ఉండేదని ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. లోకేష్, నవీన్ లపై హత్యాయత్నం సెక్షన్ ను ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. పోలీసుల తీరును నిరసిస్తూ మంగళవారం ఉదయం దళిత నాయకులంతా కలిసి వన్టౌన్ స్టేషన్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నిందితుల భార్యలు మాట్లాడుతూ తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారంగా శిక్షించాలని ఇలా రోడ్డుపై ఊరేగింపు గా బేడీలతో తీసుకురావడం తమకు తీరని ఆవేదన కలిగించిందని అన్నారు.




విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నేత వేణు రెడ్డి

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో డప్పు కొడుతూ ర్యాలీలో పాల్గొన్న అనంతపురం ఎమ్మెల్యే అనంతపురం ఎంపీ

**అనంతపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డప్పు డప్పులు కొడుతూ నగర వీధుల్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం పలువురిని ఆకట్టుకుంది. విశేషం. ఎమ్మెల్యే డప్పు కొట్టడం చూసి.. ఇతర నాయకులంతా ఎంతో ఉత్సాహంగా కనిపించారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ , ఎమ్మెల్యే తో పాటు , జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ లేని భారతదేశాన్ని మనం ఊహించలేమన్నారు.

# కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటం ముద్రించాలి

## అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పేరెల్లి ఎలిషా మాదిగ



**విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారతరాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీపై ముద్రించాలని ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు సమర్పించి నివాళర్పించిన అనంతరం మాట్లాడుతూ ఒక న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి, దళితులు, మహిళలు, కార్మికుల హక్కులకోసం పై నిరంతర పోరాటం చేసిన యోధుడని శ్లాఘించారు. అమెరికా 100 డాలర్‌పై ఆయన చిత్రపటాన్ని ముద్రించారని, కాని మన పాలకులు ఇప్పటివరకు కరెన్సీ పై ఆయన చిత్రపటం ముద్రించలేదని మన దేశ కరెన్సీపై కూడా అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించి గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో మందా వెంకటేశ్వరరావు మాది, లింగాల నరసింహులు మాదిగ, కంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, నూకపోగు ఏసు మాదిగ, కటికల సైదులు మాదిగ, వేల్పుల సురేష్, బేతపూడి జనార్ధన్, జిల్లా సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# రూ.12కోట్లతో తిరుమల ఘాట్‌రోడ్ల అభివృద్ధి!

## - పూర్తిస్థాయిలో పటిష్టతకు చర్యలు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో నెలవైన కలియుగవైకుంఠం తిరుమలకు ఉన్న ప్రధాన రవాణామార్గాలు రెండు ఘాట్‌రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి టిటిడి సంకల్పించింది. ఇందుకోసం 12కోట్ల రూపాయలతో రెండవ,మొదటి ఘాట్‌రోడ్లపై తారురోడ్లు నిర్మించేందుకు నిర్ణయించింది. ఈ అంశంపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రతిపాదనలతో సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. భక్తుల సంఖ్యతోబాటు వాహనాల రాకపోకలు సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో ఎప్పుడో నాలుగేళ్ళక్రిందట ఘాట్‌రోడ్లను మరమ్మతలు చేశారు. తారురోడ్లను పున:నిర్మించారు. అయితే ఈ రోడ్లు ఇప్పుడు బాగా దెబ్బతినడం. పలుచోట్ల గుంతలమయంగా మారింది. వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఘాట్‌రోడ్లను సరిచేయాలని భావించారు.

## సరిహద్దుల్లో నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలన

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా సరిహద్దుల్లో అక్రమ మద్యం దందాపై నిరంతర దాడులుఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలనను చేపట్టారు. సరిహద్దు ప్రాంతాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణా అణిచివేతకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ భారీ స్థాయిలో ఆపరేషన్ నిర్వహిస్తోంది. నవోదయం 2.0 కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలోని ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దులలోని కీలక ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడుల ద్వారా అనేక మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసమయ్యాయి, వందలాది లీటర్ల బెల్లం ఊట, నాటు సారా పట్టుబడింది.సాధారణ పరిపాలనా శాఖ (రాజకీయం) , ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా చెప్పారు.

## రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ హఠాన్మరణం

**- జిఎం ఏకె జైన్ సహా పలువురి సంతాపం**

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.కరణాకర్(40) సోమవారం హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సికింద్రాబాద్‌లోని లాలాపేట్‌లో నివసిస్తున్న ఆయన సోమవారం బాత్‌రూంకి వెళ్లి చాలా సేపటివరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత పిలిచిన తలుపుతట్టిన స్పందించకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహకారంతో తలుపులు పగులగొట్టి చూడగా విగతజీవిగా పడివున్నారు. వెంటనే లాలాగూడలోని రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

కరుణాకర్ నేపథ్యం :- స్వతహాగా ఎస్అండ్‌టీ విభాగానికి చెందిన ఆయన గత కొన్నేళ్ల క్రితం రైల్వే పౌరసంబంధాల విభాగానికి డిప్యూటేషన్‌పై వచ్చారు. మృధుస్వబావి,సౌమ్యుడు అయిన కరుణాకర్ సహచరులతో,పాత్రికేయులతో ఎంతో సన్నిహితంగా ఉంటూ రైల్వే మేనేజ్‌మెంట్, మీడియాలకు సమన్వయకర్తగా వ్యవహరించేవారు.

## రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన భూమి శ్వేత పత్రం విడుదల చేయండి వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు, ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఎఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లుగా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడ్రీ అని ప్రశ్నించారు. తాజాగా మరో 44 వేల ఎకరాలు గుంజుకోవడం మరో 4 మండలాల రైతులను మోసం చేయడమేనని అన్నారు.

## మోదుగుల పాపిరెడ్డి జీవితం అపురూపం

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : సోషలిజం,తెలుగుభాష,జాతీయ సాంప్రదాయాల పట్ల అచంచల విశ్వాసంతో కొనసాగిన మోదుగుల పాపిరెడ్డి జీవితం అపురూపమని వారి జ్ఞాపకాలు అజరామరమని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.ఆంధ్రరాష్ట్రంలో సోషలిస్టు నాయకుడిగా గత 50సంవత్సరాలుగా ప్రజలనోళ్లల్లో నానిన మోదుగుల పాపిరెడ్డి నిరాడంబరంగా జీవితం గడిపి రాజకీయ నాయకులు ఎలా ఉండాలో అలా జీవించి చూపించిన ధన్యజీవి అని అవగాహన సంస్థ నీరాజనాలర్పిస్తుంది.సోషలిస్టు ఉద్యమ జాతీయ నాయకులైన రామ్‌మనోహర్ లోహియా,మధులిమాయో,రాజ్‌నారాయణ్,మధు దండావతే,జార్జీ ఫెర్నాండేజ్ లాంటి హేమాహేమీలతో కలసి పనిచేసినా ఆ పరిచయాలతో ఏ పదవులు కోరని నిస్వార్ధ జీవి మోదుగుల పాపిరెడ్డి అని అవగాహన సంస్థ జేజేలు పలుకుతుంది.అవగాహన సంస్థ సభ్యునిగా సంస్థ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎన్నో సలహాలు,సూచనలు చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేశారని అవగాహన సంస్థ పాపిరెడ్డికి ఘనంగా నివాళులర్పిస్తుంది.

## పిట్టకొంచం..కూత ఘనం...రికార్డు సాధించిన హరిహిణి

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : స్థానిక ఏటుకూరురోడ్డులోని సూర్యదేవర పేటకు చెందిన మౌనిక్‌శ్రీ అకాడమీ విద్యార్థిని శ్యామల హరిహిణి జ్ఞాపకశక్తితో అపర ప్రతిభావంతురాలిగా గుర్తింపుపొందింది.హరిహిణి మౌనిక్‌శ్రీ అకాడమీలో జ్ఞాపకశక్తిలో ప్రత్యేకశిక్షణ తీసుకుంటుంది.గణిత శాస్త్రజ్ఞుల పేర్లు వారు కనిపెట్టిన శాస్త్రాలపేర్లు మొత్తం 45పేర్లను కేవలం 1నిమిషం 19నిమిషాల వ్యవధిలోనే చెప్పి రికార్డు సాధించింది.ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థవారు ఈ చిన్నారి ప్రతిభను గుర్తించి రికార్డుకు సంబంధించి ధృవీకరణ పత్రం,మెడల్,జ్ఞాపిక అందించారు.చిన్నారి తల్లిదండ్రులు శ్యామల రవికిషోర్‌రెడ్డి,సావిత్రి నల్లపాడులో నివాసం ఉంటున్నారు.తండ్రి వ్యాపారం,తల్లి గృహిణి.రికార్డు ధృవీకరణ పత్రాన్ని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి చేతుల మీదుగా అందుకుంది.మౌనిక్‌శ్రీ అకాడమీ డైరెక్టర్ బోడేపూడి రామారావు,మెమోరీ ట్రైనర్ బోడేపూడి నాగస్వప్న ప్రత్యేకంగా చిన్నారిని అభినందించారు.

## పెద్ద వయస్సువారు కంటి వ్యాధులు,వైద్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నపెద్దల మాటను దృష్టిలోపెట్టుకొని అన్ని అవయవాల్లో ముఖ్యమైన నేత్రాల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని నేత్ర వైద్యురాలు డాక్టర్ శ్రావణి లక్ష్మీ అవగాహన సంస్థలో జరిగిన ఆరోగ్యసభలో అన్నారు.కళ్ళ ఆరోగ్యం నిర్లక్ష్యంతో చూపు కోల్పోయిన లేదా మందగించిన మనం రోజువారి కార్యకలాపాల కొరకు ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందన్నారు.పెద్దవయస్సు వారిలోముఖ్యంగా రెండు సమస్యలు చూస్తుంటామని అందులో ఒకటి శుక్లం సమస్యల వయస్సు మీద పడినవారికి సహజంగా వస్తుందని,శస్త్ర చికిత్స ద్వారా కంటిలో అద్దాలు అమర్చి కంటి చూపు మంచిగా ఉండేలా అధునాతన వైద్య విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయన్నారు.సభలోహాజరైన వారు నేత్ర సమస్యలపై లేవనెత్తిన సందేహాలను డాక్టర్ శ్రావణి లక్ష్మీ ని అవగాహన సదస్సు ఘనంగా సత్కరించారు.సమావేశానికి టివి సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా వాణిజ్యవేత్త బాదం బసవగుప్త,విశ్రాంత అధికారి వి.సత్యనారాయణ లు సభలో ప్రసంగించారు.

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడం చారిత్రాత్మకం

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : గవర్నర్ల నుంచి ఆమోదం నిమిత్తం రాష్ట్రపతి వద్దకు వచ్చే బిల్లుల విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానం 3నెలల గడువు విధించడం చారిత్రాత్మక నిర్ణయమని ఇలా సుప్రీంకోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం దేశ చరిత్రలో ఇదే ప్రదమమని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.గవర్నర్ల తీరు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నప్పుడు వారి నిర్ణయాలు రాజ్యాంగ నిబంధలనకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు కోర్టులు న్యాయ సమీక్ష చేయడం తప్పేమీ లేదని సుప్రీంకోర్టు అదే చేసిందని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.

## కిమ్స్ శిఖర హాస్పటల్‌లో అధునాతన వైద్యం

గుంటూరు క్రైమ్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : కిమ్స్ శిఖర హాస్పటల్లో అనుభవజ్ఞులైన వైద్యబృందంతో సంక్లిష్టమైనప మెదడు శస్త్ర చికిత్స విజయవంతంగా చేశారు.డాక్టర్ నూర ప్రదీప్‌కుమార్‌రెడ్డి,డాక్టర్ చిట్యం లక్ష్మణ్ మెదడులోగల 4కణితలకు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి రోగి ప్రాణాలు కాపాడటం జరిగింది.50ఏళ్ళ మహిళకు తరచుగా బాధపడుతూ ఎన్నో హస్పటల్స్ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయిందని గుంటూరుకిమ్స్ శిఖర హాస్పటల్‌లో డాక్టర్ నూర ప్రదీప్‌కుమార్‌రెడ్డి ని సంప్రదించితే అది మెనింగియోమాటోసిస్ అనే అరుదైన వ్యాధిగా గుర్తించారు.అత్యాధునిక వైద్య పద్దతులైన న్యూరో నావిగేషన్ 25టైమ్స్ మల్టిపుల్ చేసి మైక్రోస్కోప్,న్యూరో డ్రిల్,ఇంట్రామానిటరింగ్ వంటి అధునాతన వైద్య విధానాలు,అత్యాదునిక వైద్య పరికరాలతో ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగింది.పేషెంట్ పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ చేయడం జరిగింది.




## చిరస్మరణీయులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : భారత రాజ్యాంగం ద్వారా సమసమాజ స్థాపన కొరకు విశేష కృషిచేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రజలందరి హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచి ఉన్నారని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా,శాఖా గ్రంధాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి సమావేశానికి అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధి గేరా మోహనరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయిని భావించి,చదువు-చదవించు,అభివృద్ధి చెందు అని అంబేద్కర్ తెలిపారని,ఆయన ఆశయ సాదనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి,విశ్రాంత ఉపాధ్యాయులు గుగ్గిలం సాయిబాబు,వార్డు మెంబర్ వెలినేని శివయ్య,అన్నలదాసు, విజే ందరరావు,పిల్లి మార్కు,గేరా వెంకటేశ్వర్లు,వీరయ్య, ఆనందరావు, సబ్బారావు,మంజుల,మల్లిక తదితరులు పాల్గొన్నారు.



## నల్లపాడు ఎస్సీకాలనీలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలి

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : నల్లపాడులోని ఎస్సీకాలనీలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలని సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు,ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు,కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ లకు వినతిపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు స్థానిక కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనందోత్సాహాల మధ్య కేక్ కటచేసి,పిల్లలకు పెద్దలకు మిఠాయిలు,శీతలపానీయాలు పంపిణీ చేశారు.గత 35సంవత్సరాల నుండి గుంటూరు పరిశుద్ధరావు చేస్తున్న సామాజిక సేవలను గ్రామస్తులు ఈ సందర్భంగా కొనియాడారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు సొంగ వెంకటరమణ,సూర్యతేజ.పి.సుబ్రహ్మణ్యం, జి.రత్నబాబు,అంకం సారిబాబు,నడవ జకరయ్య,ఎనమాల కోటేశ్వరావు,గద్దె ఆత్మరావు,జి.చైతన్య,పి.నాని,వంశీ,తురక కోటి తదితర దళిత,బహుజన సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు,సంఘస్థులు, తదితరులు పాల్గొన్నారు.



**--మిర్చియార్డు సెంటర్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వేడుకలు**

గుటూరు మిర్చియార్డు నల్లపాడు రోడ్డు భవానిపురం సెంటర్లో యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో జొన్నకూటి శ్రీనివాసరావు,దండు అమృత,రాగంటి వినయ్ బాబు,ప్రశాంత్ గౌడ్,హరీష్‌సాయి, వెంకటేష్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు జాతీయస్థాయి అవార్డులు

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం పెదకూరపాడు హైస్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ వేళాంగిణి జ్యోతి కి సోషల్ టీచర్‌లుగా పనిచేస్తున్న కూచిపూడి సరితకు,రెబ్బవరపు శిరీషకు,తెలుగు టీచర్‌గా పనిచేస్తున్న మారేపల్లి సీతామహాలక్ష్మీకి సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోజరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డుల ప్రధానోత్సవంలో ఆయా అవార్డులను అందజేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు,తాటికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు వేళాంగిణి జ్యోతి మాట్లాడుతూ ఈ అవార్డులు రావడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.విలువలతో కూడిన విద్యను,సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల అందిస్తుందని,తక్కువ ఫీజుతో అత్యుత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్దికి పాఠశాల యాజమాన్యం ఎంతగానో కృషిచేస్తుందని పేర్కొన్నారు.అవార్డు గ్రహీతలకు జ్ఞాపిక ప్రశంసా పత్రంతో పాటు దుశ్శాలువా కప్పి,పుష్పగుచ్చంతో నిర్వాహకులు అభినందించారు.







## ఘనంగా అంబేద్కర్ జయంతి



ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : నవభారత రాజ్యాంగం నిర్మాతకు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి వైసిపి యూత్ అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాద్దు) ఆధ్వర్యంలో సోమవారం కంభంపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి, మామిడి, జొన్న నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సనపేట మండలాల్లో ఆదివారం రాత్రి భారీ ఈదురు గాలులకు అకాల వడగళ్ల వర్షానికి మామిడి మొక్కజొన్న వరి పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని వెంటనే నష్టపోయిన పంటలను వెంటనే వ్యవసాయశాఖ ఉద్యానశాఖ రెవెన్యూ శాఖ అధికారులు పర్యటించి పంటనష్టం అంచనాలను తయారుచేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వానికి పంటల నష్టం అంచనాల నివేదిక పంపాలని తిరువూరు నియోజక సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తేళ్ళూరి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు అప్పులు చేసి పంటలపై పెట్టుబడులు పెట్టి పీకల లోతు అప్పుల్లో కూరుకుపోయారని ఈ సమయంలో అకాలంగా భారీ ఈదురుగాలులు వడగళ్లవానతో చేతికి వచ్చిన పంటలు నష్టపోయిన సన్నచిన్నకారు రైతులు పీకలలోతు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇకతమకు పురుగుల మందే శరణ్యమని ఆవేదన చెందుతున్నారని సురేష్ అన్నారు. కూటిమి ప్రభుత్వం రైతుల పట్ల కనికరం చూపించి ఆదుకోవాలని సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అంబేద్కర్ భారత రాజ్యాంగ ప్రపంచానికి స్ఫూర్తి

ఎ కొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో నాయకులతో కార్యకర్తలతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగం ప్రపంచానికి స్ఫూర్తి అని హైస్కూల్లో డా.అంబేద్కర్ విగ్రహానికి కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డితో పాటు తుళ్లూరు కృష్ణ, కుప్పాల బాబు, అలవాల నాగప్రసాద్ రెడ్డి, పందిళ్ల నాగరాజు యువత పాల్గొన్నారు.



## విఎంసి మినిస్టీయల్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అడిషనల్ కమీషనర్ జి చంద్రశేఖర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆక్రమంలో ఆయన మాట్లాడుతూ బడుగు



బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటరానితనాన్ని అణిచివేయాలని అంతులేని కృషి చేశారన్నారు. ఆ క్రమంలో అధికారులకు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల్ నాయక్, వెటర్నరీ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, మేనేజర్ ఎయుబి శర్మ, సిసెక్షన్ సూపరింటెన్‌డెంట్ హరికృష్ణ, పిఎస్ భగవాన్, అసోసియేషన్ ప్రెసిడెంట్ దారా రాంబాబు, జనరల్ సెక్రటరీ ఎస్వీఎస్ చలంగారు, చీఫ్ అడ్వయిజర్ విఎంవి రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీ తుపాకుల ప్రతాప్, ట్రెజరర్ సదల నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఎస్‌వి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గుర్రం వెంకటేశ్వరరావు, ఎల్ శివనాగకిరణ్, వి గోపాలకృష్ణ, బి రాజేంద్రచేతన్ తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టాల క్షేత్ర పరిశీలన



తిరువూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : తిరువూరు మండలం రోలుపడి, సూరవరం గ్రామాల్లో భారీ వర్షము కారణంగా తిరువూరు ఆర్డీవో మాధురి క్షేత్ర పరిశీలన చేసి పంటలకు కలిగిన నష్టం పరిశీలించి ధాన్యం రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## బిఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

తిరువూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : తిరువూరు పట్టణంలో డాక్టర్ బాబాసాహేబ్ బిఆర్ 134జయంతి వేడుకలు సోమవారం వైసిపి కార్యాలయంలో బోసుబొమ్మ సెంటర్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ డాక్టర్ బాబాసాహేబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితో పాటు పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహోన్నత లగ్జరీ వెస్పా స్కూటర్



విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : లెజెండరీ స్కూటర్ బ్రాండ్ వెస్పా నుండి మహోన్నతమైన లగ్జరీ స్కూటర్‌లను అందించడంలో కొత్త దశగా విజయవాడలో జరిగిన ఆవిష్కరణలో వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత మోటోప్లెక్స్ డీలర్ ఇన్నోవియా మోటార్స్ అద్భుతమైన 2025 వెస్పా పోర్ట్‌పోలియోను కరూర్ వైశ్యా బ్యాంక్ మాజీ మేనేజర్ కె శ్రీనివాస్, ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ బాబూరావు తదితరులు ప్రారంభించారని పియోజియో వెహికల్స్ ప్రై లిమిటెడ్ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ తెలిపారు.

## ప్రపంచ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : బుద్ధుడు,అశోకుడు తర్వాత ఆసియా నుండి ప్రపంచ దేశాలను వెలిగిస్తున్న జ్ఞాన సూర్యుడు డాక్టర్ అంబేడ్కర్ అని ఆయనది విశ్వజనీన భావన అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు నివాళులర్పించారు.జయంతి కార్యక్రమంలో విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివమ్,అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి లు మాట్లాడుతూ అంబేడ్కర్ తన అధ్యాయనం ద్వారా మహా వంవా హో పాధ్యాయుడిగా ఎదిగారన్నారు.అనేక సందర్భాల్లో ఆయనకు ఎదురు వాదించిన మహాత్మాగాంధీ,జవహర్ లాల్‌నెహ్రూలు సైతం భారత రాజ్యాంగ నిర్మాణ విషయంలో ఆయన్ను అభినందించక తప్పలేదన్నారు.కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు పి.భావన్నారాయణ,బాలినేని శివరామకృష్ణయ్య,కొత్త పూర్ణచంద్రరావు,జి.భాస్కరరావు,డేవిడ్,పీటర్ తదితరులు అంబేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు.




## సిహెచ్ మస్తానయ్యకు ఘన సన్మానం

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై అలయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కళారత్న (హంస) అవార్డును ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య అందుకున్న సందర్భంగా సత్కార సభ జరిగింది.అతిథులుగా సాహితీవేత్త ధనకుదరం సీతారామానుజాచార్యులు,భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ నిర్వాహకులు బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతులు,ఆలయ కమిటీ పాలకమండలి ఘనంగా సత్కరించారు.నగరంలోని పలు కళాసంస్థలు,ఆధ్యాత్మిక సంస్థలు,పురప్రముఖులు,ఆలయ అర్చకస్వాములు వేదమంత్రాల నడుమ మస్తానయ్యను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ధనకుదరం సీతారామానుజాచార్యులు మాట్లాడుతూ బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం,ప్రతిష్ట జరిగినప్పటినుంచి ఉపాధ్యక్షులుగా 2010నుంచి అధ్యక్షులుగా ఉండి ఆర్థిక వ్యవహారాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ప్రముఖపాత్ర వహించారని,ప్రస్తుతం ప్రాక్టీస్ వదిలి దేవాలయ కార్యక్రమాలు ఇతర ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై రామాయణ వైజయంతి,యజ్ఞయాగాలు మొదలగు కార్యక్రమాల నిర్వహణలో నిమగ్నమై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ కోశాధికారిగా ఉండి మహాభారతి వైజయంతి,రామాయణ వైజయంతి,కార్యక్రమాల నిర్వహణలో సహకారమందిస్తున్నారని,సామాజిక,ధార్మిక తత్పరత కలిగిన చిట్టిపోతు మస్తానయ్య ని ఈ విధంగా సత్కరించుకోవడం ఆనంద దాయకమన్నారు.సన్మాన కార్యక్రమానికి ముందుగా చిమట రాఘవరావు గొట్టిపావు వారిచే సుందరకాండ ప్రవచన కార్యక్రమం జరిగింది.

## విఎస్ఆర్ హైస్కూల్లో డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : విఎస్ఆర్ హైస్కూల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు శోభాయమానంగా జరిగాయి.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.విఎస్ఆర్‌స్కూల్ డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు తన సందేశంలో అంబేడ్కర్ సమానత్వ భావన,విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు.ఈ సందర్భంగా విద్యార్థులచే నృత్యాలు,దేశభక్తి గీతాలు,డాక్టర్ అంబేడ్కర్ జీవిత అంశాలపై ప్రసంగాలు నిర్వహించారు.వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెరిగి,డాక్టర్ అంబేడ్కర్ ఆశయాలను పాటించాలన్న సంకల్పం బలపడినట్లు డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు తెలిపారు.




**సెయింట్ లారెల్స్‌లో ...**

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : సెయింట్ లారెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు.ఆయన రచించిన రాజ్యాంగాన్ని ఇప్పటికీ అనుసరిస్తున్నామని,ఆయన గొప్ప విద్యావేత్త,సంఘసంస్కర్త,జాతి విచక్షణ ఉండకూడదని చెప్పిన సంఘ సంస్కర్తల్లో ఒకరని పేర్కొన్నారు.భారత ప్రభుత్వం ఆయనకు భారత రత్న బిరుదు నిచ్చి సత్కరించిందని ఆయన అడుగుజాడల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు నడుస్తూ భారత దేశాన్ని సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు.మేడమ్ శశికుమారి మాట్లాడుతూ విద్యార్థులు అందర్ని సమానంగా చూడాలని విద్యార్థులకు,విద్యార్థుల మధ్య తారతమ్యాలు చూపకూడదని ఎన్ని అవాంతరాలు వచ్చిన మన లక్ష్యాన్ని సాదించుకోవాలనే స్ఫూర్తిని ఆయనే ఇచ్చారన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్ సాయి శ్రీకర్,హెచ్‌ఎం మీనాక్షి,ప్రిన్సిపాల్ కళ్యాణి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.



## పేద మహిళలకు చీరల పంపిణీ

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,దళిత బహుజన సంఘ నాయకులు మేడిద బాబురావు నేతృత్వంలో మంగళదాస్‌నగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వేదికగా పేద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్య క్రమం జరిగింది.కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్,జిఎంసీ ఇన్‌చార్జ్ మేయర్ సజీలా స్థానిక కార్పొరేటర్,మంగళదాస్ నగర్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.లౌకిక రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని ప్రశంసించారు.కార్యక్రమంలో స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.మేడిద బాబురావు మాట్లాడుతూ దళిత బహుజనులు ఐకమత్యంతో ఉంటేనే ఏదైనా సాధించగలరని ముఖ్యంగా విద్యతోనే జ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంపొందించుకొని హక్కుల సాదనకు దోహదకారిగా మారుతాయని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు కలెక్టరేట్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : 2025-26 ఆర్థిక సంవత్సరంలో గుంటూరు జిల్లాలోని ఎస్సీ లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ "ఆర్థిక మద్దతు పథకాలు" మంజూరు చేయడానికి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.గత 5ఏండ్లలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి లబ్దపొందని వారు దారిద్రరేఖకు దిగువనున్న వారు వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 14 నుంచి మే 10-2025 వరక అవకాశం కల్పించారని కార్యనిర్వాహక సంచాలకులు ఎస్సీ కార్పొరేషన్ గుంటూరు జిల్లా తెలియజేశారు.మరిన్ని వివరాలకు https://apobmms.apcfss.in ను సందర్శించవలసిందిగా తెలియజేశారు.

## దళితుల అభ్యున్నతిలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కృషి ఎనలేనిది

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఏసుబాబు మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కృషి ఎనలేనిదన్నారు.రాజ్యాంగం రచించడం ఎంతో ప్రయాసతో కూడినదని అలాంటి ప్రయాసను లక్ష్యపెట్టకుండ ఆ రాజ్యాంగ నిర్మాణం కొరకు పనిచేసిన ధీరుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అన్నారు.రెండు సంవత్సరాల 11నెలల 18రోజుల వ్యవధిలో రాజ్యాంగాన్ని రచించి భారత ప్రజానీకానికి అందించారన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ,గుంటూరు పల్నాడు జిల్లాల ఉమ్మడి గౌరవాధ్యక్షులు మాచర్ల కెనడీ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ మాదిగ, ఒన్ టౌన్ అధ్యక్షుడు బల్లారపు శ్యామ్ మాదిగ,ఒన్ టౌన్ ఉపాధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ, టూటౌన్ అధ్యక్షుడు ఇనుబర్ల సురేష్ మాదిగ,మహిళా అధ్యక్షురాలు శివమ్మ,ఉపాధ్యక్షులు కమలమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహానాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని లు ఆయన సేవలను కొనియాడారు.డాక్టర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక చౌడవరంలోని ఆర్‌విఆర్‌జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది,విద్యార్థులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.డాక్టర్ అంబేడ్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమైందని,సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిరంరత పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



## సందేశాత్మకంగా... కనకపుష్యరాగం...

గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : స్థానిక ఎల్‌విఆర్ అండ్ సన్స్ క్లబ్ మరియు రిడింగ్ రూమ్ కొరిటెపాడు వేదికగా డాక్టర్ మురళీమోహన్ 52సంవత్సరాల కళారంగ ప్రస్థానం, గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి,వైకే నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ సంయుక్తంగా ఏప్రిల్ 13నుంచి 16వరకు నిర్వహిస్తున్న నాటకోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం హెచ్‌విఆర్ ప్రసాద్ నిర్వహణలో స్వర్గీయ రాఘవ రచించిన ఎస్‌కె మిశ్రో దర్శకత్వం వహించిన దృశ్యవేదిక విజయవాడ వారి కనకపుష్యరాగం నాటకం సందేశాత్మకంగా సాగింది.సభా కార్యక్రమంలో వైకే నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ ,రామరాజు ఫౌండేషన్ చైరమ్మన్ రామరాజు శ్రీనివాసరావు,కళావిపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు,కన్వీనర్ గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి ,కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్,పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు,దోగిపర్తి శంకరరావు,నాయుడు గోపి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వైకే నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలల వేసి కార్యక్రమాలను ప్రారంభించారు.వైకే నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారాన్ని దోగిపర్తి శంకరరావు కు అందించి సత్కరించారు.కార్యక్రమంలో పాల్గొన్న జి.మల్లికార్జునరావు, డి.తిరుమలేశ్వరరావు,జానీభాషాల నిర్వహణలో అతిధులను కళాకారులను సత్కరించారు.ఈ సందర్భంగా లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం రెండు నాటికలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.



## కన్నా స్కూల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు

గుంటూరు విద్య,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : స్థానిక పాతగుంటూరులోని కన్నా విద్యాసంస్థల్లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల అదినేత కన్నామాస్టారు మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ మన భారత రాజ్యాంగ నిర్మాతగా,యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచారు బాబా సాహెబ్ అంబేడ్కర్ అణగారిని వర్గాల్లో చైతన్యం నింపిన అంబేడ్కర్ వంటి గొప్ప వ్యక్తి జయంతిని మన స్కూల్లో జరుపుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తంచేశారు.కార్యక్రమంలో విద్యార్దినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,తదితరుల పాల్గొన్నారు.




15-4pg10exL.qxd:15-4pg10exL.qxd 15/04/25 10:34 PM Page 1



# ఫోర్లు, సిక్సర్లతో సెంచరీలు



క్రిస్ గేల్



బ్రెండన్ మెకల్లమ్



అభిషేక్ శర్మ



రిషబ్ పంత్



యశస్వి జైస్వాల్

## దుమ్ము రేపిన ప్లేయర్స్

## ఐపిఎల్‌లో నయా ట్రెండ్

**న్యూఢిల్లీ:** చాలా మంది బ్యాట్స్‌మెన్ ఫోర్లు, సిక్సులు, సెంచరీలు చేయడం సర్వసాధారణం. కానీ, పలువురు బ్యాట్స్‌మేన్లు ట్రెండ్‌ను మార్చారు. తమ ఇన్నింగ్స్‌లో కేవలం ఫోర్లు సిక్సర్లు అనే కాదు. ఆ ఇన్నింగ్స్‌లో వాళ్లు కొట్టిన సిక్సులు, ఫోర్లు కలిపితే సెంచరీ మార్క్ దాటింది. ఈ విధంగా ఐపిఎల్ 2008 నుంచి ఇప్పటి వరకు కేవలం 8 మంది బ్యాట్స్‌మెన్ మాత్రమే ఈ ఘనతను సాధించగలిగారు. సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన రికార్డు క్రిస్ గేల్ పేరు మీద ఉంది. ఐపిఎల్ 2013లో ఆడిన 175 పరుగుల ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల ద్వారా 156 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో మొత్తం 13 ఫోర్లు, 17 సిక్సర్లు బాదాడు. అంతకు ముందు అతడు 2012లో తన 128 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 106 పరుగులు చేశాడు. అందులో 7 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. అలాగే 2015 లో 115 పరుగులు చేసిన తన ఇన్నింగ్స్‌లో కూడా బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను 7 ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. ఇక ఈ జాబితాలో బ్రెండన్ మెకల్లమ్ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 2008 ఐపిఎల్‌లో తన 158 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీలు అంటే సిక్సర్లు, ఫోర్ల ద్వారా 118 పరుగులు చేశాడు. కేకేఆర్ తరపున ఆడుతున్న మెకల్లమ్ ఆర్సీబీతో జరిగిన ఆ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఇక 2025లో పంజాబ్ కింగ్స్‌పై తుఫాను ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ, సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన వారిలో మూడవ స్థానంలో ఉన్నాడు. అతని 141 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 116 పరుగులు చేసి 14 ఫోర్లు, 10 సిక్సర్లు కొట్టాడు. కాగా 2016 ఐపిఎల్‌లో డివిలియర్స్ 129 పరుగుల ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 12 సిక్సర్లు బాదాడు. అలా బౌండరీలతో 112 పరుగులు సాధించాడు. 2015లో 133 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతను 19 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. యశస్వి జైస్వాల్ బౌండరీలద్వారా 112 పరుగులుచేశాడు. 2023లో జైస్వాల్ 124 పరుగుల ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. 2008 ఐపిఎల్‌లో సనత్ జయసూర్య 114 పరుగులు చేసినప్పుడు, అతను బౌండరీల ద్వారా 102 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో సనత్ జయసూర్య 9 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. అలాగే ఐపిఎల్ 2018లో సన్ రైజర్స్‌పై రిషబ్ పంత్ 128 పరుగులు చేసినప్పుడు, ఆ ఇన్నింగ్స్‌లో పంత్ 15 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. 2022లో డికాక్ తన 140 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు, 10 ఫోర్లు కొట్టాడు.



## ఐసిసి మహిళల వన్డేలో..
# కొనసాగుతున్న బంగ్లాదేశ్ జోరు
### ఐర్లాండ్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో బంగ్లాదేశ్ జట్టు జోరు కొనసాగుతోంది. లాహోర్‌లో జరిగిన పోరులో బంగ్లాదేశ్ జట్టు 2 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలు పొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 235 పరుగులు భారీ స్కోరు చేసింది. లౌరా డెలానీ (75 బంతుల్లో 63, 6 ఫోర్లు) హాఫ్ సెంచరీ సాధించగా, ప్రెండర్‌గాస్ట్ (41), అమీ హంటర్ (33) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రాబియా ఖాన్ 3, ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ మహిళల జట్టు 48.4 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 240 పరుగులు చేసింది. ఒక దశలో బంగ్లాదేశ్ 94 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే రీతూ మోనీ (61 బంతుల్లో 67 పరుగులు నాటౌట్, 6 ఫోర్లు, 1 సిక్స్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సహకారంతో బంగ్లాదేశ్‌ను విజయతీరానికి చేర్పించిది. అంతకు ముందు కెప్టెన్ నిగార్ సుల్తానా (68 బంతుల్లో 51, 7 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకుంది. ఐర్లాండ్ బౌలర్లలో ప్రెండర్‌గాస్ట్, అర్లీనా కెల్లి చెరో 2 వికెట్లు తీశారు. కాగా ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 4 పాయింట్లతో పట్టిన అగ్రస్థానానికి చేరింది. తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 15న స్కాట్లాండ్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది.

## స్విమ్మింగ్‌లో 16 యేళ్ల
# వరల్డ్ రికార్డు బ్రేక్



**న్యూఢిల్లీ:**నపురుషుల స్విమ్మింగ్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో 16 ఏళ్లుగా ఎవరూ అధిగమించని ప్రపంచ రికార్డు తాజాగా బద్దలైంది. స్విమ్ ఓపెన్ స్టాక్ హోమ్ టోర్నమెంట్‌లో జర్మనీకి చెందిన లుకాస్ మార్టిన్ ఈ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం నెగ్గిన లుకాస్ మార్టిన్ 400 మీటర్లను 3 నిముషాల 39.96 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచాడు. ఈ క్రమంలో 2009 నుండి పాల్ బీడెర్మన్ (3 నిముషాల 40.07 సెకన్లు) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మార్టిన్ అధిగమించాడు.. 2009లో రోమ్‌లో జరిగిన ప్రపంచ ఛాపియన్‌షిప్‌లో సూపర్ సూట్స్ ధరించి బీడెర్మన్ ఈ రికార్డును నొలకొల్పాడు. ఇక 2010లో ప్రపంచ స్విమిఙ్మంగ్ సమాఖ్య సూపర్ సూట్స్‌ను నిషేధించింది.

## వరల్డ్ కప్ ఆర్చరీలో..
# భారత్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నమెంట్‌లో పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో భారత్ జట్టుకు రజత పతకం లభించింది. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో జరిగిన ఫైనల్లో భారత్‌కు చెందిన బొమ్మదేవర ధీరజ్, అతాను దాస్, తరుణ్ దీప్ రాయ్‌లతో కూడిన భారత్ జట్టు 1-5 సెట్‌ల తేడాతో లీ జాంగ్‌యువాన్, కావో వెన్‌చావో, వాంగ్ యాన్‌లతో కూడిన చైనా జట్టు చేతిలో ఓటమి చవి చూసింది. తొలి సెట్‌లో రెండు జట్లు 54-54తో సమంగా నిలిచి చెరో పాయింట్ దక్కించుకున్నాయి. రెండో సెట్‌ను చైనా 58-55తో నెగ్గి 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత మూడో సెట్‌ను చైనా 55-54తో సొంతం చేసుకుని 5-1తో స్వర్ణ పతకాన్ని ఖరారు చేసుకుంది. ఆర్చరీ సీజన్ తొలి టోర్నీలో ఇప్పటి వరకూ భారత్‌కు మూడు పతకాలు లభించాయి.

## ఓపెన్ ఎటిపి ఛాలెంజర్‌లో..
# భారత్ డబుల్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** మెక్సికో సిటీ ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-125 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ డబుల్స్ మూడో ర్యాంకర్ శ్రీరామ్ బాలాజీ జోడీ పోరాటం ముగిసింది. మెక్సికో సిటీలో జరిగిన ఈ టోర్నీ డబుల్స్ సెమీ ఫైనల్లో టాప్ సీడ్ శ్రీరామ్-మెక్సికో చెందిన మిగెల్ రేయ్ వరేలా ద్వయం 4-6, 5-7తో మెక్సికోకు చెందిన సాంటియాగో గొంజాలెజ్-అమెరికాకు చెందిన ఆస్టిన్ క్రాయిసెక్ జోడీ చేతిలో పరాజయం పాలైంది. 86 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బాలాజీ-వరేలా మూడు ఏస్‌లు సంధించి, ఎనిమిది డబుల్ ఫాల్ట్‌లు చేశారు.. తమ సర్వీస్‌ను మూడు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశారు. సెమీ ఫైనల్లో ఓడిన శ్రీరామ్-వరేలాలకు 3,470 డాలర్లు (2లక్షల 98 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# వాణిజ్యం

# చైనాలో ఆపిల్ ఉత్పత్తి స్టార్ట్: టిమ్ కుక్

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయంగా తయారీ రంగాన్ని వృద్ధి చేయాలనే లక్ష్యంతో టారిఫ్ యుద్ధానికి తెరతీయగా.. పెద్ద కంపెనీలు మాత్రం అది సాధ్యం కాదంటు న్నాయి. అపిల్ సీఈవో టిమ్ కుక్ ఈ విషయాన్నే వెల్లడి స్తున్న ఓ పాత వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన అపిల్ భవిష్యత్తులో కూడా అక్కడ ఉత్పత్తిని కొనసాగి స్తుందని వెల్లడించారు. 'చైనా విషయంలో కొంత గందర గోళం ఉంది. దీనిపై కనీసం నా అభిప్రా యం చెబుతాను వినండి. చైనాలో కార్మికులు చౌకగా లభిస్తారు కాబట్టి అందరూ.. అక్కడ ఉత్పత్తి చేపడతారని భావిస్తుంటారు. మరి చైనాలో చాలాఏళ్ల క్రితమే తక్కువ వేతనాలను రద్దు చేశారు. కానీ, అక్కడ అత్యంత నైపుణ్యం ఉన్న కార్మికులు ఒకే ప్రదేశంలో లభిం చడం మాత్రం కంపెనీలకు ఓ అడ్వాంటేజ్. ఆపిల్ ఉత్పత్తికి అత్యాధునిక పరికరాలు, అత్యంత కచ్చితత్వం అవసరం. పరి కరాల వినియోగంలో నిపుణులైన వారి విషయంలో చైనా



ముందుంది. ఇక అమెరికాలో టూలింగ్ నిపుణులు మొత్తాన్ని కలిపినా.. ఓ గది కూడా నిండరు. అదే చైనాలో వారిని కలిపితే కొన్ని ఫుట్‌బాల్ గ్రౌండ్లు నిండిపోతాయ్ అని వెల్లడించారు. ఈ వీడియోకు నెటిజన్ల నుంచి సానుకూల స్పందనలు వస్తున్నాయి. ఐఫోన్ సహా ఇతర పరికరాల విషయంలో పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి యాపిల్ చైనాలోని తయారీ రంగ నెట్‌వర్క్‌పై ఆధారపడుతోంది. అదే సమయంలో ఇతర మార్కెట్ల పై ఆ సంస్థ దృష్టిపెట్టింది. ముఖ్యంగా భారత్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం మెరుగుపడటంతో ఆపిల్ ఇక్కడి ప్లాంట్లను కూడా బలోపేతం చేస్తోంది.

# ఎఫ్‌పిఐలు రూ.31,575 కోట్లు విత్‌డ్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌తో సహా చాలా దేశాలపై అమెరికా విధించిన భారీ సుంకాల కారణంగా విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) ఈ నెలలో ఇప్పటి వరకు భారీ మొతనతంలో నిధులను ఉపసంహరించు కున్నారు. దేశ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతర్జాతీ యంగా ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అస్థిరత, పెరుగు తున్న టారిఫ్ ఆందోళన కారణంగా పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలహీనంగా ఉందని పరిశ్రమ వర్గాలు




తెలిపాయి. డేటా ప్రకారం ఏప్రిల్ 1-11 తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీల నుంచి రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నాయి. దీంతో 2025లో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐ లు మొత్తం ఔట్‌ఫ్లో రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రస్తుతా నికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావం కారణంగా మాత్రమే భారత్ ఈక్విటీల్లో అమ్మకాలు జరుగుతున్నాయి.

కీలక భౌగోళిక రాజకీయాల్లో రిస్క్ ఆధారంగా మార్కెట్లు ప్రతిస్పందిస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య కొనసాగు తున్న వాణిజ్య యుద్ధం నేపథ్యం లో కొంతకాలానికి ఎఫ్‌పిఐలు తిరిగి భారత్‌ను పెట్టుబడులకు ఎంచుకుంటాయని ఇన్వెస్టర్లు తెలిపారు. భారత్‌కు స్వతహాగా ఉన్న స్థానిక డిమాండ్, వాణిజ్యపరమైన నిర్ణయాలు దీర్ఘకాలంలో ఎఫ్‌పిఐలకు భారత్ సరైన ఎంపికగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.


# బెల్జియంలో చోక్సీ అరెస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్లు మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా ఛోక్సీని అరెస్టు చేయగా, ప్రస్తుతం అతడు జైల్లోనే కొనసాగు తున్నాడు. అయితే, అనారోగ్య కారణాల రీత్యా అతడు వెంటనే బెయిల్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు చోక్సీ అప్పగింతకు బెల్జియం ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను దాదాపు రూ.13,500 కోట్లకు పైగా మోసం చేశారని అభియోగాలున్నాయి. 2018లో ఆరోపణలు వెలువడిన అనంతరం అనంతరం చోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోడీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) విదేశాలకు పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వాబార్బుడా పౌరసత్వం పొందగా, నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. వీరిని ఇండియాకు రప్పించేందుకు భారత ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇటీవల ఇండియా పర్యటన కోసం ఆంటిగ్వాబార్బుడా విదేశాంగ మంత్రి ఈపీ ఛెత్ గ్రీన్ వచ్చారు. మెహుల్ ఛోక్సీ ప్రస్తుతం తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లినట్లు తెలిసిందని చెప్పారు. అయితే ఛోక్సీ తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరుదేశాలు కలిసి పనిచేస్తు న్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఛోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకు న్నాడని గతనెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆ దేశ జాతీయురాలైన తన భార్య ప్రీతి చోక్సీ సాయంతో 2023 నవంబరులో అతడు ఎఫ్ రెసిడెన్సీ కార్డ్ పొందినట్లు సమచారం. అయితే ఈ కార్డు ద్వారా కొన్ని షరతుల కింద జీవిత భాగస్వామితో కలిసి బెల్జియంలో చట్టబద్ధంగా ఉండొచ్చు. దీనికోసం ఛోక్సీ తప్పుడు పత్రాలు ఉపయోగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక, చోక్సీ ఇప్పటికీ భారత పౌరసత్వాన్ని వదులుకోలేదు. ఇదిలా ఉండగా ఈ కేసులో మరో నిందితుడు నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్నాడు. పై పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ విజిల్ బ్లోవర్ హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశానికే ఛోక్సీ వల్ల మోసపోయిన వారందరికీ ఇది శుభవార్త. వీలైనంత త్వరగా భారతదేశానికి తిరిగి తీసుకొచ్చి, దోచుకున్న డబ్బును తిరిగి పొందడం ముఖ్యం. అయితే ఛోక్సీ భారతదేశానికి తిరిగి తీసుకురావడం అంత సులభం కాదు. ఎందుకుంటే దీని నుంచి తప్పించుకునేందుకు విజయ మాల్య చేసినట్లుగా యూరప్‌లో ఉన్న ఉత్తమ న్యాయవాదులను నియమిస్తారు. గతంలో కూడా ఆంటిగ్వా బార్బుడాలో పట్టుబడినప్పుడు మంచి న్యాయవాదులను నియమించుకోవడం వల్ల తప్పించుకోగలిగాడు. ఈ సారి మాత్రం భారత ప్రభుత్వం విజయం సాధిస్తుందని నేను కోరుకుంటున్నా అని హరిప్రసాద్ అన్నారు.




# పెరగనున్న ఎసి ధరలు

**ముంబై, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏప్రిల్‌లో ఎయిర్ కండీషనర్లకు గిరాకీ పెరుగుతుందని కంపెనీలు భావిస్తున్నాయి. అయితే దక్షిణాదిన అడపాదడపా వర్షపాతం, ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోకి కొన్ని చోట్ల మోస్తరు వర్షం కారణంగా అమ్మకాలపై ప్రభావం చూపినప్పటికీ, తాజా వాతారణ సూచనల్లో తీవ్రమైన ఎండలు ఉంటాయనే సంకేతాలు రెండంకెల స్థాయిలో డిమాండ్‌ను పెంచుతాయని ఆశిస్తున్నాయి. ఈ క్రమంలో అందుకు తగినట్లు విడిభాగాల కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. బ్లూస్టార్, శాంసంగ్, హైయర్ సహా ఎసి తయారీ కంపెనీ ఈ నెలలో 5శాతం మేర ధరలు పెంచనున్నట్లు సంకేతాలిచ్చాయి. ముడిసరుకుల వ్యయానికి తోడు కరెన్సీ మార్పిడిలో హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ రూమ్ ఎసి విభాగం ప్రధానంగా చైనా నుంచి వచ్చే కంప్రెసర్లు, పిసిబిలు, ఫ్యాన్ మోటార్లు వంటి కీలక భాగాల దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ట్రంప్ టారిఫ్ పరిణా మాలపై పరిశ్రమ అప్రమతనతంగా ఉంది. హైయర్ ఇండియా ఏప్రిల్ 15 నుంచి రూమ్ ఎసిల ధరలను 4-5శాతం పెంచుకున్నామని హెయిర్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్ సతీష్ అన్నారు. ముడిసరుకు ఖర్చు, మారకపు రేటు ఆధారంగా ఇప్పటికే ఎసి ధరలను 5శాతం పెంచామని బ్లూస్టార్ ఎండి బి త్యాగరాజన్ పేర్కొన్నారు. రాగి, ఉక్కు, అల్యూమినియం సహా పలు ముడి పదార్థాల ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో డాలర్ వర్సెస్ రూపాయి మారకం విలువ అస్థిరంగా ఉందని ఆయన అన్నారు. శాంసంగ్ కూడా 3శాతం పెంచాలని నిర్ణయించినట్లు కంపెనీ ఇండియా డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ జూప్రాన్ ఆలం వెల్లడించారు.



## జుకర్‌బర్గ్ సేల్స్ లిస్ట్‌లో వాట్సప్, ఇన్‌స్టా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాకు చిక్కులు ఎదురయ్యా యి. ఈ కంపెనీ అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌ను ఎదుర్కోబోతోంది. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం నుంచి ఈ విచారణ ప్రారంభం కానుంది. 37 రోజుల పాటు కొనసాగే ఈ ప్రక్రియలో.. మెటాపై యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించనుంది. మార్కెట్లో గుత్తాధిపత్యం ఆరోపణలపై విచారించనుంది. ఈ క్రమంలోనే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాలని కంపెనీపై ఎఫ్‌టీసీ ఒత్తిడి తెచ్చే అవకాశాలు న్నట్లు తెలుస్తోంది. పోటీని తొలగించడానికి దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను మెటా కొనుగోలు చేసిందని ఎఫ్‌టీసీ ఆరోపించింది. సామాజిక మాధ్యమ రంగంలో ఏకఛత్రాధిపత్యం కోసం ఆ కంపెనీ ప్రయత్నిం చిందని దుయ్యబట్టింది. ఈ సందర్భంగా కొన్ని అంతర్గత మెయిల్స్‌ను కమిషన్ ప్రస్తావించింది.



అందులో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఇ-మెయిల్ కూడా ఉంది. 'పోటీ పడడం కంటే వాటిని కొనుగోలు చేయడమే ఉత్తమం' అని జుకర్‌బర్గ్ ఆ సందేశంలో పేర్కొన్నారని, దాన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవు తుందని కమిషన్ వ్యాఖ్యానించింది. న్యాయ మూర్తి జేమ్స్ బోస్‌బర్గ్ నేతృత్వంలో ఈ విచారణ జరగనుంది. పర్సనల్ సోషల్ నెట్‌వర్కింగ్ సేవల్లో మెటాకు గుత్తాధిపత్యం ఉందా? లేదా? అనే అంశాన్ని మొదట కమి షన్ నిర్ణయించనుంది. మరోవైపు, ఈ విచా రణపై మెటా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ కంపెనీ పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే.. ఆ యాప్స్‌నకు ఇంత ఆదరణ వచ్చేది కాదని మెటా న్యాయవాది తమ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఒకవేళ, కోర్టు ఉత్తర్వులు మెటాకు వ్యతిరేకంగా వస్తే.. కమిషన్ తీసుకునే నిర్ణయాలు కీలకం కానుంది. ఫలితంగా ఈ టెక్ కంపెనీ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయిం చాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ఆ పరిణామాలు టెక్ ఇండస్ట్రీని కుదిపేస్తాయని పేర్కొంటున్నారు. ఆర్థికంగానూ మెటాకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. ఈ కంపెనీ ఆదాయంలో 50శాతం ఇన్‌స్టా నుంచి ఆర్జిస్తున్నదేనని తెలుస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps